ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం, 10 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 101
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM




## సీనియర్ ఐఏఎస్ రోనాల్డ్ రోస్‌కు ఊరట

తెలంగాణలో కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు

హైదరాబాద్,ఏప్రిల్9(సాక్ష్యం): సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. రోనాల్డ్ రోస్ తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రోనాల్డ్ రోస్.. ఏపీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యే ముందు

మిగతా 2 లో..




## సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ సన్నద్ధం

సైబర్ ఫ్రాడ్ నేరాలపై ప్రత్యేక దృష్టి
పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణకోసం షీ టీమ్
డీజీపీ జితేందర్ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్9(సాక్ష్యం): వాణిజ్య రంగంలో మారుతున్న సవాళ్లకు తగిన విధంగా స్పందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ముందడుగు వేస్తోందని డీజీపీ జితేందర్ తెలిపారు.

మిగతా 2 లో..



# కాస్త వెనక్కి

## టారిఫ్స్‌పై వెనక్కి తగ్గిన ట్రంప్

- 3 నెలలు వాయిదా వేస్తూ నిర్ణయం
- 75 కి పైగా దేశాలకు ఉపశమనం
- చైనా 84% ప్రతికార సుంకం
- చైనాపై 125%కి పెరిగిన సుంకం
- టారిఫ్‌లతో అమెరికాకు భారీగా ఆదాయం
- రోజుకు 2 బిలియన్ డాలర్ల ఆదాయం
- టారిఫ్‌ల విషయంలో చర్చలకు సిద్ధం

ప్రతికార సుంకాల పేరుతో ప్రపంచాన్ని షేక్ చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరాలోచనలో పడ్డాడు. వివిధ దేశాలతో చర్చించిన అనంతరం నిర్ణయాన్ని మరో మూడు నెలలపాటు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మినహాయింపు చైనాకు మాత్రం వర్తించదని వైట్‌హౌస్ ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాన్ని గురించి ప్రకటించినప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. అన్ని దేశాలలో స్టాక్ మార్కెట్‌లు భారీగా నష్టపోయాయి. వివిధ దేశాల నుంచి వస్తున్న అభ్యర్థనల మేరకు ట్రంప్ బుధవారం (ఏప్రిల్ 9, 2025) సుంకానికి సంబంధించి కీలక ప్రకటన చేశారు.

న్యూఢిల్లీ,ఏప్రిల్9(సాక్ష్యం): చైనా మినహా 75 కి పైగా దేశాలకు ఆయన పెద్ద ఉపశమనం కల్పించారు. చైనా నుండి దిగుమతి చేసుకునే వస్తువులపై తక్షణమే 125 శాతం సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. చైనా ప్రపంచ మార్కెట్ల పట్ల గౌరవం చూపడం లేదని, దీని కారణంగా చైనాపై అమెరికా విధించిన 104 శాతం సుంకాన్ని 125 శాతానికి పెంచుతోందని, ఇది వెంటనే అమలులోకి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో పోస్ట్ చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో పోస్ట్ చేస్తూ, అమెరికా సహా ఇతర దేశాలను దోచుకోలేనని చైనా భవిష్యత్‌లో తెలుసుకుంటుదని ట్రంప్ అన్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రపంచంలోని

మిగతా 2 లో..

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు

ఒక్క హామీ అమలు చేయలేక చతికిల పడ్డారు

కేసీఆర్‌ది సాగుభాష.. రేవంత్‌ది చావు భాష

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు విమర్శలు

సంగారెడ్డి,ఏప్రిల్9(సాక్ష్యం): కేసీఆర్‌ది సాగు భాష అయితే.. రేవంత్ రెడ్డిది చావు భాష అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవన్నది ప్రజలకు అర్థమయి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు.



పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం బుధవారం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్నది. ఏడాది పాలనలో ప్రజలకు

మిగతా 3 లో..

## కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బీఐ

- రెపోరేటు 0.25 శాతం తగ్గింపు
- తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం
- ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు వెల్లడి
- బంగారం రుణాలపై ఆర్‌బీఐ ఆంక్షలు!
- గృహవినియోగదారులకు శుభవార్త
- మరింత తగ్గనున్న ఈఎంఐ భారం
- ఆర్‌బీఐ నిర్ణయంపై రియల్టర్ల ఆనందం



ముంబై,ఏప్రిల్9(సాక్ష్యం): విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు-తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు

మిగతా 3 లో..



# బీజేపీని అడుగుపెట్టనివ్వం

- మోడీతో దేశానికి తీవ్రనష్టం
- ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం
- రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం
- తెలంగాణ విముక్తికి పటేల్ కారణం
- తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్

'తెలంగాణలో మేం బీజేపీకి అవకాశం ఇవ్వం. గుజరాత్ గడ్డపై నుంచి నేను చెబుతున్నా. మేం నిజాం ప్రభుత్వం కింద ఉన్నప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో మాకు స్వాతంత్ర్యం వచ్చింది. అందుకే గుజరాత్ ప్రజలతో వల్లభాయ్ పటేల్ వారసులతో మా ప్రజలకు సంబంధం ఉంది. మాకు స్వాతంత్ర్యం ప్రసాదించిన వల్లభాయ్ పటేల్‌తో మాకు హృదయపూర్వకమైన బంధం ఉంది. మాకు స్వాతంత్ర్యం వల్లభాయ్ పటేల్ ఇచ్చారు తెలంగాణను సోనియా గాంధీ అందించింది' - రేవంత్ రెడ్డి



అహ్మదాబాద్,ఏప్రిల్9(సాక్ష్యం): ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు

మిగతా 2 లో..

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

- కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం
- వారి వాటా వారికి దక్కడంలో అవకాశం
- అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటున్న బీజేపీ
- రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్
- ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు
- ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ పరం అవుతున్నాయి
- ఎన్నికల సంస్థలు కూడా మోడీ గుప్పిట చిక్కుకున్నాయి
- బ్యాలెట్ పోరే దేశానికి శ్రీరామరక్ష
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో మల్లికార్జున ఖర్గే

అహ్మదాబాద్,ఏప్రిల్9(సాక్ష్యం): కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్నారు. ఏం సంస్థలలో దళితులు,

మిగతా 2 లో..

## హైదరాబాద్, అమరావతి మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీకి కసరత్తు

న్యూఢిల్లీ,ఏప్రిల్9(సాక్ష్యం): కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు శుభావార్త చెప్పింది. ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. హైదరాబాద్, అమరావతి మధ్య దీన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా తాజాగా రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీపీఆర్‌లు సిద్ధం చేసి పనులు ప్రారంభించనుంది. అటు, త్వరలోనే అమరావతి రింగ్ రోడ్డు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ ఆర్ఆర్‌కు ఉత్తరభాగం నుంచి హైవే నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.

## హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్ తప్పనిసరి

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- వాహనాధారిత నేరాలు తగ్గించే చర్యలు

హైదరాబాద్,ఏప్రిల్9(సాక్ష్యం): తెలంగాణ రవాణా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రోడ్డుపైకి వచ్చే వాహనాలకు హైసెక్యూరిటీ నెంబర్ ప్లేటు కచ్చితంగా ఉండాలని ఆదేశించింది. సెప్టెంబర్ 30 లోపు అందరూ హెచ్ఎస్ఆర్‌పీకి మారాలని లేకుంటే కేసులు బుక్ అవుతాయని చెప్పింది. బుధవారం జారీ చేసిన ఆదేశాల మేరకు తెలంగాణలోని అన్ని వాహనాలకు ఈ హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు ఫిట్ చేయాల్సిందే. 2019 ఏప్రిల్ 1 కంటే ముందు రిజిస్టరర్ అయిన వాహనాలన్నింటికీ ఈ %నూ్రా% బిగించాల్సిందే. ఇలా మార్చుకునేందుకు

మిగతా 3 లో..



## విభజన సమస్యలపై కేంద్రం దృష్టి

ఆయా శాఖలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు

న్యూఢిల్లీ,ఏప్రిల్9(సాక్ష్యం): విభజన సమస్యలకు మెల్లగా పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఏపిలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఆయా సమస్యలపై కేంద్రం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అనేక అంశాలపై చర్చలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్రహోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 3న కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. కేంద్ర రోడ్లు-ఉపరితల రవాణా, ఉక్కు

మిగతా 2 లో..

# సంపాదకీయం

## వడ్డీలు.. పన్నుల్లో హేతుబద్ధత ఉండాలి !

ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధానం కారణంగా కొంత వెసులబాటు కలుగుతోంది. అయితే ఇది మరింతగా ప్రజలరు ఆదుకునేలా ఉండాలి. వడ్డీరేట్లు ప్రజలకు, వ్యాపారులకు, ఉద్యోగులకు అనువుగా ఉండాలి. వారు భరించేవిగా ఉండాలి. పన్నులు కూడా హేతుబద్ధంగా ఉండాలి. విపరీతంగా పన్నులు, వడ్డీలు వసూలు చేస్తే ప్రజలు భరించలేరని గుర్తించాలి. స్వయం ఉపాధి పొందే వారికి,చవువుకునే వారికి ఉపయుక్తంగా ఉండాలి. డబ్బు వినిమయం, వస్తు కొనుగోళ్లకు అవినాభావ సంబంధం ఉంది. డబ్బు మార్కెట్లో చలామణి అవుతూనే వస్తూత్పత్తి అన్నది ప్రజలకు చేరాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా పరపతి విధానం ఉండాలి. అది ఇల్లు కావు, ఇతర పదార్థాలు కావచ్చు. అలాగే పెట్రో ధరలు, గ్యాస్ ధరలు కూడా ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉండరాదు. ఇవి వస్తువుల ధరలు కూడా నియంత్రిస్తుంటాయి. వీటి ధరల ఆధారంగానే మార్కెట్లో వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇవి బ్యాలెన్స్ చేయడం అన్నది ప్రభుత్వం నడిపిస్తున్న వారికి అవసరం. అదేపనిగా ఉచిత పథకాల కారణంగా సమాజంలో పనిచేసే వారు తగ్గిపోతున్నారు. తినికూర్చునే వారు పెరుగు తున్నారు. దీంతో వస్తూత్పత్తి కూడా తగ్గుతుంది. ఇది కూడా గమననించాల్సి ఉంది.ఇకపోతే ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించ లేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మాత్రం పెరగడంలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించివేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగుతోంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకోగలరు. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరుతోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్విడానికో, వారి బకాయిలను మాఫీ చేయడానికో వినియోగిస్తోంది. అలాగే మరిన్ని ఉచిత పథకాలకు వెచ్చిస్తున్నారు. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతొ భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూ వుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టుగా ఉండడం లేదని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ట్రంప్ విధానాలు, పాలస్తీనా,ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూపనున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజా ఉదాహరణాలు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ఇకపోతే మనదగ్గర పంటలు బాగానే పండుతున్నాయి. మిర్చి, పప్పు ధాన్యాలు విపరీతంగా పండుతున్నాయి. వరి లెక్కకు మించి పండిస్తున్నారు. అయితే ఈ ధరలు ప్రజలకు చేరడం లేదు. తాజాగా ఆక్వా రైతులు ట్రంప్ దెబ్బకు విలవిల్లాడుతున్నారు. చికెన్, మటన్ ధరలు విపరీతంగా పెరుగుతున్నా ఆక్వా సామాన్యులకు అందుబాటు లోకి లేదు. దానిని ప్రజల చెంతకు తీసుకుని వెళ్లాల్సి ఉంది. ప్రజలకు మనదేశంలో లభిస్తున్న ఆహార ఉత్పత్తులు సరసమైన ధరలకు చేరాలి. ప్రధానంగా రొయ్యలను ఇంటింటికీ చేరుకునేలా చేయాలి. 140 కోట్లు జనాభా ఉన్న మనదేశంలో మాంసాహారులు కూడా ఎక్కువే. అమెరికా సుంకాలకు భయపడి కూర్చోకుండా ఆక్వాను ప్రజలకు అందించేలా ప్రణాళికలు చేయాలి. ఇకపోతే ట్రంపం సుంకాలను విమర్శిస్తున్న మనం ..మనవద్ద మోడీ సుంకాలను పట్టించుకోవడం లేదు. దేశం ఆర్థికంగా నిలదొక్కుకుని ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలంటే జిఎస్టీ వడ్డింపులు భారీగా తగ్గాలి. ఉచిత పథకాలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టాలి. తాయిలాలను పక్కన పెట్టాలి. కిలో రూపాయికే బియ్యం పథకానికి పాతరేయాలి. వడ్డీరేట్లు మరింతగా తగ్గాలి. విద్యార్థులు తీసుకునే విద్యారుణాలపై వడ్డీ నామమాత్రంగా ఉండేలా చూడాలి. ఇలా ఆలోచన చేసినప్పుడే, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుంది. సంపాదించింది తిండికి కూడా సరిపోకపోతే దాని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుందని పాలకులు, వారికి సలహాలు ఇస్తున్న మేధావులు గుర్తించాలి.

# కాస్త వెనక్కి

మొదటిపేజీ తరువాయి..

7కి పైగా దేశాలకు 90 రోజుల సుంకం మినహాయింపును ప్రకటించారు. ఈ దేశాలు వాణిజ్యం, కరెన్సీ మానిప్యులేషన్ వంటి అంశాలపై అమెరికా వాణిజ్య శాఖ, ట్రెజరీ, %ఖు=% తో చర్చలు ప్రారంభించాయని ట్రంప్ అన్నారు. ఈ దేశాలతో వాణిజ్యంపై రాబోయే 90 రోజుల పాటు 10 శాతం పరస్పర సుంకం మాత్రమే విధిస్తామని తెలిపారు. అమెరికా నిన్న (8 ఏప్రిల్ 2025) చైనాపై 104 శాతం సుంకం విధించింది. దీనికి చైనా కూడా అదే స్థాయిలో రియాక్ట్ అయ్యింది. బుధవారం (9 ఏప్రిల్) చైనా కూడా అమెరికాపై 84 శాతం సుంకాన్ని విధిస్తున్నట్టు ప్రకటించింది. ఈ అదనపు సుంకాలు ఏప్రిల్ 10 నుంచి అమెరికన్ వస్తువులపై వర్తిస్తాయని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ కూడా 12 అమెరికన్ సంస్థలను తన ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచడం ద్వారా అమెరికాకు ప్రతిస్పందించింది. అమెరికా నుంచి భారీ ఎత్తున సుంకాలు వసూలు చేస్తున్నాయని ఆరోపిస్తూ ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు దేశాలపై ప్రతీకార సుంకాలు విధించిన విషయం విదితమే. తమ దేశం విధించే సుంకాలకు అనుగుణంగానే ఆయా దేశాలపై తాను టారిఫ్ లు వసూలు చేస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. తాజాగా ఈ టారిఫ్ లకు సంబంధించి కీలక వివరాలను ట్రంప్ వెల్లడించారు. మంగళవారం వైట్ హౌస్ లో కేబినెట్ సభ్యులు, మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. తాజా టారిఫ్ లతో అమెరికాకు కనీవిని ఎరుగని రీతిలో డబ్బు వచ్చిపడుతోందన్నారు. రోజుకు 2 బిలియన్ డాలర్లు అమెరికా ఖజానాలో జమవుతున్నాయని తెలిపారు. అమెరికాకు దిగుమతయ్యే అన్ని వస్తువులపై వసూలు చేస్తున్న కనీస టారిఫ్ సొమ్ము కూడా ఇందులో ఉందన్నారు. కాగా, టారిఫ్ ల విషయంలో చర్చలకు తాను సిద్ధమని ట్రంప్ మరోమారు ప్రకటించారు. ఈ విషయంలో జపాన్, సౌత్ కొరియా దేశాలు ముందుకు వచ్చాయని చెప్పారు. ట్రంప్ జపాన్ పై 24 శాతం, సౌత్ కొరియాపై 25 శాతం ప్రతీకార సుంకాలు విధించారు.దీనిపై చర్చించేందుకు ఆయా దేశాల ప్రతినిధులు వాషింగ్టన్ వస్తున్నారని ట్రంప్ వివరించారు. మరోవైపు, తాను విధించిన ప్రతీకార సుంకాలకు చైనా కౌంటర్ గా 34 శాతం పన్నులు విధించడంపై ట్రంప్ మండిపడ్డారు. చైనాపై అదనంగా 50 శాతం పన్ను విధించారు. చైనాపై గతంలో 20 శాతం పన్ను వసూలు చేస్తుండగా.. ట్రంప్ 34 శాతం ప్రతీకార సుంకాలు విధించారు. తాజాగా 50 శాతం అదనపు సుంకాలతో చైనాపై అమెరికా విధించిన పన్ను మొత్తం 104 శాతానికి చేరింది. ఈ పన్నులు బుధవారం నుంచి అమలులోకి వచ్చినట్లు ట్రంప్ పేర్కొన్నారు.

# బీజేపీని అడుగుపెట్టనివ్వం

మొదటిపేజీ తరువాయి..

విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు. బ్రిటిష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో, అదే బాటలో బీజేపీ నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ఆస్తులు ప్రైవేటు కార్పొరేట్‌లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. వచ్చే రోజుల్లో దేశం మీద విపరీతంగా పెరుగుతున్న బీజేపీ చెరను తొలగించాలన్న బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ అడుగుపెట్టనివ్వకపోవడం తమ గెలుపు సూచిక అని పేర్కొన్నారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

మొదటిపేజీ తరువాయి..

ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదన్నారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీస్తే కూడా ఇది తెలుస్తుందన్నారు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని అన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన 84వ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం, మన ఐడియాలజీ అని, దానిని మనమే కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇది తన బాధ్యత అన్నారు. బీజేపీ తమ వ్యవస్థ మీద దాడి చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణాలో కులగణ అంశంపై స్పందించారు. కులగణనపై మంచి స్పందన వచ్చిందన్నారు. మైనార్టీలు, ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణ లో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం‘ అని రాహుల్ గాంధీ అన్నారు. దేశ జనాభాలోని 90 శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యం లేదు. 90 శాతం మంది జనాభా అవకాశాలను లాగేసుకున్నారు. మీారందరూ లేకుండానే భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేయగలడా? అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్, గురునానక్, కబీర్ ఆలోచనల రూపం భారత రాజ్యాంగం అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం 75 ఏళ్ల నాటి పుస్తకంగా భావించరాదని.. వేలాది సంవత్సరాలుగా భారత దేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజస్థాన్ లో సీఎల్పీ నేత దళితుడని.. గుడిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఆయన గుడికి వెళ్లిన పాపానికి గుడిని శుభ్రం చేశారని అన్నారు. ఇది బిజెపి ఆలోచనా విధానామని, కానీ తమ కార్యకర్తలు దళితులు, ఆదివాసులు అందరికీ గౌరవం ఇస్తారని చెప్పారు. దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేం దుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. అక్కడ ఓటరు జాబితా కోరితే ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్‌ఎస్‌ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకం అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇకపోతే మోడీకి అత్యంత సన్నిహితుడైన ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక ఉత్పాతం దూసుకు వస్తోందని హెచ్చరించారు. బంగ్లా తాత్కాలిక సారథితో సమావేశంలోనూ మోడీ నోరు మెదపలేదని అన్నారు. ఎప్పుడూ తనగురించి గొప్ప చెప్పుకునే మోడీ తన దారేందో చెప్పరని, కానీ ఇందిరా ఓ సమయంలో తనది భారత్ దారని గర్వంగా చెప్పారని గుర్తు చేశారు. ఈ వేదికపై సోనియా, అంబికా సోనీ, ఖర్గే, కెసి వేణుగోపాలు, సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ’దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధితప్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మీారు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఇవ్వాలనుకుంటున్నాము? కాంగ్రెస్‌ను దుర్భాలాషలాడడం తప్ప మోడీ దగ్గర వేరే సమాధానాలు లేవు అని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంస్థలు కూడా వారి నియంత్రణలోకే వెళ్లాయి. ప్రభుత్వం ప్రతిదానిలో జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో.. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇవిఎంలను వదిలి బ్యాలెట్‌పేపర్స్ వైపు మళ్లాయి. ప్రపంచంలో ఇవిఎంలు ఎక్కడా అందుబాటులో లేవు. దేశంలో 140 కోట్ల మంది ప్రజాస్వామ్యాన్ని నమ్ముతారు. ఇప్పుడో లేక తరువాతో.. ఈ దేశ యువత మనకు ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లు కావాలని నినదిస్తారు అని ఖర్గే అన్నారు.భారత్‌పై అమెరికా 26 శాతం పన్నులను విధించింది. ఈ విషయంపై పార్లమెంటు చర్చించనీయలేదు. ఈ విషయంపై మేము చర్చించాలని పట్టుబట్టాము. కానీ వారు చర్చకు అనుమతించలేదు. ముఖ్యమైన ప్రజా సమస్యలను చర్చించడానికి బదులుగా.. ప్రభుత్వం పార్లమెంటు-లో మత విభజన గురించి చర్చించింది. దీనికోసం తెల్లవారుజామున 3-4 గంటల వరకు చర్చలు నిర్వహించింది. మణిపూర్ వంటి అంశాలపై ఉదయం 4.40 గంటలకు ప్రారంభమైంది. ఆరోజు మణిపూర్ అంశంపై మేము తరువాతరోజు మాట్లాడతామని అమిత్‌షాకు చెప్పాము. దీంతో ఈ విషయంపై మమ్మల్ని చర్చకే అనుమతించలేదు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆ నేతలు ఇలాంటివి చేస్తున్నారు అని ఖర్గే విమర్శించారు. ఈ ప్రభుత్వానికి యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఉద్దేశం లేదు. దేశంలో అన్నింటా ప్రభుత్వ ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నదని, అందుకే ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.



## సీనియర్ ఐఎఎస్ రోనాల్డ్ రోస్‌కు ఊరట

రోనాల్డ్ రోస్.. విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. కేటాయించిన రాష్ట్రాల్లోరిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారులను గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ- ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై క్యాట్, హైకోర్టును ఆశ్రయించినా ఆయా ఐఏఎస్‌లకు ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేశారు. మొత్తానికి ఏడు నెలల తర్వాత క్యాట్‌లో రోనాల్డ్ రోస్‌కు ఊరట దక్కింది. తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

## సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ సన్నద్ధం

ముఖ్యంగా సైబర్ ఫ్రాడ్ నేరాలను అరికట్టేందుకు ఐజీ ర్యాంక్ అధికారిని ప్రత్యేకంగా నియమించామన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీ-మ్‌ను ఏర్పాటు చేయడం, వారి ప్రయాణ సౌకర్యార్థం షీ షటిల్ బస్సులు అందుబాటులోకి తేవడం వంటి చర్యలను వివరించారు. తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో మెరుగైన పోలీస్ నిఘా , ప్రజా భద్రతపై రాష్ట్ర డీజీపీ జితేందర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంకేతిక పోలీసింగ్, సైబర్ భద్రత, మహిళా ఉ



ద్యోగుల రక్షణ, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల భద్రతా సహకారంపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీజీపీ జితేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల మధ్య భద్రత విషయంలో అంతరాన్ని తగ్గించడమే ఈ సమావేశ ఉద్దేశం అన్నారు. పరిశ్రమల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. గత ఐదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖకు రూ.800 కోట్లు మంజూరు చేసినట్లు- జితేందర్ తెలిపారు. 100 డయల్ సేవలు మెరుగు పడటంతోపాటు పోలీస్ పనితీరు దేశంలోనే కాక, అంతర్జాతీయంగా ప్రశంసలందుకుంటోందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని రంగాల అభివృద్ధి పోలీస్ భద్రతపై ఆధారపడి ఉంది. శాంతి భద్రతలను కాపాడడంలో మా బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తున్నాం, అని డీజీపీ జితేందర్ తెలిపారు. ఈ సమావేశం వాణిజ్య, పరిశ్రమల రంగం నుంచి విశేష స్పందన పొందింది. భద్రత , నిఘాపై ప్రభుత్వ నిర్ణయాలు పరిశ్రమల విశ్వాసాన్ని పెంచుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమైంది.

## కడియం శ్రీహరి రాజకీయ కృతఘ్నుడు

### కేసీఆర్ భిక్షతోనే ఎదిగిన కడియం
### ఎదరుదాడికి దిగిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జనగామ,ఏప్రిల్9(సాక్ష్యం): స్టేషన్ ఘన్‌పూర్ రాజకీయం మరింత రసవత్తరంగా మారింది. బుధవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజకీయ వేదికపై ఈ స్థాయి వ్యక్తిగత వ్యాఖ్యలు కావడం హాట్ టాపిక్‌గా మారింది. తాటికొండ రాజయ్య చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఆయన మాట్లాడుతూ, చనిపోయిన పాము కొస తోకకు ప్రాణం ఉన్నట్టు కడియం రాజకీయం ఉండేది అంటూ ఘాటుగా స్పందించారు. కడియం శ్రీహరికి రాజకీయ జన్మ ఇవ్వడంలో ముందుగా కేసీఆర్ పాత్ర ఉందని, రెండోసారి పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతోనే ఆయనకు ఎమ్మెల్యే టికెట్ లభించిందని రాజయ్య పేర్కొన్నారు. అలాగే, స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి పాత్రను ప్రస్తావిస్తూ, వేడినీళ్లకు చన్నీళ్ల లాగా రాజేశ్వర్ రెడ్డి వ్యవహరించారు. అభివృద్ధి విషయాల్లో ఆయన పాత్ర గణనీయమైందని అన్నారు. కేసీఆర్ మాటల్లో ఎప్పుడూ కడియం పేరు రాలేదని, అయినప్పటికీ ఆయన తన స్థాయిని మరిచి ప్రెస్ మీట్‌లో సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక కడియం శ్రీహరి పాలన గురించి మాట్లాడుతూ, ఇప్పుడిది ప్రజాస్వామ్యం కాదు, అక్రమ అరెస్టులతో ఒక వర్గానికి అనుకూలంగా పాలన సాగుతోంది. ప్రజల స్వేచ్ఛలు హరించబడుతున్నాయని ఆరోపించారు. అంతేకాకుండా... రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్‌పూర్ ప్రజలకు జీవితాంతం గులామ్‌గిరి చేయాల్సిన బాధ్యత నీ మీద ఉంది అంటూ రాజయ్య హెచ్చరించారు. ఆయన కడియంపై ఆస్తుల విషయమై కూడా ఆరోపణలు చేశారు. దేవనూరు పరిసర ప్రాంతాల్లో బినామీ పేర్లతో భూములు ఉన్నాయా? కుటుంబంతో కలిసి పాలేరు ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్నావా?‘ అంటూ ప్రశ్నలు సంధించారు. మొత్తం 23 మంది రైతులకు చెందిన 43 ఎకరాల 38 గుంటల భూమిని బినామీ పేర్లతో స్వాధీనం చేసుకున్నారని పేర్కొంటూ, ఇది వాస్తవం కాదా? అంటూ రాజయ్య నిలదీశారు. నీవు పతనమవుతున్న వ్యక్తివి అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## విభజన సమస్యలపై కేంద్రం దృష్టి

మొదటిపేజీ తరువాయి..

బొగ్గు గనులు, వ్యవసాయ, పెట్రోలియం, రైల్వే తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రతిపాదనలతో పాటు- విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్‌లకు కేంద్రహోంశాఖ పంపించింది. ఈ సమీక్ష సమావేశంలో అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం పచ్చజెండా ఊపింది. డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖను హోంశాఖ ఆదేశించింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటుకు గల అవకాశాలను



పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన నేపథ్యంలో ఆ మేరకు పెట్రోలియం శాఖకు హోంశాఖ సూచనలు చేసింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు ముమ్మరంగా కొనసాగించాలని.. రెండేళ్లలో అక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖను ఆదేశించింది. విశాఖ, అమరావతి, కర్నూలు, హైదరాబాద్ కారిడార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని.. దానిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించింది. గతంలో ఏపీలోని వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నందున విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. తెలంగాణకు ఆ నిధుల విషయంపై నీతిఆయోగ్‌తో చర్చించాలని అధికారులకు హోంశాఖ సూచించింది.

# పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు

సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోదీ

పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి

కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కేటీఆర్ లేఖ

వృద్ధిరేటులో అట్టడుగున తెలంగాణ

కాంగ్రెస్ నిర్వాకంపై మండిపడ్డ కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్9(సాక్ష్యం): పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరికి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్



ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు- పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం ‘మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్‘గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన ‘అచ్చే దిన్‘ అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిలబెట్టు-కోవాల్సిన సమయం కేంద్రప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీ-ఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీ-ఆర్ ఊచించారు. జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు. సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఆర్థిక వృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది. ఇక జీవితంలో ఈ ఢిల్లీ పార్టీలను తెలంగాణ నమ్మదు.. మళ్లీ ఎప్పటికీ మోసపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మూడ్రోజుల పాటు ఈదురుగాలులతో వర్షాలు

హైదరాబాద్,ఏప్రిల్9(సాక్ష్యం): భారత వాతావరణ విభాగం తాజాగా వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 9 నుంచి 12వ తేదీ వరకు దక్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, పలు ప్రాంతాల్లో పిడుగుపాటు- సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వర్ష సూచనల ప్రభావం కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ, కేరళ, మాహే, కర్ణాటక రాష్ట్రాల్లో కనిపించనున్నట్లు- ఐఎండీ పేర్కొంది. సముద్ర తీర ప్రాంతాల్లో ఈదురుగాలులు, పిడుగుపాట్ల ప్రభావం ఉండే అవకాశముందని తెలిపింది. ఇక గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో వడగాలులు కొనసాగుతాయని ఐఎండీ అంచనా వేసింది. ఏప్రిల్ 9, 10 తేదీల్లో అసోం, మేఘాలయలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఏప్రిల్ 10న అరుణాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఈ రోజు నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. అదే విధంగా, వాయవ్య భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఏప్రిల్ 10న వర్ష సూచనలు ఉన్నాయి. నైరుతి, ఆగ్నేయ దిశల్లో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా వాయవ్యం, ఉత్తర దిశల వైపుగా కదిలే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుపాట్ల సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన వేళల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని వాతావరణ శాఖ సూచించింది.

# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బీఐ



మొదటిపేజీ తరువాయి..

తగ్గించినట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా. త్రైమాసికాల వారీగా 3.6శాతం, 3.9శాతం, 3.8శాతం, 4.4శాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటితో రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఇకపోతే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌బీఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్నిరోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బీఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరిస్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపీసీ సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బీఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు ఇంట్రాడేలో 10 శాతం మేర పతనం అయ్యాయి. బీఎస్ఈలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ షేర్లు సైతం 8 శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3 శాతం, చోళమండలం షేర్లు 4.7 శాతం మేర పడ్డాయి. ముత్తూట్ ఫైనాన్స్ జారీ చేసే రుణాల్లో 98 శాతం వరకు బంగారం తాకట్టుగా పెట్టుకుని ఇచ్చేవే అధికం కావడంతో ఆ కంపెనీ షేర్లు ఎక్కువగా ప్రభావితం అయ్యాయి. మణప్పురం 50 శాతం, ఐఐఎఫ్ఎల్ 21 శాతం చొప్పున మొత్తం రుణాల్లో వాటాను కలిగిఉన్నాయి. రుణాల జారీ విషయంలో ఆర్థిక సంస్థలేవీ ఒకేతరహా విధానాలు పాటించడం లేదని ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం తాకట్టు రుణాల జారీ నుంచి ఆ నగదు వినియోగం, వేలం వరకు ఇలా ప్రతి దానికీ విధివిధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది. రెపోరేటు తగ్గడంతో గృహరుణ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోమారు శుభవార్త చెప్పింది. దీంతో వడ్డీలు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. స్తబ్దుగా ఉన్న రియల్ రంగానికి ఇది బూమ్ ఇస్తుందని రియల్ ఎస్టే వర్గాలు చెబుతున్నాయి.

ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో వడ్డీ రేట్లు- తగ్గి గృహ విక్రయాలు పుంజుకుంటాయని రియల్ ఎస్టేట్ సమాఖ్యలు క్రెడాయ్, నరెడ్కో ఆశాభావం వ్యక్తంచేశాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంపై హర్షాతిరేకం వ్యక్తంచేశాయి. వృద్ధికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి కూడా దన్నుగా నిలుస్తుందని పేర్కొంటున్నాయి. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయాన్ని బ్యాంకులు ఎంత వేగం అమలుచేసి.. వినియోగదారులకు ప్రయోజనాన్ని బదిలీ చేయడంపై ఈ ఊరట ఆధారపడి ఉంటుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటు-పై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటు-ంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి. ఒకవేళ ఫిబ్రవరి నెల ప్రయోజనాన్ని ఇప్పటికీ బ్యాంకులు తగ్గించకపోతే మే నెల నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. ఆర్‌బీఐ వరుసగా రెండోసారి కూడా రెపో రేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఇలా వడ్డీ రేట్లను తగ్గించడం ఈ ఏడాది ఇది రెండోసారి. ఫిబ్రవరి 7న కూడా 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గించింది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది. అంతేకాదు భవిష్యత్‌లో మరిన్ని కోతలు ఉండే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఎన్నాళ్లగానో ఈఎంఐ భారం మోస్తున్న గృహరుణ వినియోగదారులకు మరోమారు ఊరట కలిగిందనే చెప్పాలి. ఎవరైతే ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకొని ఉంటారో వారికి ఈఎంఐ తగ్గనుంది. ముఖ్యంగా 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటుతో జారీ అయినవే. కాబట్టి ఆ మేర బ్యాంకులు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెండు దఫాల్లో ఇప్పటివరకు 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో ఆ మేర ఈఎంఐ తగ్గుతుంది.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు



మొదటిపేజీ తరువాయి..


పాలేవో,నీళ్ళేవో అర్థం అయిపోయింది. నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేస్తానని అన్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట. ముఖ్యమంత్రి హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించు కుంటాడు అంట. ఇదేమి రాజ్యం. తోక కుక్క నాడిస్తున్నదా కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా..? హెచ్‌సీయూ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారని విడుదల చేసినట్టే కదా..? అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలబెడితే.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు- పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5 శాతం మాత్రమే వృద్ధిరేటు- సాధించింది. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ చెట్లు- పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టాడు రేవంత్ రెడ్డి. ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జీవో 58,59 కింద ఇదే పటాన్‌చెరు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చాక 58, 59 జీవో బంద్ పెట్టిండు. పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు ఎగ్గొట్టిండు. రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలే. కేసీఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఇప్పుడు పెళ్లయి పిల్లలు పుట్టినా కల్యాణ లక్ష్మి చెక్కు లేదు తులం బంగారం పూసే లేదు అని హరీశ్‌రావు విమర్శించారు.

## భారతదేశంలో జైన మతానిది విడదీయలేని బంధం

**ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం**

**మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ,ఏప్రిల్9(సాక్ష్యం): భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని,



ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

## బిసి గురుకుల విద్యార్థులకు సెయిలంగ్ శిక్షణ

సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్9(సాక్ష్యం): విద్యార్థుల్లో చదువుతో పాటు వారి ఆసక్తిని గమనించి అనుగుణంగా అనేక అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు బీసీ గురుకుల విద్యాసంస్థ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇందులో భాగంగా బీసీ గురుకుల విద్యార్థులకు సెయిలింగ్ క్రీడ ద్వారా శాస్త్రీయ శిక్షణతో పాటు నీటిలో నైపుణ్యం, సహనం, చురుకుదనం వంటి లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో యాచ్ క్లబ్ ఆధ్వర్యంలో హుస్సేన్ సాగర్ లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బేసిక్ ఫౌండేషన్ కోర్సుకు అర్హత సాధిస్తారు. బేసిక్ కోర్సులో అర్హత పొందిన వారికి మెరుగైన శిక్షణ ఇవ్వడంతో పాటు- వారు జాతీయ, అంతర్జాతీయ సెయిలింగ్ పోటీ-ల్లో పాల్గొన్నే నైపుణ్యం వస్తుంది. 2026 లో జరిగే ఆసియన్ గేమ్స్ , 2028 జరిగే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న 14 ఏండ్ల లోపు వయసు గల విద్యార్థులలో ఆసక్తి గలవారిని ఈ శిక్షణకు ఎంపిక చేశామని, బాలురు 32, బాలికలు 19మంది శిక్షణకు హాజరు అవుతున్నారని ఆయన తెలిపారు. ఈనెల 7వ తేదీ నుంచి 11 తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, బేసిక్ శిక్షణ పూర్తి చేసిన వారిలో బెస్ట్ అనిపించిన వారికి నెక్స్ట్ లెవల్ ట్రైనింగ్ ఉంటుదని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని ఆయన వివరించారు.

## హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్ తప్పనిసరి

మొదటిపేజీ తరువాయి..

గడువును సెప్టెంబర్ 30 వరకు ప్రభుత్వం ఇచ్చింది. ఆ తర్వాత అలాంటి నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కేసులు నమోదు చేస్తారు. ఈ నెంబర్ ప్లేట్ల కోసం రవాణా శాఖ సూచించిన ఈ వెబ్‌సైట్‌లోకి వెళ్లాల్సి ఉంటుంది. అక్కడే రిజిస్టర్ చేసుకోవాలి. వాళ్లు చెప్పిన డేట్‌కు వెళ్లి నెంబర్ ప్లేట్ మార్చుకోవాల్సి ఉంటుంది. ఇలా మార్చుకోకుంటే కేసులు బుక్ చేస్తామని రవాణా శాఖ హెచ్చరించింది. లేకుంటే బండి సీజ్ చేయడమైనా జరుగుతుందని వార్నింగ్ ఇచ్చింది. %నూ్రా% లేని వాహనాలకు బీమా, పొల్యూషన్ సర్టిఫికేట్స్ కూడా ఇవ్వబోరని తేల్చి చెప్పింది. హెచ్ఎస్ఆర్పీ అంటే హై సెక్యూరిటీ రిజిస్ట్రేష్ ప్లేట్. ఇది భారత దేశంలోని వాహనాల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన లైసెన్స్ ప్లేట్. దీనిని అల్యూమినియం, రిట్రో రిఫ్లెక్టివ్ షీట్‌లతో తయారు చేస్తారు. ఈ నెంబర్ ప్లేట్‌లు వాహన భద్రతను మరింత పెంచుతాయని ప్రభుత్వం చెబుతోంది. నకిలీ ప్లేట్‌ను నిరోధించడానికి, వాహన సంబంధిత నేరాలను అరికట్టడానికి ఉపయోగపడతుందని అంటున్నారు.

**మద్రాస్ హైకోర్టు న్యాయస్థాన పరిధి**

**(సాధారణ ఒరిజినల్ సివిల్ అధికార పరిధి)**

**Arb O.P. (Com. Div) No. 28 of 2025**

**మధ్యవర్తిత్వం మరియు రాజీ చట్టం 1996 క్రింద విషయమై**

**మరియు**

**12-06-2023 తేది నాటి పని కాంట్రాక్ట్ ఒప్పందం ప్రకారం ఖర్చుల రికవరీకి సంబంధించి మెస్సర్స్ గ్రీన్‌మ్యాన్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు మెస్సర్స్ ప్యూర్ కోడ్ సాఫ్ట్‌వేర్ ఆర్ & డి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మధ్య వివాదం.**

**మెస్సర్స్ గ్రీన్‌మ్యాన్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, దాని డైరెక్టర్ రేఖా ప్రాతినిధ్యం వహిస్తున్నారు వారి వ్యాపార స్థలం నెం. 51/ 1, తిరువల్లూర్ స్ట్రీట్, కెన్నెడీ స్క్వేర్, పెరంబూరు, చెన్నై-600011.**

**...వాది**

**వ్యతిరేకంగా**

**మెస్సర్స్ ప్యూర్ కోడ్ సాఫ్ట్‌వేర్ ఆర్ అండ్ డి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దాని డైరెక్టర్ ఎడ్వర్డ్ దానియల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు, 6వ అంతస్తు, క్యూ సిటీ, మండల నానక్‌రామ్‌గూడ గ్రామం, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500032. ...ప్రతివాది**

**టు,**

**మెస్సర్స్ ప్యూర్ కోడ్ సాఫ్ట్‌వేర్ ఆర్ & డి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దాని డైరెక్టర్ ఎడ్వర్డ్ దానియల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు, 6వ అంతస్తు, క్యూ సిటీ, మండల నానక్‌రామ్‌గూడ గ్రామం, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ - 500 032.**

**....ప్రతివాది**

పైన పేర్కొన్న వాది, సాఫ్ట్‌వేర్ డెవలపర్‌ల సరఫరా కోసం ప్రతివాదికి వ్యతిరేకంగా లేవనెత్తిన వివిధ ఇన్‌వాయిస్‌ల క్రింద, ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ యాక్ట్, 1996 క్రింద మరియు ఇతర ఉపశమనాల కోసం ఇక్కడ వాది మరియు ప్రతివాది మధ్య వివాదాలను పరిష్కరించడానికి ఆర్బిట్రేటర్ నియామకం కోసం ప్రతివాదికి వ్యతిరేకంగా ఆర్బిట్రేషన్ OP ని ఏర్పాటు చేశారు. పైన పేర్కొన్న పిటిషన్ 26-03-2025న మద్రాసులోని గౌరవనీయ హైకోర్టు ముందు విచారణకు వచ్చినది. గౌరవనీయ న్యాయస్థానం ప్రతివాదికి పేపర్ ప్రచురణను అమలు చేయమని వాదిని ఆదేశించడమైనది మరియు కేసును 21-04-2025న గౌరవనీయ కోర్టు ముందు విచారణకు వాయిదా వేయడమైనది.

తదనుగుణంగా గమనించి, 21-04-2025న ఉదయం 10.30 గంటలకు స్వయంగా లేదా మీ న్యాయవాది ద్వారా గౌరవనీయ న్యాయస్థానం ముందు హాజరు కావాలి, లేకుంటే మీరు లేనప్పుడు దానిపై నిర్ణయం తీసుకోవచ్చును.

**కె. వెంకటేశ్వరన్,**
**వాది తరఫు న్యాయవాది**

**CHANGE OF NAME**

**I, TULJAPURE SATISH KUMAR, S/o. TULJAPURE CHANDRA SHEKAR, R/o. House No. 5-28-585, Saibaba nagar, Suraram, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Have changed my name From TOSAPURE SATISH KUMAR to TULJAPURE SATISH KUMAR for all purposes.**

nivara HOME FINANCE LTD.

**శాఖ మూసివేతకు బహిరంగ ప్రకటన**

10 జూలై, 2025 నుండి ఈ క్రింది శాఖను మూసివేసి, క్రింద పేర్కొన్న కొత్త ప్రదేశానికి మార్చాలని యాజమాన్యం నిర్ణయించిందని మా కస్టమర్లకు మరియు ప్రజలకు తెలియజేయాలనుకుంటున్నాము.

| | |
|---|---|
| మూసివేసే శాఖ చిరునామా | 1-278, 2వ అంతస్తు, వినాయక్ నగర్ రోడ్ నెం. 2, బస్ డిపో ఎదురుగా, మేడ్చల్, కె.వి. రంగారెడ్డి, హైదరాబాద్ - 501401. |
| కొత్త ప్రదేశం యొక్క చిరునామా | 2వ అంతస్తు, ఎంఐజిహెచ్-14, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఆర్ ఆర్ షాపింగ్ మాల్ పక్కన, మేడ్చల్- 501401, తెలంగాణ. |

ఈ విషయంలో కలిగిన అసౌకర్యానికి మేము తీవ్రంగా చింతిస్తున్నాము మరియు మా విలువైన కస్టమర్ దయచేసి మాతో సహకరించాలని మరియు ఏవైనా సమాచారం/ప్రశ్నల కోసం కొత్త ప్రదేశంలో ఉన్న బ్రాంచ్‌ను సంప్రదించాలని కోరుతున్నాము.

నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
22,23,24,25/101/3, 3వ అంతస్తు, బిఎన్ఆర్ కాంప్లెక్స్,
శ్రీ రామ లేఅవుట్, జె.పి. నగర్, 7వ ఫేజ్, బెంగళూరు - 560078,
CIN: U65922KA2014PLC077547, ఫోన్: +91 8026552822/77
ఇ-మెయిల్: contact@nivarahousing.com
వెబ్‌సైట్: www.nivarahousing.com

## ఘనంగా రేగా పుట్టినరోజు వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 09 ,(సాక్ష్యం న్యూస్): బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా మణుగూరు టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు



,మహిళ సోదరీమణులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సొసైటీ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు ,పట్టణ కన్వీనర్ కుంట లక్ష్మణ్ ,లోకారపు రమేష్ ,ముత్యం బాబు, వట్టం రాంబాబు, అప్పారావు ,యాదగిరి గౌడ్, ఆవుల నర్సింహారావు ,ముద్దంగుల కృష్ణ, అక్కి నరసింహారావు ,జావీద్ పాషా ,పాకాల రమాదేవి ,మండల పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు ,యువజన నాయకులు భూసేట్టి రవి, సృజన్ ,తదితరులు, పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన పాయం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 09,( సాక్ష్యం న్యూస్ ): కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు రూ.44,05104, లక్షల విలువ





గల చెక్కులను పంపిణీ చేశారు .బుధవారం అశ్వాపురం మండలం ఆనందపురం గ్రామంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆడ పడుచులకు కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులు ఎంతగానో ఉపయోగపడతాయి కావునా వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహసిల్దార్ స్వర్ణ , అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## గ్రామ పాలనాధికార్ల నియామకం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**నేడు కలెక్టరేట్లో జరిగే అవగాహన సదస్సుకు హాజరు కావాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 09(సాక్ష్యం న్యూస్)



గ్రామ పాలనాధికారులుగా పని చేయడానికి ఆసక్తి కలిగిన మాజీ గ్రామ రెవిన్యూ అధికారులు/ గ్రామ రెవిన్యూ అసిస్టెంట్ లు (వీఆర్ఓ లు/ వీఆర్ఏలు) దరఖాస్తులు చేసుకోవాలని, నేడు (గురువారం) మధ్యాహ్నం 3.00 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగే అవగాహన సదస్సుకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈ నెల 16వ తేదీ లోపు గూగుల్ ఫామ్ (https://forms.gle/AL3S8r9E2Dooz9Rc7) నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. స్వయంగా సంతకం చేసిన కాపీని కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారికి సమర్పించాలని అన్నారు. పని స్వభావం, నియమ నిబంధనలతో పాటు ఇతర వివరాల కోసం https://ccla.telangana.gov.in వెబ్సైట్ ను సందర్శించవచ్చని కలెక్టర్ సూచించారు. ఆసక్తి గల మాజీ వీఆర్ఓ లు.వీఆర్ఏలు నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## గిరిజన యువకుడు దారుణ హత్య

### గొడ్డలితో నరికి చంపిన దుండగులు

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 09(సాక్ష్యం న్యూస్): ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త టేకులగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువకుడు వాసం



విజయ్ 28 సంవత్సరాలు గుర్తు తెలియని దుండగులు తలపై గొడ్డలితో మోది అతి దారుణంగా హత్య చేశారు ఈ సంఘటన వివరాలు తెలుసుకున్న వెంకటాపురం సిఐ బండారి కుమార్ పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. తదనంతరం కుటుంబ సభ్యుల నుండి వివరాలు సేకరించి విచారణ ప్రారంభించారు గుర్తు తెలియని వ్యక్తులు ఇంతటి దారుణానికి ఒడిగట్టడంతో టేకులగూడెం గ్రామంలో అలజడి మొదలైంది ఈ హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. హత్య పైన పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.

# రైల్వే స్టేషన్‌కు రూ. 25.41 కోట్లు

### అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి , ఏప్రిల్ 09(సాక్ష్యం న్యూస్ ): ,రైలు వినియోగదారులకు సౌకర్యం , సౌలభ్యం అందించడానికి శర వేగంగా పనులు కొనసాగుతున్నాయి.భారతీయ రైల్వేలో చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. రైల్వే



ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది.అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి, వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధి చేయబడు తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 2023, ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా రైల్వే స్టేషన్‌ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.భారతదేశం వ్యాప్తంగా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లలో భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ఒకటి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఈ రైల్వే స్టేషన్, భారతీయ రైల్వేల ప్రారంభ రోజుల నాటి గొప్ప చరిత్రను కలిగి ఉంది. ప్రారంభంలో, ఈ స్టేషన్ సమీపంలోని గనుల నుండి నిజాం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు బొగ్గును రవాణా చేయడానికి నిర్మించబడింది. కాలక్రమేణా, ఇది హైదరాబాద్, విజయవాడ, వరంగల్ మరియు ఇతర ప్రధాన నగరాలను కలుపుతూ కీలకమైన రవాణా కేంద్రంగా అభివృద్ధి చెందింది.ఈ స్టేషన్ ప్రముఖంగా భద్రాచలంలోని ప్రసిద్ధ శ్రీ రామచంద్ర స్వామి ఆలయానికి ప్రవేశ ద్వారంగా ఉంటూ ప్రతి సంవత్సరం లక్షలాది మంది యాత్రికులను మరియు పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఈ స్టేషన్ భద్రాచలం ఆలయ పట్టణానికి సమీపంలో ఉండటం వలన భక్తులు, ప్రయాణికులకు ఇది ఎంతో అనువుగా ఉంది. ఇటీవలి సంవత్సరాలలో, ఈ స్టేషన్ గణనీయంగా అభివృద్ధి చెందింది. ఈ అభివృద్ధిలో భాగంగా విద్యుదీకరణ, భద్రాచలం రోడ్ , సత్తుపల్లి మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణం ఉన్నాయి. ఈ కొత్త రైల్వే లైన్ ను దక్షిణ మధ్య రైల్వే మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. తద్వారా బొగ్గు రవాణాను సులభతరం చేయడం ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం సుమారు రూ.25.41 కోట్ల అంచనా వ్యయంతో వెయిటింగ్ రూములు, ఎస్కలేటర్, లిఫ్ట్, మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలతో సహా ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో మరింత పునరాభివృద్ధి చేయబడుతూ ఒక ముఖ్యమైన రైల్వే స్టేషన్‌గా నిలువనుంది.నాన్-సబర్బన్ గ్రేడ్-4 (ఎన్.ఎస్.జి-4)గా వర్గీకరించబడిన భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది. డోర్నకల్ , మణుగూరు సెక్షన్‌లో నున్న ఈ స్టేషన్ రూ 7.61 కోట్ల వార్షిక ఆదాయంతో సగటున రోజుకు 8020 మంది ప్రయాణీకుల రాకపోకలతో ప్రయాణీకులకు సేవలను అందిస్తుంది.భద్రాచలం రోడ్ స్టేషన్‌లో 3 జతల రైళ్లు బయలుదేరుతాయి, 2 రైళ్లు ఆగుతాయి. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన పనులు స్టేషన్ భవనం ముఖద్వారం అభివృద్ధి. ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు.ప్రయాణీకుల సౌకర్యార్థం 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాటు 01 లిఫ్ట్ ,01 ఎస్కలేటర్ ఏర్పాటు. ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు.ప్లాట్‌ఫారమ్‌పై అదనపు కప్పు ఏర్పాటు.ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం.వెయిటింగ్ హాల్ అభివృద్ధి. స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించడానికి స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల.స్టేషన్ ప్రాంతాలలో కళలు మరియు సంస్కృతి చిత్రీకరణ. ప్రయాణీకులకు అనుకూలమైన




సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవి. ఇప్పటివరకు మొత్తం 45 శాతం పైగా పనులు పూర్తయ్యాయి.అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి రాబోయే కొన్ని నెలలలో పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించారు.

## కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

### సిఅండ్ ఎండికి వినతి పత్రం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 09,( సాక్ష్యం న్యూస్ ), సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని కోరుతూ కోదండరాం కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు . అనంతరం వారు



సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జె. ఎ. సి ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ చైర్మన్ సీ అండ్ ఎండి బలరాం కు వినతిపత్రం అందజేశారు .

బుధవారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి టీజేఎస్ నాయకులు , ఎం. ఎల్. సి మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు గత అనేక సంవత్సరాలుగా జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయాలని ,వారి వేతనాలను పెంచేందుకు , వైద్య సదుపాయం సెలవులు , క్యాంటీన్, తదితర చట్టబద్ద సౌకర్యాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సీ అండ్ ఎండి బలరాం మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు శ్రమ ఉన్నదని వారి జీతాలను పెంచడానికి సింగరేణి యాజమాన్యం కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రస్తుతం జి. ఒ ప్రకారం వేతనాన్ని చెల్లిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం నూతన జి.ఒ ఇచ్చిన వెంటనే దానిని అమలు చేస్తామన్నారు. ఇ.ఎస్.ఐ అమలుకు డబ్బులు చెల్లించామని త్వరలోనే ఇఎస్ఐ సౌకర్యాన్ని కాంట్రాక్ట్ కార్మికులకు ప్రారంభిస్తామని , క్యాంటిన్ సౌకర్యం పండగ సెలవులు తదితర చట్టపరమైన సౌకర్యాలను అమలుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు, కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రసూరి శంకర్, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి, టిజెఎస్ నాయకులు వి.బాబు, మల్లెల రామనాథం ,తదితరులు , పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలి

### జిల్లా వైద్యాధికారి గోపాలరావు

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 09 (సాక్ష్యం న్యూస్)



ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని ములుగు జిల్లా వైద్య అధికారి గోపాలరావు ఆయా ప్రాథమిక కేంద్రం వైద్యాధికారులను ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ములుగు జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడిల్ హెల్త్ ప్రొవైడర్స్ ఆరోగ్య కార్యకర్తలతో, వడదెబ్బ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పథక%శీ% ప్రాంతాలను గుర్తించడము అక్కడ పనిచేసే కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం, పంపిణీ చేయడం మీద రోజువారి నివేదికను జిల్లా కార్యాలయానికి పంపాలని, లేనియెడల అలసత్వం వహిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రాంతాలే కాకుండా మిర్చి తోటలలో, వ్యవసాయ పనులలో, ఇసుక క్వారీలలో పనిచేసే కూలీలకు, ఓఆర్ఎస్ పాకెట్లను పంచడంతోపాటు ఎండ తీవ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని వివరించారు. దానితోపాటు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్షను నిర్వహించి, తక్కువ పని సామర్థ్యం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులను, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ లను ఆరోగ్య కార్యకర్తలను హెచ్చరించారు.

పనితీరును మెరుగుపరుచుకోవాలని లక్ష్యాలను సాధించాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్. పవన్ కుమార్ డాక్టర్. చంద్రకాంత్ డాక్టర్ .రణధీర్, డెమో .సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ఎస్ ఓ స్వరూప రాణి, మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు డిడిఎం ప్రవీణ్ మొదలవారు పాల్గొన్నారు.

## గుత్తి కోయ గ్రామాలలో త్రాగునీటి వనరులు పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారులు

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 09(సాక్ష్యం న్యూస్): గుత్తి కోయ గ్రామాలలో త్రాగునీటి వనరులు ఇంజనీరింగ్ అధికారులు బుధవారం చీఫ్ ఇంజనీరింగ్ కే సురేష్ హైదరాబాద్ . పర్యవేక్షక ఇంజనీరింగ్ అధికారి హనుమకొండ డిప్యూటీ ఎగ్జిక్యూట్ ఇంజనీర్ ఎం వెంకట సతీష్ ఏటూర్ నాగారం. ఇతర ఏఈ డీఈలు గుత్తి కోయ గూడాలు గుండెంగ వాయి. గంటలకుంట గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ





పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు గుత్తి కోయ గూడాలను సందర్శించి నీటి వనరులు పరిశీలించడం జరిగిందన్నారు. గ్రామాలలో ప్రజల కష్ట సుఖాలు బాధలు నేరుగా తెలుసుకోవడం జరిగిందన్నారు. గుత్తి కోయ గూడాలలో నెలకొన్న సమస్యలు మంత్రి సీతక్కకు విన్నపించనున్నట్లు తెలిపారు.

## పోషక విలువలు ఉన్న ఆహారం అందించడమే లక్ష్యం: విజయ్ కుమారి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి , ఏప్రిల్ 09( సాక్ష్యం న్యూస్): పిల్లలకు పోషక విలువలు ఉన్న ఆహారం అందించడమే లక్ష్యమని అంగన్వాడి ఉపాధ్యాయురాలు పోడెం విజయకుమారి అన్నారు. బుధవారం మణుగూరు మండలం సంతోష్ నగర్ గ్రామంలో అంగన్వాడి పాఠశాలలో నిర్వహించిన పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఆమె అవగాహన కల్పించారు .అనంతరం మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రసవనంతరం వీలైనంత త్వరగా పిల్లలకు ముర్రు పాలు పట్టించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లలకుఆరు నెలల వరకు తల్లిపాలు త్రాగడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భం ధరించిన నుండి రెండేళ్ల వయసు నిండే వరకు నడిచే దశ మీ బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు.



పుట్టినప్పటి నుండి వేయి రోజుల వ్యవధి జీవితకాల ఆరోగ్యానికి పునాది వేస్తుందన్నారు. అనంతరం పిల్లలకు అనుబంధ ఆహారం , వ్యాధి నిరోధక టీకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయమ్మ కనితి. రుక్మిణి, అనూష ,కరిష్మా, సాయి లక్ష్మి, ప్రవళిక ,మేఘన, గర్భిణీలు , బాలింతలు, తల్లులు, తదితరులు, పాల్గొన్నారు.

## గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 09(సాక్ష్యం న్యూస్):
గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని బిజెపి జిల్లా నాయకుడు పళ్ళ బుచ్చయ్య అన్నారు. భారతీయ జనతా పార్టీ ఏటూర్ నాగారం మండల కార్యాలయం నందు



మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ముఖ్య అతిథిగా ఏటూర్ నాగారం మండల ఇన్చార్జి భర్త పురం నరేష్ హాజరై ఆయన మాట్లాడుతూ 10 11 12 తేదీన చలోగావ్ అభియాన్ బస్తి చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలి ఈ తేదీలలో గ్రామాలలో మండల క్రియాశీల సభ్యులు తప్పకుండా పర్యటించాలని కోరారు అనంతరం 14 న ఏటూర్ నాగారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించాలని కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడారు దీనిలో బిజెపి రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య ములుగు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు గండేపల్లి సత్యం జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు మండల ప్రధాన కార్యదర్శి గద్దల ప్రణయ్ మాజీ మండల అధ్యక్షులు గాడిచెర్ల రాజశేఖర్ సీనియర్ నాయకులు ఎర్రల్ల ఎల్లయ్య మండల నాయకులు అటిక నాగేశ్వరరావు బూత్ అధ్యక్షులు అటిక కృష్ణ మండల నాయకులు దుర్గం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 09(సాక్ష్యం న్యూస్)
గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలిని బిజెపి జిల్లా నాయకులు పళ్ళ బుచ్చయ్య పిలుపునిచ్చారు.



భారతీయ జనతా పార్టీ ఏటూర్ నాగారం మండల కార్యాలయం నందు మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది . ముఖ్య అతిథిగా ఏటూర్ నాగారం మండల ఇన్చార్జి భర్త పురం నరేష్ హాజరై ఆయన మాట్లాడుతూ 10 11 12 తేదీన చలోగావ్ అభియాన్ బస్తి చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలి. ఈ తేదీలలో గ్రామాలలో మండల క్రియాశీల సభ్యులు తప్పకుండా పర్యటించాలని కోరారు .అనంతరం 14 న ఏటూర్ నాగారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు గండేపల్లి సత్యం .జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు ,మండల ప్రధాన కార్యదర్శి గద్దల ప్రణయ్ .మాజీ మండల అధ్యక్షులు గాడిచెర్ల రాజశేఖర్, సీనియర్ నాయకులు ఎర్రల్ల ఎల్లయ్య, మండల నాయకులు అటిక నాగేశ్వరరావు. బూత్ అధ్యక్షులు అటిక కృష్ణ .మండల నాయకులు దుర్గం శ్రావణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 09(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని ముళ్ళకట్ట గ్రామంలో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న వరి పంటలను, బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు



మదు బాబు మాట్లాడుతూ అకాల వర్షం వలన నష్టం కలిగిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది,ఇప్పటికే అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నష్టం కలిగిన ప్రతీ రైతుకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తూ వారందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా వద్ద సుందరీకరణకు 433 గజాల స్థలం అందజేత

కోదాడ ఏప్రిల్ 9 (సాక్ష్యం)
పట్టణంలోని వాయల సింగారం రోడ్డులో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ జెండా నిర్మాణానికి దాత కత్తి భగత్ 101 అడుగుల స్థలాన్ని ఎనిమిది నెలల



క్రితం నిర్మాణ న వ ం య ం ం లో అం ద జే శా ర ు. కాగా బుధవారం జాతీయ జెండా చ ు ట ్ట ూ సుందరీకరణకు అవసరమయ్యే మరో 433 గజాల స్థలాన్ని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ బాధ్యులకు అందజేసి తనలో ఉన్న దేశభక్తిని చాటుకున్నారు. దాత భగత్ ను ఐ వి వో బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుండా మధుసూదన్ రావు, పాట్రన్ డాక్టర్ జగని ప్రసాద్, కోశాధికారి వెంకన్న, యూత్ వింగ్ ప్రెసిడెంట్ సేకు శ్రీనివాసరావు, పిఆర్వో సేకు రమేష్, సెక్రటరీ సెంట్రల్ గోవిందు నవీన్, కోఆర్డినేటర్ బెలిదే భరత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ రహీం పాల్గొన్నారు.

# డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలి

### ఎండల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి.. రాహుల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 09,(సాక్ష్యం న్యూస్)
డాక్టర్లు ,సిబ్బంది సమయపాలన పాటించాలని,రోజు రోజుకి సూర్య భగవానుడు భగభగమంటున్నాడు కావునా ప్రజలు ఎండల పట్ల తగిన



జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు.
బుధవారం ఆయన మణుగూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల, అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ప్రతి వార్డును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్నందున, గిరిజనులు వడదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉన్నందున ఆదివాసి గిరిజన గ్రామాలను ,ఆసుపత్రికి వైద్య పరీక్షల కోసం వచ్చే గిరిజనుల పట్ల డాక్టర్లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వారికి సరియైన వైద్యం చేసివడదెబ్బ తగలకుండా వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించాలనన్నారు. అనంతరం గిరిజనులకు అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి మెడికల్ ఆఫీసర్లను, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలనుండి వివిధ రకాల జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి గిరిజనులు వస్తూ ఉంటారని, వారికి సరైన వైద్యం చేసి మందులు అందజేయాలని,గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడకుండా వారి గ్రామాల నుండి అంబులెన్స్ లో తీసుకొని రావాలని, డెలివరీ అయ్యే వరకు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నది, లేనిది పరిశీలించి, తల్లితోపాటు బిడ్డ కూడా సక్రమంగా వైద్య చికిత్సలు చేయాలన్నారు. డాక్టర్లు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని ఆస్పత్రికి వచ్చే రోగులను మర్యాదపూర్వకంగా పలకరించి వారికి వైద్య సేవలు అందించాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎక్కువ శాతం ఆసుపత్రిలో వడదెబ్బకు సంబంధించిన మందులు, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను ఆసుపత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నది లేనిది అడిగి తెలుసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అశ్వాపురం ,మణుగూరు లోని తహసిల్దార్ ,ఎంపీడీవో కార్యాలయాలను తనిఖీ చేసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ రికార్డులను పరిశీలించి నిరుద్యోగులైన గిరిజన యువకులు రాజీవ్ యువ వికాస పథకం కొరకు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే యువకులకు సలహాలు సూచనలు ఇచ్చి తప్పులు లేకుండా దరఖాస్తులు పూర్తి చేసి తప్పనిసరిగా ఆన్లైన్లో చేయించాలన్నారు. రాజీవ్ వికాస పథకానికి దరఖాస్తులు దాఖలు చేసే చివరి తేదీ ఈ నెల 14 వరకు ఉన్నందున ఎక్కువ శాతం నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకునే విధంగా సంబంధిత మున్సిపల్ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, విరివిగా ప్రచారం చేసి ఎక్కువ శాతం దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహసిల్దార్ స్వర్ణ, ఎంపీ ఓ ముత్యాలరావు, మణుగూరు తహసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చైతన్య, డాక్టర్లు వైద్య సిబ్బంది ,తదితరులు , పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణా చట్టరీత్యా నేరం

**గో అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవు**

**ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్**

**మూగ జీవాలు తరలిస్తున్న కంటైనర్ పట్టివేత**

**40 పశువులు రాంపూర్ గోశాలకు తరలింపు**

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 09(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో అటవీ శాఖ కార్యాలయం చెక్ పోస్ట్ వద్ద బుదవారం తెల్లవారు జామున ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి .ఐ పి ఎస్.ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా. చర్ల నుండి హైదరాబాద్ కు అక్రమంగా పశువులు తరలిస్తున్న కంటైనర్. వాహన%శీ% ఆపి తనిఖీ చేయగా అక్రమంగా అనుమతులు లేకుండా మూగ జీవాలు . పశువులు ఒకదానిపై ఒకటి కిక్కిరిసి కట్టివేసి మూగజీవాలకు ఆహారం (.మేత) తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 40 పశువులను చిత్రహింసలకు గురిచేస్తూ తరలిస్తుండడంతో పట్టుకున్నారు. 3 ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా. చర్ల ప్రాంతం చుట్టుపక్కల గ్రామాల వద్ద పశువులను






కొనుగోలు చేసి. వాహనాలలో హైదరాబాద్ తరలించి అమ్మకాలు జరుపుతూ లాభాలు అర్జిస్తున్నట్లు తెలిపారు.
కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు .పశువులను వెటర్నరీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి రాంపూర్ గోశాలకు తరలించడం జరిగింది. అన్నారు . ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తే ఊరుకునేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిత్యం తనిఖీలు చేసి కట్టడి చేసిన గో అక్రమ రవాణా యాదేచ్ఛగా కొనసాగించడం చట్టరీత్యా నేరం ఈ అక్రమ రవాణాలో ఎంతటి వారు ఉన్న ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 50 పడకల ఆసుపత్రిగా ఏటూర్ నాగారం

### 22 కోట్లు నిధులు మంజూరు

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 09(సాక్ష్యం న్యూస్)
ములుగు జిల్లా ఏటూరునాగారం లో 30 పడకల ప్రభుత్వ హాస్పిటల్ ను 50 పడకల ఆసుపత్రిగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ 50 పడకల హాస్పిటల్ కు 22 కోట్లు నిధులు మంజూరుకు కృషి చేసిన మంత్రి సీతక్కకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వైద్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ,మంత్రి సీతక్కకి ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ప్రజానీకం. తెలిపారు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమాట రఘు మాట్లాడుతూ ఏటూరునాగారం మండల ప్రజలకు ఏం కావాలో ప్రజా పాలన ప్రభుత్వానికి తెలుసు. అన్నారు ఏటూరునాగారం మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపెడుతున్న మంత్రి సీతక్క గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు
ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, నాయకులు గంపల శివ .కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్ పాషా,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారులక్కీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చేల వినయ్, పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి యాదవ్, మండల సహాయ కార్యదర్శి ఉమ్మగాని రమేష్, మండల నాయకులు వీసం నర్సయ్య, మాడుగురి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ,పలక చిన్నన్న, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుదురుపాక శ్రీను, ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి చింతకింది రాజు, కందుకూరి రతన్, మాజీ వార్డు నంబర్ రంజిత్ కుమార్,మండల కోఆర్డినేటర్ గికురు భాగ్య,కొప్పుల శ్రీను,ఎల్లేష్, రతన్ తదితరులు పాల్గొన్నారు.



# కిట్స్ లో ముగిసిన శిక్షణ తరగతులు

కోదాడ, ఏప్రిల్ 9 (సాక్ష్యం):
స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో డేటా బేస్ ప్రోగ్రామింగ్ తో యస్ క్యూ ల్ అనే సాఫ్ట్వేర్ పై మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు





కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ట్రైనర్ గా వచ్చినటువంటి నరేష్ ప్రోగ్రామింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ ప్రోగ్రాం వలన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు , విభాగాధిపతురాలు డాక్టర్ స్రవంతి , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



వైరా... భద్రాద్రి బ్యాంక్ 22 వ శాఖ ను నిన్న మెయిన్ రోడ్ వైరా లో ప్రారంభించారు...చైర్మన్ చెరుకూరి కృష్ణ మూర్తి గారు ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభించారు..స్ట్రాంగ్ రూమ్ ను వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు.. క్యాష్ కౌంటర్ ను హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరావు పాల్గొని ప్రారంభించారు..ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అంచెల అంచెల గా ఒక్క శాఖ తో ప్రారంభం అయ్యి నేడు 22 వ శాఖను ప్రారంభించా మని..70 వేల మంది ఖాతా దారులు ఉన్నారని..బ్యాంక్ సుమారు 1000 కోట్ల టర్నోవర్ కలిగివుంది అని....కస్టమర్ల కు గృహ వ్యాపార చిన్న తరహా పరిశ్రమలు.. ఎడ్యుకేషన్ మరియు అన్ని రకాల లోన్స్ ఇస్తామని...బ్యాంక్ అన్ని రకాల సేవలను ప్రజలకు అందిస్తుంది అని చైర్మన్ తెలిపారు...ఈ కార్యక్రమం లో బ్యాంక్ ceo దాసరి వేణుగోపాల్... DGM LVS ప్రసాద్...
వైస్ చైర్మన్ లు సన్నే ఉదయ్ ప్రతాప్..వేముల పల్లి వెంకటేశ్వరావు..బ్యాంక్ డైరెక్టర్స్ మరియు మేనేజర్ లు.. వైరా పట్టణ ప్రముకులు పాల్గొన్నారు

# పెంచిన గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

### కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు మానుకోవాలి

### సీపీఐ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ చౌరస్తాలో నిరసన

నారాయణ ఖేడ్, ఏప్రిల్ 9(సాక్ష్యం న్యూస్ ):
నారాయణఖేడ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ప్రభుత్వం





స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కూడా చేపట్టడానికి సిద్ధపడతామని అన్నారు ఇప్పటికే ప్రజలకు అనేక భారాలు మోపుతున్న మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా పెంచిన ధరలను వీటన్నిటిని వెంటనే తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు తగ్గించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ నాయకులు చిరంజీవి అశోక్ దత్తు రెడ్డి పుప్పాల అశోక్ సతీష్ సంజు నారాయణ తదితరులు పాల్గొన్నారు

## పెంచిన పన్నులు వెంటనే తగ్గించాలి

### ఇచ్చిన హామీలను కూటమి తప్పింది
### 320 కోట్ల భారం మోపడం దారుణం
### పట్టణ పౌర సమాఖ్య కన్వీనర్ సిహెచ్.బాబురావు

విజయవాడ,ఏప్రిల్9(సాక్ష్యం): పట్టణాలలో వైసిపి సర్కార్ పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్ను పెంచబోమని మాట ఇచ్చి, తప్పిందని, హామీ ఇచ్చిన విధంగా పన్ను పెంపు రద్దు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ పట్టణ పౌర సమాఖ్య కన్వీనర్ సిహెచ్.బాబురావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలలో ఆస్తి పన్నును గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వం పెంచింది. దీనివలన 320 కోట్ల రూపాయల భారం గృహ యజమానులపై పడుతుంది. 2020వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాటి వైసిపి ప్రభుత్వం అద్దె విలువ ఆధారిత పన్ను విధానం స్థానంలో ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని ప్రవేశపెట్టింది. చట్ట సవరణ చేసింది, దానికనుగుణంగా జీవో 198 విడుదల చేసింది. దానిపై పౌర సంఘాలు ఎన్నో ఆందోళనలు చేసినా గత ప్రభుత్వం లెక్క చేయలేదు. ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నులు పెంచబోమని హామీ ఇచ్చారు. ఈ సంవత్సరం పన్నుల పెంపుదల ఉండదని ప్రజలందరూ భావించారు. కానీ 25-26 ఆర్థిక సంవత్సరానికి గుట్టు చప్పుడు కాకుండా పన్నులు పెంచడం శోచనీయం అని బాబూరావు అన్నారు. ఆన్ లైన్ లో పన్ను పెంచుతూ డిమాండ్ రూపొందించారు. కూటమి ప్రభుత్వం మాట తప్పింది, ప్రజలకు నమ్మకద్రోహం చేసింది. ప్రజలు భారాలు మోయలేని స్థితిలో ఉన్నారని, భారాలు వేయబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ప్రకటించారు. కానీ దానికి భిన్నంగా ఒకేసారి 320 కోట్ల రూపాయల భారం వేయటం గర్హనీయం అన్నారు. ఈ పన్నుల పెంపు భారం గృహ యజమానులపైనే కాకుండా పరోక్షంగా అద్దెదారులపై కూడా పడుతుంది. మరోవైపు కొత్తగా ఇళ్ళు, భవనాలు నిర్మించుకునే వారు, గదులు అదనంగా కట్టుకునే వారిపై పూర్తి ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను వేస్తున్నారు. ప్రజలు పన్నుల పెరుగుదలతో గగ్గోలు పెడుతున్నారు. అదానీ పోర్టులు,పరిశ్రమలు, ఇతర కార్పొరేట్ కంపెనీలకు పూర్తిగా ఆస్తి పన్ను ప్రభుత్వం రద్దు చేస్తున్నది. కొత్తగా పెట్టే పరిశ్రమలకు అనేక సంవత్సరాలపాటు- పన్ను రాయితీలు ఇస్తున్నారు. ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి ప్రజలకు మాత్రం పన్నులు తగ్గించకపోగా, పెంచడం దుర్మార్గం. దీనికి తోడు ఒక నెల ఆలస్యమైనా 24 శాతం వడ్డీ.. పెనాల్టీ రూపంలో వసూలు చేయటం అన్యాయం. 30 శాతం వరకు ఇంటి పన్ను పెంచి ఈ నెలాఖరు లోపల పన్ను చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వటం మోసపూరితమని మండిపడ్డారు. పట్టణాలలో పారిశుధ్యం దెబ్బతింటు-న్నది. ప్రజారోగ్యం క్షీణిస్తున్నది. మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ నుండి స్థానిక సంస్థలకు రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు నిధులు మంజూరు చేయాలి. పట్టణాలు అభివృద్ధి సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టాలి. పెంచిన పన్నులను తగ్గించాలి. పెంచిన పన్నులు తగ్గించాలని కోరుతూ పౌర సంఘాలు ,అసోసియేషన్లు, పౌర సమాజం ఉమ్మడిగా ఆందోళన నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.

## జగన్ బాటలో..నోరు పారేసుకున్న కారుమూరు

### అడ్డంగా నరికేస్తామంటూ హెచ్చరికలు
### మాజీమంత్రి తీరుపై మండిపడ్డ టిడిపి నేతలు

ఏలూరు,ఏప్రిల్9(సాక్ష్యం): వైకాపా అధినేత జగన్ పోలీసుల బట్టలూడదీస్తానిన హెచ్చరిస్తే..గతంలో ఆయన మంత్రివర్గంలో మంత్రి అయిన ఓ మంత్రి మరో అడుగు ముందుకు వేశారు. అవతలి వారిని, ఇవతలి వారిని లాక్కచ్చి కొడతానంటూ మాజీమంత్రికారుమూరి నాగేశ్వర రావు హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇలా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీ ఇంటికి ఎంత దూరమో.. మా ఇంటికి కూడా అంతే దూరం' అంటూ బెదిరింపు దోరణిలో మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చాక గుంటూరుకు ఇటు వైపువాళ్లను లాక్కొచ్చి కొడతామని.. అటు వైపువాళ్లను నరికి పారేస్తాంటూ కారుమూరి పరుస పదజాలంతో మాట్లాడారు. ఏలూరులో జరిగిన వైఎస్సార్



కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కారుమూరి ఈ వ్యాఖ్యలు చేశారు. 'మన ప్రభుత్వమే వస్తుందని.. 'గుంటూరు అవతలవారిని నరికేస్తాం... ఇవతలవారిని ఇంటి నుంచి లాక్కొచ్చి కొడతాం' అని వ్యాఖ్యలు చేశారు. నేను పెద్దిరెడ్డి దగ్గరకు వెళ్లాను. కూటమి ప్రభుత్వం ఏం చేసినా కూడా దాన్ని దాటి ప్రజలు మనకు ఓటేస్తారని చెప్పాను. తెలుగుదేశం నాయకులు సైతం మాపై కక్ష పెట్టుకోవద్దు అని అంటున్నారు. అది మాత్రం జరగదు. గుంటూరు ఇవతల వాళ్లను ఇంట్లో నుంచి లాగి కొడతారు. గుంటూరు అవతలి నుంచి నరికిపారేస్తారు. మనింటికి వాళ్ల ఇల్లు ఎంత దూరమో వాళ్లింటికి మనిల్లు అంతే దూరం' అంటూ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. కారుమూరి చేసిన వ్యాఖ్యల వీడియోను టీడీపీ అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. జగన్ అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పినా, వైసీపీ నేతల్లో అధికార మదం ఇంకా దిగలేదని.. వారి నేర ప్రవృతికి ఇదే నిదర్శనమని అన్నారు. గతంలో ఆయన మంత్రిగా ఉన్న సమయంలో రైతుల్ని ఎర్రిపప్పలు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన కారుమూరి ఎర్రిపప్ప అంటే బుజ్జికన్నా అని అర్థంగా చెప్పారు. దాంతో అందరూ ఆయనను ఎర్రిపప్పా అని సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. కాగా కారుమూరి నాగేశ్వరరావు చేసిన హెచ్చరికలపై టీడీపీ నేతలు మండి పడుతున్నారు. బహిరంగంగా చంపుతామని హెచ్చరిస్తున్న ఆయనపై కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వైసీపీ నేతలను రెచ్చగొట్టి.. హింస జరిగేలా చేసి..రాష్ట్రంలో పరిస్థితులు దిగజార్చేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయని టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కొబ్బరి రైతులకు ప్రభుత్వం శుభవార్త

### 1330 రైతులకు 2.3 కోట్ల రూపాయలు జమ

అమరావతి,ఏప్రిల్9(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొబ్బరి రైతులకు శుభవార్త చెప్పింది. వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేసినట్లు తెలిపింది. కొబ్బరి రైతుల కోసం ఏర్పాటు చేసిన పథకం కింద వారికి సాయం అందించింది. ప్రస్తుతం ఏపీలోని కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోటల పునరుద్ధరణ పథకం అమలులో ఉంది. ఈ పథకం కేవలం కొబ్బరి రైతుల కోసం మాత్రమే ఏర్పాటు చేయబడింది. నష్టపోయిన కొబ్బరి రైతులకు ప్రభుత్వం ఈ పథకం కింద సాయం అందిస్తుంది. చనిపోయిన కొబ్బరి రేట్లు-, కాయలు కాయని చెట్లకు ప్రభుత్వం డబ్బుల ఇస్తుంది. గతేడాది మే, జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన, కాయలు కాయని చెట్లను ఉద్యానవన శాఖ గుర్తించింది. రైతుల పేర్లు నమోదు చేసుకుంది. నష్టపోయిన ఆ రైతులకు ఆర్థిక సాయం కింద కొంత డబ్బు వారి అకౌంట్లలో పడింది. ప్రభుత్వం ఒక్కో చెట్టుకు 1000 రూపాయలు సాయం చేసింది. కోనసీమలో 850 హెక్టార్లలో 23 వేలకు పైగా కొబ్బరి చెట్లకు ప్రభుత్వం డబ్బులు విడుదల చేసింది. 1330 రైతులకు ఏకంగా 2.3 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ అయ్యాయి. కోనసీమ రైతులు తప్పని సరిగా కొబ్బరి చెట్ల పునరుద్ధరణ స్కీమును వినియోగించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు. హెక్టారుకు 32 చెట్లకు పరిహారం అందిస్తామని అన్నారు. ఇక, ఈ పథకం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మాత్రమే అమలు చేస్తారు. ఒకసారి ఈ పథకం కింద లబ్ధి పొందితే.. తర్వాత సంవత్సరం ఈ పథకం వారికి వర్తించదు. సాధారణంగా కొబ్బరి చెట్లు ప్రదేశం అనుకూలతను బట్టి 60 నుంచి 100 సంవత్సరాల వరకు బతుకు తాయి. చెట్ల రకం బట్టి 3 నుంచి 5 సంవత్సరాల్లో కాయలు కాయటం మొదలవుతుంది. ఒక చెట్టు- సంవత్సరానికి 75 కాయల్ని కాస్తుంది. కొన్ని చెట్లు వంద అడుగులు పైనే పెరుగుతాయి.

# ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి

**పన్నుల వసూళ్లు పెరిగేలా చూడండి**
**ఎఐ సాయంతో ఎగవేతదాదరులను గుర్తించండి**
**అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**

అమరావతి,ఏప్రిల్9(సాక్ష్యం): రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ పక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి



అధికారులకు సూచించారు.. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా పక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. -టె-క్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీ-డీ.. ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింతం వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు సీఎం చంద్రబాబు.. రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి కనిపించింది అన్నారు సీఎం.. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైందని.. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదన్నారు.. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైందన్నారు. కొత్త పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది.. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు- వసూలయ్యాయని అధికారులు తెలిపారు.

# జగన్ రాప్తాడు పర్యటన అంతా డ్రామా

**పోలీసులును బట్టలూడదీసి కొడతానంటారా**
**ఇదేనా ఓ మాజీ సిఎం మాట్లాడే భాష**
**వచ్చిన హెలికాప్టర్ ఎలా వెళ్లగలిగింది**
**జగన్ తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు**
**మండిపడ్డ హోంమంత్రి వంగలపూడి అనిత**

విశాఖపట్టణం,ఏప్రిల్9(సాక్ష్యం): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. రాప్తాడు పర్యటన మరోసారి అధికార, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధానికి తెరలేపింది.. అయితే మంగళవారం జగన్ టూర్ డ్రామాను తలపించింది.. ఏదో రకంగా శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని అంటూ ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు.. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆమె.. వైసీపీ హయాంలో ఐపీసీ సెక్షన్ ప్రకారం కాకుండా వైసీపీ సెక్షన్ ప్రకారం పోలీసులు వ్యవహరించారని విమర్శించారు.. ఇక, జగన్ పర్యటన కోసం 1100 మంది పోలీసులను పెట్టాం.. జగన్ వెళ్లే ప్రాంతం చాలా సెన్సిటివ్ ఏరియా.. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నాం.. కానీ, వాట్సాప్ లో



రెచ్చగొట్టే మెసేజ్ పెట్టారు.. కావాలని ఓ సీన్ క్రియేట్ చేయాలని చూశారని మండిపడ్డారు. హెలిపాడ్ దగ్గరకు తోసుకుంటూ, నెట్టుకుంటూ వచ్చారు.. కొంతమంది పోలీసులకు గాయాలయ్యాయి.. ఇంతచేసి పోలీసులను తప్పు పడుతున్నారని అని జగన్‌పై హోంమంత్రి అనిత ఫైర్ అయ్యారు. 12.42 కిలో మీటర్ల రోడ్డు మార్గం కన్ఫర్మ్ అయ్యింది.. కొద్ది నిమిషాల్లో చాపర్ బయలుదేరిపోయింది.. ఇదంతా ముందస్తు ప్రణాళిక మేరకే సగింది. ఇలా కూడా ఆలోచన చేస్తారా? అనిపించిందని వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతుంటే వైసీపీ 5 ఏళ్ల జగన్ అరాచక పాలన గుర్తుకొచ్చింది.. చంద్రబాబు ప్రతిపక్ష నేతగా వున్నప్పుడు విశాఖ ఎయిర్ పోర్ట్ ఘటన జనాలు మర్చిపోలేదు.. ముసుగులేసుకుని కస్టోడీయల్ టార్చర్ ప్రజలు మర్చిపోతారనుకుంటున్నారా? ఇలాంటి సంస్కృతి మాది కాదు.. ఇప్పటి సీఎం, డిప్యూటీ- సీఎం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, హోంమంత్రిపై అనేక కేసులు ఉన్నాయి.. ఖాకీ చొక్క ఊడదీస్తానని మాజీ సీఎం అనొచ్చా.. అని ప్రశ్నించారు.. వైసీపీ హయాంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు 2800 పై చిలుకు హత్యలు జరిగాయి.. ఇలా ప్రవర్తిస్తేనే 151 నుంచి 11 కి దిగిపోయావు.. నువ్వు మారకపోతే అవి కూడా రావని అనిత ఎద్దేవా చేశారు.. వైసీపీ వాళ్ల తీరు మారకపోతే చట్టం తనిపని తను చేసుకుపోతుందన్నారు. ఇక, జగన్ ని వదిలి చాపర్ వెళ్లిపోవడంపైనా సమగ్ర దర్యాప్తు చేస్తాం అన్నారు.. పెందుర్తి ట్రాఫిక్ అంశంపైనా పోలీసులు తప్పులేదు.. అవన్నీ అవాస్తవాలు అని హోం మంత్రి వంగలపూడి అనిత కొట్టిపారేశారు.. మొత్తానికి జగన్ మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. రాప్తాడు నియోజకవర్గానికి వెళ్తున్న జగన్మోహన్ రెడ్డికి 1100 మంది పోలీసులతో రక్షణ ఇచ్చామన్నారు. 250 మంది పోలీసులు హెలిపాడ్ వద్ద ఉన్నారని తెలిపారు. వీఐపీని తీసుకువెళ్లడానికి వీలుకాని హెలికాప్టర్ 15 నిమిషాల్లో ఎలా ఎగిరి వెళ్లిందని ప్రశ్నించారు. ప్లాన్ ప్రకారం ఇదంతా చేశారని అనిపిస్తోందని... వీటన్నింటి పైన విచారణ కొనసాగుతుందని తెలిపారు. మాట్లాడితే లా అండ్ ఆర్డర్ లేదు లా అండ్ ఆర్డర్ లేదు అంటున్నారని.. గతంలో చంద్రబాబు బయటికి రాకుండా అడ్డుకున్నారని.. ఎయిర్‌పోర్టుల్లో గుండాలను పెట్టి, అడ్డుకున్నారని గుర్తుచేశారు. పార్టీ కార్యాలయాల మీద దాడులు చేయించారని.. ఇలాంటివన్నీ చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కస్టోడియల్ టార్చర్ అనేది జగన్మోహన్ రెడ్డి సంస్కృతి అని.. తమది కాదని స్పష్టం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించి నందుకు తమ మీద అనేక మంది మీద కేసులుపెట్టారన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని.. కానీ ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇస్తున్నామని చెప్పారు. ఇవ్వాల్సిన భద్రత కన్నా ఎక్కువ భద్రత ఇస్తున్నామని వెల్లడించారు. పోలీసుల బట్టలు ఊడదీస్తామంటూ మాట్లాడే పద్ధతి సరియైనదేనా అని ప్రశ్నించారు. ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్ మీద శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినా, పోస్టులు పెట్టినా తగిన విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భద్రతా వైఫల్యం ఆరోపణలపై హోం మంత్రిగా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయంగా మీటింగ్ పెట్టి.. పార్టీ నిర్ణయాన్ని, ప్రభుత్వం నిర్ణయాన్ని గౌరవించాలని.. ఎవరు బయటకు రావద్దని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి అనిత వెల్లడించారు.

## మద్యం ఆదాయం తాకట్టుతో 32 వేల కోట్ల అప్ప

**నకిలీ బ్రాండ్లతో సొంత వ్యాపారానికి తెర**
**గత జగన్ ప్రభుత్వ నిర్వాకంతో తీవ్ర నష్టం**
**ఎక్సైజ్ అధికారుల సమీక్షలో మంత్రికొల్లు రవీంద్ర**

తిరుపతి,ఏప్రిల్9(సాక్ష్యం): గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారంటూ ఏపీ ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని సావెరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.. ఈ సమావేంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2014-19 మధ్య ప్రజలకు ఇబ్బంది లేని విధంగా టీడీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ తీసుకొచ్చి అమలు చేశాం.. కానీ, 2019- 24 మధ్య కాలంలో ఐదేళ్లు ఎ క్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్ఛిన్నం చేశారు. రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపారు. మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, తమ సొంత బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారు అంటూ విరుచుకుపడ్డారు.. ఇక, గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి రవీంద్ర. గతంలో ఉన్న బెల్టు షాపులపై కూడా చర్యలు తీసుకోవడంతో దాదాపు నిర్మూలించాం.. గత ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను విచ్ఛిన్నం చేసి న్ఫోర్స్మెంట్



అన్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగింది.. సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగగా మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయాం. నాసిరకం సొంత బ్రాండ్ల కారణంగా లక్షల మంది అనారోగ్యం బారిన పడగా, పలువురు కిడ్నీ, లివర్ సమస్యల బారిన పడ్డారని విమర్శించారు.. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ద్వారా నాసిరకం బ్రాండ్లకు స్వస్తి పలకడం జరిగింది. 6 రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టాం.. పాత బ్రాండ్లను తిరిగి పునరుద్ధరించాం. 350కి పైగా బ్రాండ్లు ఏపీలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు.. మద్యం ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేయడం వలన అక్రమ రవాణా ఆగింది అన్నారు కొల్లు కూడా సరిగా లేకుండా పోయింది. నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటు-న్నాం అని వెల్లడించారు.. గంజాయి నిర్మూలన కోసం హోమ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు- చేసుకున్నాం.. టూరిజం పెంపు కోసం 3స్టార్ హోటల్ కి లైసెన్స్ ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నాం.. గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు- పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారు.. గత ఐదేళ్ల అక్రమాల గురించి ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారు. క్యాష్ అండ్ క్యారీ.. విధానంతో దాదాపు లక్ష కోట్ల లావాదేవీలు జరగడంపై సీఐడీ విచారణ జరుగుతోందన్నారు.. కానీ కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ అందుబాటు-లో ఉంచి పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.. మరోవైపు ఆన్ లైన్ ఇండెంట్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో పారదర్శకతకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

## కోలుకుంటున్న మార్క్ శంకర్

### మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స
### కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ పంప్రదింపులు
### మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు

అమరావతి,ఏప్రిల్9(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని



చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ కళ్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్సప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

## కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర పెంచినందుకు నిరసనగా సిపిఐ పార్టీ ధర్నా

అల్వాల్, యాప్రాల్ ఏప్రిల్ 9 (సాక్ష్యం న్యూస్)
కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, పెంచిన వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని యాప్రాల్ మెయిన్ రోడ్డులో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను సిపిఐ పార్టీ అల్వాల్ మండల



సమితి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కే సహదేవ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, గ్యాస్, పెట్రోల్, డీజిల్, ధరలు పెంచి పేద మధ్య తరగతి ప్రజల పైన భారం మోపుతున్నారని తీవ్రంగా ఖండించారు. బిజెపి ప్రభుత్వం మత కలహాలను సృష్టిస్తూ, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని సృష్టిస్తున్నారని కులాల మధ్య, మతాల మధ్య గందరగోళ వాతావరణాన్ని సృష్టిస్తున్నారని, మోడీ ప్రభుత్వాన్ని గద్దెధించేంత వరకు పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగయ్య, మండల సహాయ కార్యదర్శి పి చంద్రయ్య కార్యదర్శి నర్సింలు యాప్రాల్ శాఖ కార్యదర్శి వై వెంకటేష్, బి. నరేంద్ర చారి, ఏ. బాబు విజయ్ కుమార్ టి కృష్ణ, ఎం. కొండయ్య, రమేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ నగర్ డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు కృషి- కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

మల్కాజ్గిరి ఏప్రిల్ 9 (సాక్ష్యం న్యూస్)
మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో గౌతమ్ నగర్



డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో 42 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా నెరవేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ మల్లికార్జున నగర్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటయ్య, అచ్యుతరావు, గోపాల్ రెడ్డి, వాసంశెట్టి శ్రీనివాస్, సత్యనారాయణ యాదవ్, బైరు అనిల్, వాసుదేవరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ఎల్పిజి గ్యాస్ సిలెండర్ ధరలను వెంటనే తగ్గించాలి :సిపిఐ

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సదాశివపేట పట్టణంలో.ఎన్డీఏ మొన్న ఎల్పిజి సిలెండర్ పై ఏకంగా రూ 50పాయలు పెంచిన ధరలనులను వెంటనే తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ తో నిరసన వ్యక్తం చేయడం జరిగింది సందర్భంగా సిపిఐ



జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ మోదీ గత ఎన్నికల్లో మేం కూడా మళ్లీ అధికారంలోకి వస్తే నిత్యావసర వసంతం తగ్గిస్తామని ప్రతి పేద మధ్యతరగతి ప్రజల ఆదాయాన్ని పెంచుతామని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా ఆచరణకు నోచుకోలేదు పైగా ఏకంగా ఎల్పిజి సిలిండర్ పై 50 రూపాయల పెంచడం నిజంగా సిగ్గుచేటు ఈ పెంపుతో పేద మధ్యతరగతి ప్రజలపై మరింత భారం పడనుంది ముల్గే నక్కపై తాటికాయపడినట్లు కేంద్రం వేవహారిస్తుంది మరో ప్రక్క అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ అయిల్ తగ్గిన్నాయి ఈ లెక్కన దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గాలి. అయితే దీనికి పూర్తిగా విరుద్ధంగా మోడీ ధరలను పెంచుతున్నాడు ఈయన వూడిగామంతా కార్పెట్ సంస్థలకు కంపెనీకి చేస్తున్నాడు పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి షఫీ రజినీ మేడం.సాదిక్ అలీ. లింగం .మైబెల్లి ఏం రమేష్ శ్రామిమిక మహిళా కార్యదర్శి అనుసుజ యాదవ్ రైతు మహిళా కార్యదర్శి బుజ్జమ్మ తస్లీమ్ రాజమ్మ. శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏంఆర్ఎఫ్ కంపెనీలో కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలి: ఏఐటీయూసీ

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల కార్యదర్శి శంకరప్ప: ఎంఆర్ఎఫ్ కంపెనీలో కార్మిక సంఘానికి ఎన్నికలను వెంటనే నిర్వహించేందుకు కార్మిక




శాఖ అధికారులు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప అన్నారు. బుధవారం మండల కార్యదర్శి శంకరప్ప మాట్లాడుతూ ఏంఆర్ఎఫ్ కంపెనీలో గత నెలలోనే కార్మిక సంఘం పాలకుల గడువు ముగిసిందని ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించడం లేదని కంపెనీ యాజమాన్యం సైతం ఎన్నికల నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. కంపెనీ యాజమాన్యం నోటీస్ బోర్డు వెంటనే వేయాలని కార్మిక శాఖ అధికారులు ఎన్నికల ఏర్పాట్లు చేయాలని ఎఐటియూసి డిమాండ్ చేస్తుంది అన్నారు. కార్మికులకు అగ్రిమెంట్ త్వరగా చేయాల్సి వస్తుందని కంపెనీ యాజమాన్యం ఎన్నికల నిర్వహించకుండా అధికారులతో కలిపి కుట్ర చేస్తుందని విమర్శించారు. తక్షణ ఎంఆర్ఎఫ్ లో కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలన్నారు.

# స్మశానవాటికలో అక్రమ డంపింగ్ తొలగుంపుకు జేపసీగా ఏర్పడిన కాలనీల వాసులు

బోయిన్ పల్లి, ఏప్రిల్ 9 (సాక్ష్యం న్యూస్):
ఎన్నో ఏళ్ళ నుండి మచ్చ బొల్లారం స్మశానవాటికలో యదేచ్ఛగా అక్రమ డంపింగ్ ను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, దానికి స్థానిక అధికారులు సహకరించడం, ప్రశ్నించిన స్థానిక కాలనీల ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం విధితమే. ప్రజలు ఎదుర్కు%శీ%టున్న సమస్యను ప్రభుత్వ దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మచ్చ బొల్లారం ప్రజలకు సురక్షితమైన, వాతావరణాన్ని అందించాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే ఏకంగా 5 గంటల పాటు డంపింగ్ యార్డ్ చెత్తలోనే కూర్చుని ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించడం, సంబంధిత మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లడం, అసెంబ్లీలో ఈ సమస్యను ప్రస్తావించి, ముఖ్యమంత్రికి కూడా ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడంతో ప్రభుత్వం యంత్రాంగం కదలి సంబంధిత హైడ్రా కు



నిజానిజాలు తెలుసుకని సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో 08.04.2025 మంగళవారం హైడ్రా కమీషనర్ రంగనాథ్ మచ్చ బొల్లారం స్మశానవాటిక లోని డంపింగ్ యార్డు ను సందర్శించి అక్రమంగా డంపింగ్ యార్డులో నిర్మిస్తున్న కట్టడాలను నిలిపివేయాలని ఆదేశించడం జరిగింది. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చొరవ, తెగింపు కారణమని, ఎమ్మెల్యే ఇచ్చిన స్ఫూర్తి, ధైర్యంతోనే డంపింగ్ యార్డుకు వ్యతిరేఖంగా పోరాటం చేయగలిగామని బోయిన్ పల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి దమ్మున్న ఎమ్మెల్యే సహకారం ఎప్పటికీ ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ.. పూర్తిగా డంపింగ్ యార్డును హిందూ స్మశానవాటికలో నుండి తొలగించే వరకు తన పోరాటం ఆగదని, ప్రజల భాగస్వామ్యంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని , ప్రజలు తమ హక్కుల కోసం ఎవరికి భయపడకుండా ముందుకు వచ్చిన నాడే అక్రమ భూ దందాలు, ప్రభుత్వ స్థలాల కబ్జాలు, అంతమవుతాయని, అల్వాల్ సర్కిల్లో చాలా సమస్యలున్నాయని, ముఖ్యంగా ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవడం మనందరి ప్రధాన కర్తవ్యమని, ప్రతి పౌరుడు ముందుకు వచ్చి కబ్జాలకు వ్యతిరేఖంగా పోరాటం చేయాలని , ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని, ప్రభుత్వ భూములను, కాపాడుకునేందుకు అర్ధ రాత్రి సమయంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటానని , డంపింగ్ యార్డు విషయంలో ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు, బెదిరింపులకు బయటపడ వద్దని, ప్రజల కోసం తాను ఎంత దూరమైన వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు డోలి రమేష్, మహేష్ ప్రశాంత్ రెడ్డి , మచ్చ బొల్లారం జె.ఏ.సి సభ్యులు, కవిత, పుష్ప, సుధాకర్, వీరేందర్, లచ్చిరెడ్డి, రచప్ప, రహీమ్, వరదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
గురువారం రోజున భారతీయ జనతా పార్టీ నర్మెట్ట మండల కన్వీనర్ సోక్కం అనిల్ కుమార్ గారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిలుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా కరోనా సమయం నుండి ఇప్పటివరకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తుంది బిజెపి ప్రభుత్వం అని అన్నారు కానీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం మేమే ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి సంవత్సరము కేంద్రం ద్వారా 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తుంది నరేంద్ర మోడీ గారి ప్రభుత్వమని అన్నారు. గ్రామాల్లో ఏ అభివృద్ధి జరిగిన అవి కేంద్రం ఇచ్చిన 14%ష్ట 15% ఫ్రష్ట% ఫైనాన్స్, నిధుల ద్వారానే అని అన్నారు.10, 11, 12 తేదీల్లో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలని



కోరడం జరిగింది.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.
2028 వ సంవత్సర ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు నాయక్,బిజెపి కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి బైరగోని ఆంజనేయులు,బిజెపి మండల ఉపాధ్యక్షులు చెవుల రాజు, రాజబోయిన జహంగీర్, మండల కార్యదర్శి మెతుకు సిద్దులు, బీజేవైఎం మండల అధ్యక్షులు అవినాష్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కపిల్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కొంపెల్లి అశ్విని, గంగ%శీ% గాల్ రెడ్డి, వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు గోపాల చారి, పాతూరి నారాయణరెడ్డి, సుధాకర్, సురేష్, శివ, వెంకటేష్ ,శ్రీనివాస్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వైఖరి చూస్తుంటే.. చంపినోడే సంతాపం తెలిపినట్టుంది

-బీసీల పోరాటానికి కవిత మద్దతు అవసరం లేదు
-బీసీలకు అండగా ఉంటానని కవిత అనడం అంటే గొర్రెల మందకు తోడేళ్లు కాపలా ఉన్నట్టుంటుంది
-జాయ మల్లేష్ కురుమ

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వైఖరి చూస్తుంటే..చంపినోడే సంతాపం తెలిపినట్టుందని, బీసీలపై కవిత మొసలి కన్నీరును బీసీలు ఎప్పటికీ నమ్మరని, బీసీలకు అండగా ఉంటానని కవిత అనడం అంటే గొర్రెల మందకు తోడేళ్లు కాపలా ఉన్నట్టుంటుందని బీసీ సంక్షేమ సంఘం నేత కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీల పోరాటానికి కవిత మద్దతు అవసరం లేదన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో పూలే దంపతుల విగ్రహాలు ఎందుకు ఏర్పాటు చేయలేదో ముందు కవిత బీసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో కాదు..హైదరాబాద్ నడి ఒడ్డున పూలే స్మృతి వనాన్ని ఏర్పాటు చేసి అందులో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నట్లు మల్లేష్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా బీసీని నియమించాలన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే



బీసీని ముఖ్యమంత్రిని చేస్తానని కేసీఆర్ చేత కవిత ప్రకటింపజేయాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో బీసీలకు సమయం ఇవ్వని ఏకైక ముఖ్యమంత్రి కేసీఆరేనన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీలను అణిచివేయడానికి..వారి నోరు మూయించడానికే కవిత బీసీ రాగం ఎత్తుకుందన్నారు. అందుకే ఆమె చేసిన ధర్నాలలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ నేతలు ఎవరు పాల్గొనడం లేదన్నారు. బీసీ సమస్యలపై బీఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ నేతలు పోరాటం చేస్తే వారికి మద్దతుగా నిలబడతామన్నారు. ఢిల్లీలో జరిగిన బీసీల పోరుగర్జనపై కవిత కించపరుస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. బీసీల గురించి కవిత మొదటగా మాట్లాడాలంటే కుల గణనలో పాల్గొనని, బీసీ బిల్లుకు మద్దతు తెలుపని తన తండ్రి కేసీఆర్ ను మొదటగా కవిత నిలదీయాలన్నారు. హైదరాబాదులోని సచివాలయం దగ్గరలో రెండు ఎకరాలలో జ్యోతిబాపూలే స్మృతి వనం ఏర్పాటు చేసి పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఆవరణలో కేంద్ర ప్రభుత్వం పూలే దంపతుల విగ్రహాలను ప్రతిష్టింపజేయాలన్నారు. జాతీయ మరియు రాష్ట్ర ప్రాజెక్టులకు, ఎయిర్ పోర్టులు, నేషనల్ పార్కులకు మహాత్మా జ్యోతిబాపూలే పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు.

# గర్భిణీ గోవుని కిరాతకంగా చంపిన దుండగులు..

- ఇది పైశాచికత్వానికి ప్రతీక
- దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలి
- డా. మోహనకృష్ణ భార్గవ

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా కేంద్రంలోని శామీర్ పేట్ రోడ్ నందు గల రైతు అన్రెడ్డి పురుషోత్తం రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో గల పాడి గోవు, ఆరవ నెల గర్భంతో ఉన్నది.. ఈ గోవుపై బుధవారం రోజున అర్ధ రాత్రి గుర్తు తెలియని దుండగలు అత్యంత కిరాతకంగా గొడ్డలితో గోవు వెనుక - పృష్ఠ భాగంపై దాడి చేసి నరికి చంపారు. గోవు మరణంతో రైతు కుటుంబం కన్నీరు మున్నీరు అవుతున్నది.. ఆ గోవు తమ కుటుంబంలో భాగస్వామిగా పోషిస్తున్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ విషయం తెలిసిన వెంటనే బుధవారం తెల్లవారుజామున ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. శాలలో కట్టేసివున్న గోవు తాడు తెంచి, అక్కడే ఉన్న గొడ్డలితో గర్భంపై, వెనుక పృష్ఠ భాగంపై అతి కిరాతకంగా దాడి చేసిన దృశ్యాలు, రక్తపు దారలను చూసి కంటతడి పెట్టారు. హృదయ విదారక పరిస్థితుల్లో ఉన్న రైతు కుటుంబానికి భరోసా ఇచ్చారు. అత్యంత కిరాతకంగా, మానవత్వ విలువలు మంటగలిపే దుశ్చర్యకు పాల్పడిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేసారు. ఇటువంటి ఘటనలు.. మనుషుల్లో రాక్షస, పైశాచికత్వానికి గుర్తులని హిందువులు తల్లిగా, ముక్కోటి దేవతా స్వరూపంగా పూజించే గోవుని, అది కూడా నిండు గర్భిణినిపై దాడి, హింసాకాండ, ఒక మతానికి కాదు, యావత్ సమాజం ఖండించాలని, ఇది మానవత్వానికి చెందిన విషయమని అన్నారు. ఇటువంటి ఘటనలు మరల జరుగకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టాలని, ఏనిమల్ ఆక్ట్, కవ్ ఆక్ట్ ప్రకారం నింధుతులకు పడే శిక్ష ఇటువంటి క్రూర రాక్షసులకు గుణపాఠంగా మారాలని.. రైతు కుటుంబానికి సహకారం గోవులను అందించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, చిక్కుడు నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వార్షికోత్సవం

### - గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహణ

హైదరాబాద్(సాక్ష్యం):
అసిఫ్నగర్లోని దత్తాత్రేయ కాలనీలో ఉన్న ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు, ఇటీవల దత్తాత్రేయ కమ్యూనిటీ హాల్లో వార్షికోత్సవం మరియు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను అత్యంత హర్షాతిరేకాలతో నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు చురుకుగా పాల్గొన్నారు. చిన్నారుల ఉత్సాహభరిత ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ప్రతి ఒక్కరు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు మంచి అవకాశం కలిగింది. యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమం




ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లిదండ్రులు తమ పిల్లలు గ్రాడ్యుయేట్ అవుతుండటం చూసి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పాటలు, నృత్యాలు, నాటికలు, పద్యాలు సభలో ఉత్సాహాన్ని పెంచాయి. చిన్నారుల ఆత్మవిశ్వాసం, ప్రతిభ, కృషి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి శ్వేత గారు మాట్లాడుతూ %-% "విద్యార్థులు ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూ, విశ్వాసంతో ఎదుగుతారు. వారి విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం చాలా అవసరం. ఈ రోజున మా పిల్లల భవిష్యత్తు పటిష్టంగా ఉండేలా ప్రేరణ కలిగించాం," అని తెలిపారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేయడం జరిగింది. ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి కృషిని కొనియాడారు.

## డాక్టర్ సాయి మోహన్ ను సన్మానించిన రేగా

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 09,( సాక్ష్యం న్యూస్)
మణుగూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మార్తి సాయి మోహన్ యాదవ్(జనరల్ మెడిసిన్) ను



జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి , శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యులు గా నియమితులైన డాక్టర్ మార్తి సాయి మోహన్ యాదవ్ పేద ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ కుంట లక్ష్మణ్ ,నూకారపు రమేష్ ,ముత్యం బాబు ,వట్టం రాంబాబు, అడప అప్పారావు ,యాదగిరి గౌడ్ ,ఆవుల నర్సింహారావు ,ముద్దంగుల కృష్ణ ,అక్కి నరసింహారావు ,జావీద్ పాషా ,పాకాల రమాదేవి, మండల ,పట్టణ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ,పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 09, (సాక్ష్యం న్యూస్),
కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది వారి కుటుంబాలకు నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎస్పి రెహమాన్ తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బంది వారి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మనిషికి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవని అన్నారు.ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటిచూపును ఎప్పటికప్పుడు సరిగా కాపాడుకోగలిగితేనే మన దైనందిన కార్యక్రమాలను సరిగ్గా చేసుకోగలమని తెలిపారు.పోలీసు అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు.అనంతరం ఈ కార్యక్రమంలో సుమారుగా 300 మందికి పైగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్,డిస్టెన్స్ విజిబిలిటీ టెస్ట్) చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్, టు టౌన్ సీఐ రమేష్, త్రీ టౌన్ సీఐ శివప్రసాద్,జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి,ఆర్ఐలు సుధాకర్, కృష్ణారావు, నరసింహారావు, తదితరులు ,పాల్గొన్నారు.

## దాట్ల గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 9 దంతాలపల్లి ప్రతినిధి

దంతాలపల్లి మండలంలోని దాట్ల గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచంద్రునాయక్ సహకారంతో ఏఎంసి వైస్ చైర్మన్ తొర్రూర్ మరియు దంతాలపల్లి అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్ చేపట్టారు. ఇందులో భాగంగా కొండ వెంకన్న తండ్రి మల్లయ్య కి 33500/ రూపాయల మరియు పి.రమణ తండ్రి గురువయ్యకు 19000/ల రూపాయల చెక్కులను పంపిణీ చేసినారు.వారితో పాటు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాము. జిల్లా నాయకులు. గురుపాల్ రెడ్డి. లింగారెడ్డి. రాంరెడ్డి. కొమ్మినేని



సతీష్.కొమ్మినేని రవీందర్.పొన్నెటీ బాలాజీ. నియోజకవర్గ ఉపాధ్యక్షులు హరికృష్ణ.మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్.మండల నాయకులు. మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న. నవీన్ రెడ్డి. %ాని%.జానీపాష వెంకటనారాయణ గౌడ్. మాజీ ఎంపీటీసీ మధుకర్ రెడ్డి. దుండీ వెంకటేశ్వర్లు. పిసి మహాన్. వెలిశాల శంకర్. గ్రామ పార్టీల అధ్యక్షులు.గుండాల అయిలయ్య. ఆంజి. ఎల్లు శ్రీనివాస్ రెడ్డి. ఏరుకొండ యాకన్న. మహేందర్ రెడ్డి. పడిదాం లింగమూర్తి. దైద వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు గురుమూర్తి. రమేష్.స్వర్గం సతీష్. షరీఫ్.పోలేపంగు ఇద్దులు. మర్రి శీను.వెంకట్ నారాయణ. సంపేట అశోక్. రేసు మల్లయ్య. శ్రీధర్. వెంకన్న.యాకన్న.గణేష్. రవి మహేష్.గుండాల రమేష్.మిడతపల్లి ఉప్పలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి

### సిపిఐ, సిపిఎం నాయకుల డిమాండ్

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 09 తొర్రూరు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్, డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని సిపిఐ సిపిఎం పార్టీల నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు ,ఎండి యాకూబ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో సిపిఐ, సిపిఎం నాయకులు గాంధీ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు 41% తగ్గినా గాని భారతదేశంలో వంటగ్యాసు మరియు డీజిల్ ధరలను విపరీతంగా పెంచి పేద, మధ్య తరగతి ప్రజలను దోపిడీ చేస్తుందని వారు అన్నారు. దీపం పథకంలో మంజూరైన అట్టడుగు పేద వర్గాల మీద కూడా ఈ భారం పాడటమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న ఆరు సిలిండర్ల మీద కూడా దీని ప్రభావం తీవ్రంగా చూపిస్తుందని అన్నారు దేశంలో గ్యాస్ డీజిల్ ధరలను పెంచడంలో ఆంతర్యం ఏమిటో మోడీ



తెలపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇప్పటికైనా క్రూడ్ ఆయిల్ ధరలను బట్టి ఈ దేశంలో డిజిల్ ,పెట్రోలు, వంటగ్యాస ధరలను తగ్గించి పేద మధ్యతరగతి అట్టడుగు వర్గల ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో ఈ ధరల మీద ప్రజాస్వామ్య వాదుకులను కలుపుకొని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు ఓమా బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, ఘనపురం లక్ష్మన్ , సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, జమ్ముల శీను, ధరావత్ యాకన్న, కొత్త వెంకటరెడ్డి, కాంతం, యాదగిరి, పెరమళ్ళ మధుబాబు ఏఐటీయూసీ సూరబోయిన వీరన్న ముద్రబోయిన వెంకన్న బొల్లు వెంకన్న దూడయ్య నూకల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## యూపి సిఎం యోగితో కన్నప్ప బృందం భేటీ

### జూన్ 27న కన్నప్పను రిలీజ్ ప్రకటించిన మంచు

లక్నో,ఏప్రిల్9 :

మంచు విష్ణు తాను నటించిన కన్నప్ప కొత్త సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించారు. ఏప్రిల్ 25కు రావాల్సిన మూవీని వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి కొత్త రిలీజ్ డేట్ పై సస్పెన్స్ నెలకొంది. తాజాగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ను మంచు మోహన్ బాబు, విష్ణు, కొరియోగ్రాఫర్ ప్రభుదేవా వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం యోగికి శ్రీరాముడి ప్రతిమ బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా విష్ణు కన్నప్ప కొత్త రిలీజ్ డేట్ ను కూడా ప్రకటించారు. ఈ రిలీజ్ డేట్ పోస్టర్ ను సీఎం యోగి చేతుల మీదుగా ఆవిష్కరించారు. జూన్ 27న కన్నప్పను రిలీజ్ చేస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే ప్రమోషన్లు పెంచుతామన్నారు. దీంతో ఈ విషయం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఓ వైపు మంచు మనోజ్ జల్ పల్లిలోని ఇంటి వద్ద ధర్నా చేస్తున్నాడు. తన వస్తువులు అన్నీ విష్ణు ఎత్తుకెళ్లాడు అంటూ కేసు కూడా పెట్టాడు. ప్రెస్ మీట్ పెట్టి విష్ణుపై చాలా ఆరోపణలు చేస్తున్నాడు. అటు- మనోజ్ అంత రచ్చ చేస్తున్న -టైమ్ లోనే.. ఇటు- విష్ణు కన్నప్ప రిలీజ్ డేట్ ను ప్రకటించారు. కన్నప్ప సినిమాలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో పాటు- అక్షయ్ కుమార్, కాజల్ నటించడంతో భారీ హైప్ క్రియేట్ అయింది. ఇందులో కన్నప్ప పాత్రలో విష్ణు నటించారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ ఆకట్టు-కున్నాయి. ఏప్రిల్ 25కే రావాల్సిన సినిమాను.. వీఎఫ్ ఎక్స్ పనుల వల్ల వాయిదా వేసినట్టు- విష్ణు తెలిపారు.

# 15 నెలల్లో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి వీలైనంత ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలి

### మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ గణపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: రానున్న 15 నెలలలో దేవాదుల ప్రాజెక్టను పూర్తి చేసి వీలైనంత ఎక్కువ ఆయకట్టు కు సాగు నీరు అందించాలని, ఇందుకు నీటిపారుదల శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు సహకరించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు.జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి నీటి పారుదల శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ,దేవాదుల ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్ అని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 7 మండ లాలకు సాగునీరు అందించే ప్రాజెక్ట్.అందుకే దేవాదుల ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్య త లిస్ట్ లో చేర్చడం జరిగింది 15 నెలలలో పెండింగ్ పనుల న్నింటిని పూర్తి చేయాలి ఇందుకు కలెక్టర్, సీఈ నెలకు ఒకసారి సమీక్ష నిర్వహించాలి ప్రతీ కెనాల్ కు సంబందించిన డిస్ట్రిబ్యూటరీస్ పైన సమీక్ష నిర్వహించాలి సమస్యలను వెంటనే గుర్తించి వాటిని పరిష్కరించాలి అప్పుడే పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి అవకాశం ఉంటుంది.నియోజకవర్గ రైతులపక్షాన కలెక్టర్ ని, సీఈ ని ప్రత్యేకంగా కోరుతున్నా ను.రైతులు పంటలు ఎండి పోయి ఇబ్బందులు పడు తుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు నీటిపారుదల శాఖ అధికారు లు కనీస అవగాహన లేకుండా ఉంటున్నారు.కనీసం కాలువ లు ఎక్కడ ఉన్నాయో కూడా డీఈ, ఈఈ స్థాయి అధికారు లు ఉంటున్నారు.మల్లన్న గండి లిఫ్ట్ -1, లిఫ్ట్-2 పనులను జులైలోగ పూర్తి చేసి సాగు నీరు అందించాలి అశ్వరావు పల్లి ప్రధాన కుడి కాలువ పనులు నత్త నడకన నడుస్తున్నాయి.అశ్వరావుపల్లి ప్రధాన కుడి కాలువలో 20 ఎల్ ప్రధానమైంది.ఏజెన్సీ పనులు చేయడంలో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుంది. డిపార్ట్మెంట్ కు కాంట్రాక్టర్



బయపడాల... కాంట్రాక్టర్ కు డిపార్ట్మెంట్ బయపడాల అని ఆయన ప్రశ్నించారు.18 ఏళ్ళు గడుస్తున్నా ఇంకా పనులు పూర్తి కాకపోవడం ఏంటి....? డిసెంబర్ లోగ అశ్వరావుపల్లి కుడి కాలువ పనులు పూర్తి కావాలి.నేను నోటిస్ చేసిన సమస్యలు కూడా అధికారు లు, ఏజెన్సీలు నోటిస్ చేయక పోవడం సిగ్గు చేటు.ఆర్ఎస్ ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ సిసి లైనింగ్ పనులు వెంటనే ప్రారంభించా లి.అన్ని డిస్ట్రి బ్యూటరీస్ లలో మైనర్ కెనాల్స్ లలో జంగల్ క్లియరెన్స్ చేయాలి.కెనాల్ స్ట్రెంతనింగ్ చేయాలి, రెగ్యు లేటర్స్, షేటర్స్ ఏర్పాటు చేయాలి.ధర్మసాగర్ సౌత్ మెయిన్ కెనాల్ మరియు నక్కల తూము క్లియర్ చేయాలి.విటన్నంటిపై సీఈ క్రమం తప్పకుండా సమీక్ష చేయాలి.వీలైనంత ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించాలి.ఈ ప్రాంతం తీవ్రమైన కరువు ప్రాంతం దేవాదుల వచ్చిన తర్వాతే భూగర్భ జలాలు పెరిగాయి.

దేవాదులకు శంకుస్థాపన చేసింది నేనే కాబట్టి మళ్ళీ నేనే పూర్తి చేయాలని అనుకుంటు న్న అధికారులు అందరూ సహకరించాలి.ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) రోహిత్ సింగ్, నీటిపారుదల సీఈ, ఎస్సీఈలు, ఈఈలు, డీఈలు ఇతర నీటిపారుదల శాఖ అధికారులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల మనసు దోసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే కడియం, జిల్లా కలెక్టర్

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం విప్లవాత్మకమని, మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రం ఎస్సీ కాలనీలోని సన్న బియ్యం లబ్ధిదారు తాటికొండ యాదమ్మ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి , జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీమంతులు తినే సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని, వినూత్న ఆలోచనతో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేసి పేద ప్రజల మనసును దోచుకున్నారని వెల్లడించారు. సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి



పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందు తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం పేదవాడి ఆత్మగౌరవ పథక మని తెలిపారు. దేశ చరిత్ర లోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కొనియా డారు.ఏ రాష్ట్రంలో నూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని ప్రజలంతా, ఈ సన్నబియాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ప్రభుత్వం సన్నరకం వరి ధాన్యం ఎక్కువగా సాగయ్యేలా ప్రోత్సహిస్తుందని, రైతులు ఈ సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని అన్నారు. సన్నరకం పండించిన వారికి క్వింటా లుకు 500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుంద న్నారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం వల్లనే ఎమ్మెల్యే కడియం శ్రీహరి , జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తమ ఇంట్లో భోజనం చేసే అవకాశం లభించిందని సన్న బియ్యం లబ్ధిదారు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పేద ప్రజల పట్ల ఉన్న ప్రేమ వల్లనే సాధ్యమైందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలసీ రూపకల్పనలో నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలి

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లాలోతారా ప్రభుత్వ కళాశాల






సంగారెడ్డిలో సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సెమినార్లో భాగంగా మొదటి రోజు ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నైతిక విలువల పాత్ర ప్రధానమైనదని సెమినార్ లో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసెస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యశ్వంత్ రావ్ ఓపెన్ యూనివర్సిటీ మహారాష్ట్ర ఫార్మర్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వాయు వాయునందన్ మాట్లాడుతూ పాలనా విధాన రూపకల్పనలు నైతిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే విధాన రూపకల్పన మరియు వాటి అమలు తీరు మధ్య అంతరము తగ్గి అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని తెలిపినారు. ప్రధానంగా విధాన రూపకల్పన రాజకీయ పాలన వ్యవస్థ పై ఆధారపడి ఉంటుందని ఇది అవినీతికి ఓటు బ్యాంకుకు అవకాశం లేకుండా వాస్తవ అభివృద్ధిని ప్రోత్సహించే విధంగా ఉండాలని తెలిపినారు.

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన సీసీఈ అకాడమీ గైడెన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ బాల భాస్కర్ మాట్లాడుతూ సమాజ కార్యక్రమాల గురించి అర్థం చేసుకున్నప్పుడే వాటికి సంబంధించిన విధాన రూపకల్పన సాధ్యమవుతుందని విధాన రూపకల్పనలో సామాజిక శాస్త్రాలన్నింటికీ ప్రాధాన్యత ఉందని వాటితో పాటు సాంకేతికతకు కూడా అవకాశం కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపినారు.

మరియొక గౌరవ అతిథి ప్రొఫెసర్ పవిత్ర మాట్లాడుతూ సామాజిక శాస్త్రాలు సమాజంలోని మానవ సంబంధాల గురించి అధ్యయనం చేస్తాయని, ఈ మానవ సంబంధాల సంక్షేమాన్ని పెంపొందించే విధంగా పబ్లిక్ పాలసీ ఉండాలని, పబ్లిక్ పాలసీ రూపకల్పనలో రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజా సంక్షేమాన్ని పెంపొందించే విధంగా విధాన నిర్ణయాలు వాటి అమలు తీరు ఉండాలని తెలిపినారు. పబ్లిక్ పాలసీ ప్రాధాన్యత ప్రధానంగా 1950 తర్వాత పెరుగుతూ వస్తున్నదని మారుతున్న కాలాలకు అనుగుణంగా విధాన రూపకల్పనలతో పాటు వాటి అమలు తీరు ఉన్నప్పుడే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపినారు. నేడు అనేక దేశాలలో విధాన నిర్ణయాలకు వాటి అమలు తీర్పు మధ్య సమన్వయం లేకపోవడం వల్ల వాటి ఫలితాలు సక్రమంగా ఉండటం లేదని వీటి మధ్య అంతరం వల్ల దాని ప్రభావము ప్రజా సంక్షేమము మరియు సమాజంపై పడి ఆర్థిక అభివృద్ధి పైన పడే అవకాశం ఉంది అని తెలిపినారు . ప్రజా సంక్షేమానికి తోడ్పడే పబ్లిక్ పాలసీ ఉన్నప్పుడే ఆ దేశంలో ఆర్థిక అభివృద్ధి త్వరితంగా జరగడానికి అవకాశం ఉందని తెలిపినారు.

ఈ కార్యక్రమానికి కీనోట్ స్పీకర్ గా వ్యవహరించిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జాతీయ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ నజీవుల మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలన్నీ పబ్లిక్ పాలసీపై దృష్టిని కేంద్రీకరిస్తున్నాయని ,పబ్లిక్ పాలసీలో మీడియా మరియు టెక్నాలజీ ప్రభావాలు అధికంగా ఉండటం వల్ల కొంత అమలుతీరులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిపైన విద్యార్థికులుగా మనమందరము చర్చించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జాతీయ సెమినార్ కన్వీనర్ డాక్టర్ మల్లిక, డైరెక్టర్ డాక్టర్ జగదీశ్వర్, కో కన్వీనర్ డాక్టర్ జోష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సిహెచ్ అనురాధ, కళాశాల అధ్యాపక బృందము, రాష్ట్రము మరియు ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఈ జాతీయ సెమినార్ లో పాల్గొన్న అధ్యాపకులు మరియు పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో లాక్రోస్ క్రీడకు ప్రాముఖ్యత

### - రాష్ట్ర ఒలంపిక్ సంఘం అధ్యక్షులు ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపి జితేందర్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రతినిధి, సాక్ష్యం ఏప్రిల్ 9: తెలంగాణలో లాక్రోస్ క్రీడను అభివృద్ధిపరుస్తామని రాష్ట్ర ఒలంపిక్ సంఘం అధ్యక్షులు ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏ.పి .జితేందర్ రెడ్డి తెలిపారు.వచ్చే 2028లో లాస్ ఏంజిల్స్ లో నిర్వహిస్తున్న ఒలంపిక్స్ క్రీడలలో లాక్రోస్ గేమ్



ను కొత్తగా చేర్చుతున్నారని ఆయన చెప్పారు. బుదవారం నాడు మహబూబునగర్ లోని జితేందర్ రెడ్డి నివాసంలో లాక్రోస్ క్రీడాకారులు రాష్ట్ర సంఘం ప్రతినిధులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా జితేందర్ రెడ్డిని క్రీడాకారులు సన్మానించి గౌరవించారు.రాష్టంలో క్రీడల అభివృద్ధి ఈ బడ్జెట్ లో ఎన్నడూ లేని విధంగా 465 కోట్లు కేటాయిచినట్లు ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి తెలిపారు. ఈ బడ్జెట్ తో రాష్ట్రంలోని మరుగున పడిన క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తామన్నారు.యువత మదక ద్రవ్యాలవైపు మరలకుండా ఏదో ఓ క్రీడలో పాలుపంచు కోవాలని సూచించారు. లాక్రోస్ క్రీడను రాష్ట్రంలో అభివృద్ధి పరిచి గుర్థింపును తీసుకొస్తామని తెలిపారు.రాష్ట్ర లాక్రోస్ సంఘం రాష్ట్ర ఒలంపిక్ సంఘంలో గుర్తిపు పొందాలని జిథేందర్ రెడ్డి సూచించారు. గచ్చిబౌలి స్టేడియంలో లాక్రోస్ ఆట ప్రాక్టీస్ కోసం మైదానాన్ని ఇస్తామని హామీ ఇచ్చారు. లాక్రోస్ క్రీడ అభివృద్ధి చెందిన అమెరికా...కెనడా లాంటి దేశాల్లో ముఖ్య క్రీడగా ఉందని ఇండియాలో ఇప్పుడిప్పుడే ప్రాచూర్యంలోకి వస్తుందని లాక్రోస్ ఇండియా టీం కెప్టెన్ అనుదీప్ రెడ్డి చెప్పారు.త్వరలోనే ఆగ్రాలో లాక్రోస్ క్రీడ నేషనల్స్ ను నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ క్రీడ పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యకారమంలో తెలంగాణ లాక్రోస్ అకాడమీ అధ్యక్షులు భానుచందర్ ప్రధాన కార్యదర్శి శేఖర్.. కోచ్... క్రీడకారులు పాల్గొన్నారు.

# రైతుల పంటల మద్దతు ధర రుణ విముక్తి చట్టంకై ఐక్య ఉద్యమాల ఉధృతం

### రైతులకు ఉచిత ఉపకరణాలు ఇచ్చి ఉత్పత్తి ఖర్చులు తగ్గించాలి మే 20న దేశవ్యాప్త గ్రామీణ సమ్మె ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

రైతుల పంటల మద్దతు ధర రుణ విముక్తి చట్టంకై రాజకీయాలకతీతంగా ఐక్య ఉద్యమాలను ఢిల్లీ సరిహద్దు ఉద్యమ తరహాలో అన్ని రాష్ట్రాల్లో ఉధృతం చేయాలని ఏఐకేఎఫ్, జెకెఎస్ ఉమ్మడి జాతీయ సమావేశాల్లో నిర్ణయించినట్లు ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), జమ్మూరి కిసాన్ సభ (జేకేఎస్) ఉమ్మడి జాతీయ సమావేశాలు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ పట్టణంలో గత రెండు రోజులపాటు జరిగాయి. ఈ సందర్భంగా కొలనూరు ప్రాంతంలో ఏర్పాటు చేసిన రైతు ఉద్యమ ముఖ్య కార్యకర్తల సభలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ పాలకుల పెట్టుబడుదారుల కార్పోరేట్ శక్తుల దోపిడి విధానాల మూలంగా పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండించిన పంటలకు కనీస మద్దతు ధర రాక దేశానికి అన్నం పెట్టే రైతన్నలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

నూటికి 70 శాతం వ్యవసాయ ఆధారిత దేశంగా ఉన్న పాలకవర్గాలు మాత్రం దేశీయ వ్యవసాయానికి రైతాంగానికి కనీస ప్రాధాన్యత ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. పైగా రైతు వ్యతిరేక చట్టాలను రూపొందించి రైతులని దివాలా తీయించి వ్యవసాయాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నదని ఈ క్రమంలో మార్కెట్ వ్యవస్థను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు నూతన మార్కెటింగ్ విధానాన్ని రూపొందించారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల



వ్యవసాయం లాభసాటిగా మారాలంటే ఉత్పత్తి ఖర్చులు తగ్గించి ఉచిత ఉపకరణాల అందించి పంటలకు కనీస మద్దతు ధర రుణ విముక్తి చట్టాలను చేపట్టే విధంగా పాలకుల బుద్ధి మారాలని అందుకోసం చారిత్రాత్మక ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన రైతాంగ ఉద్యమం స్ఫూర్తితో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో రాజకీయాలకి అతీతంగా రైతాంగాన్ని ఉద్యమాల్లోకి తీసుకురావాలని ఆ దిశలో ఏఐకేఎఫ్, జెకెఎస్ జాతీయ సమావేశాలు నిర్ణయం తీసుకున్నదని రాబోయే రోజుల్లో ఏకీకృతంగా ముందుకు సాగుతూ దేశవ్యాప్తంగా రైతాంగాన్ని నిర్మాణాత్మక పోరాటాల వైపు మళ్లించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతు వ్యతిరేక చట్టాలను విధానాలను అణిచివేత పద్ధతులను మానుకొని రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ క్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త గ్రామీణ సమ్మె బందు పిలుపును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు వరికుప్పల వెంకన్న తుకారాం నాయక్ లతో పాటు 15 రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు.

## వడగళ్ల వాన బీభత్సంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### ఎన్ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 09(సాక్ష్యం న్యూస్)



గాలి దుమారం, వడగళ్ల వాన వల్ల మరో కొన్నిరోజుల్లో పంట చేతికి వస్తుందని ఆశించిన అన్నదాతలకు తీరని నష్టాన్ని కలిగించిన వడగళ్ల వాన బీభత్సం బాధాకర విషయమని, అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, పంట నష్టాన్ని అంచనావేసి వెంటనే సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్లకు నివేదికలను పంపించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. పలు జిల్లాలో రైతులు అనేక పంటలు నష్టపోగా, ఇళ్లపైకప్పులు ఎగిరిపోయి, విద్యుత్ స్తంభాలు విరిగిపోయి, లైన్ లు తెగిపోయి పలు గ్రామాలు అంధకారంతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇట్టి నష్ట నివారణకై అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని పలు జిల్లాల కలెక్టర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఇట్టి విషయంలో ప్రత్యేక రిపోర్టు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దేవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, తాడ్వాయి మండల అధ్యక్షులు ఆలం శ్రీను, గోవిందరావుపేట మండల అధ్యక్షులు కొండి రమేష్, మండల ఇన్చార్జి వంగరి ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి యలగందుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సామన్యుడితో కలిసి మెలగడమే ప్రజాప్రభుత్వం ధ్యేయం: పాయం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 09 , (సాక్ష్యం న్యూస్)

సామాన్యుడుతో కలిసి మెలగడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మణుగూరు మండల పరిధిలోని పగిడేరు గ్రామంలో సన్న బియ్యం



లబ్ధిదారుడు కుంజా ఎర్రయ్య ఇంటిలో మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం,గృహజ్యోతి 200 యూనిట్లు, గ్యాస్ సబ్సిడీ,ఇందిరమ్మ ఇండ్లు సన్నబియ్యంలాంటి మహోన్నత సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం కొలువుదీరిన అతితక్కువకాలంలోనే అద్భుతరీతిలో ప్రజాభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజాధారణ పొందుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజాప్రభుత్వం చేస్తున్న కృషిపట్ల లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ ,మండల అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ సంఘాల ప్రతినిధులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు,అభిమానులు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు, తదితరులు ,పాల్గొన్నారు.

## గామ్ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ చీకటి మహేష్ గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 సాక్ష్యం న్యూస్


భారతీయ జనతా పార్టీ విస్తృతస్థాయి సమావేశం మరిపెడ మండల కేంద్రంలో మరిపెడ టౌన్ అధ్యక్షులు భూక్య మంగమ్మ లింగం నాయక్



అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ చీకటి మహేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ45వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామంలో ఉన్న బిజెపి సీనియర్ నాయకులను వేరే గ్రామాలకు పంపి గ్రామంలో ఉన్న పలు సమస్యలపై అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేయాలి .అంబేద్కర్ ఉత్సవాలను కూడా ప్రతి గ్రామంలో పోలింగ్ బుత్ ఘనంగా నిర్వహించాలి.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ సింగారపు సతీష్,మరిపెడ మండల మాజీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్, ఓ బి సి మోర్చా నియోజకవర్గ కన్వీనర్ ఆకుల హరికృష్ణ గౌడ్, గంగదర్, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, వెంకన్నా , లక్షాధికారి, మారబోయి నాగరాజు, మధు తతలు పాల్గొన్నారు.

## రెవెన్యూ పెంచాలి.. జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్

హైదరాబాద్, ఏప్రిల్ 9, సాక్ష్యం : రెవెన్యూ పెంచాలని జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ అన్నారు. జలమండలి అధికారులతో బుధవారం ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలోఆయన రెవెన్యూ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ... రెవెన్యూ పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు అధిక




బకాయిఉన్న కనెక్షన్లను గుర్తించి ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రతినెల బోర్డుకు మరింత ఆదాయం సమకూరనుందన్నారు. అలాగే వాణిజ్య కనెక్షన్ల బకాయిల పైన దృష్టి సారించాలని, దీర్ఘ కాలంగా బిల్లులు చెల్లించని వాణిజ్య కనెక్షన్ల నుంచి బకాయిలు వసూలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జలమండలి ఈఎన్సి- ఆపరేషన్ డైరెక్టర్ -2 వివిఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్ -1 అమరేందర్ రెడ్డి, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల చిరకాల వాంఛ పూర్తి కానుంది

### – మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన అడహక్ కమిటీ

మహబూబ్ నగర్ ప్రతినిధి, సాక్ష్యం ఏప్రిల్ 9 :

మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్ట్ లు ప్రెస్ క్లబ్ ఎన్నికలకు అడహక్ కమిటీ తేదీలు ప్రకటించింది . బుదవారం ప్రెస్ క్లబ్ లో సమావేశమైన కమిటీ సభ్యులు ఎన్నికల విధి విధానాలు ఎన్నికల తేదీలు ప్రకటించారు. ఈ సమావేశంలో కమిటి సబ్యులు సమిష్టిగా నిర్ణయించిన ప్రకారం సభ్యత్వాలు ఈనెల 20వ తేదీ వరకు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ నెల 22 వ తేదీన సభ్యత్వాలు స్క్రూటీని పూర్తి చేసి తుది ఓటర్ల జాబితా ఫైనల్ చేస్తామన్నారు. ఇక ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా నామినేషన్ ల కోసం ఈ నెల 25,26 తేదీలు.. 27న నామినేషన్ ల స్క్రూటీని, విత్డ్రాల్స్ పూర్తి చేసి ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు పేర్లు ప్రకటిస్తామన్నారు. మే 4వ తేదీన ఎన్నికల పోలింగ్ ఉదయం 10 గంటల నుంచి నుండి ప్రారంభమై రెండు గంటలకు ముగుస్తుంది. అన్నారు. రెండు గంటల లంచ్ విరామం తర్వాత సాయంత్రం 4:00 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత గెలిచిన అభ్యర్థుల పేర్లు డిక్లరేషన్.. నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం ఉంటుంది.. ఎలక్షన్ అధికారిగా సీనియర్ న్యాయవాది బెక్కం జనార్దన్ గారిని సంప్రదించగా వారు అంగీకరించడంతో వారి నేతృత్వంలో ఎన్నికలు జరుగుతాయని తెలియజేశారు. సభ్యత్వాల స్క్రూటీని సీనియర్ పాత్రికేయ మిత్రులను 5 మందికి బాధ్యతలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రెస్ క్లబ్ ఎన్నికలో పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు జర్నలిస్ట్ గా పది సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలని నియమం విధించారు. మొదటిసారి తీసుకున్న అక్రిడేషన్ జిరాక్స్ ప్రతిని నెంబర్ కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి జరిగే ఎన్నికల్లో ఈ క్రింది పోస్ట్ లు ఉంటాయన్నారు. 1) అధ్యక్షుడు 2) జనరల్ సెక్రెటరీ 3) కోశాధికారి. 4) ముగ్గురు వైస్ ప్రెసిడెంట్లు 5) ముగ్గురు జాయింట్ సెక్రెటరీలు 6 ) ఆరుగురు ఈ.సి మెంబర్లు. అయితే ప్రధాన పోస్టుల లో నిలబడే అభ్యర్థులు అధ్యక్షుడు, జనరల్ సెక్రెటరీ , ట్రెజరర్ లు నాన్ రిఫాండబుల్ డిపాజిట్ 2,000 రూపాయలు నామినేషన్ తో పాటు డిపాజిట్ చేయాలని తెలిపారు. అట్లాగే వైస్ ప్రెసిడెంట్లు జాయింట్ సెక్రెటరీలు 1,500 రూపాయలు నామినేషన్ తో పాటు డిపాజిట్ చేయాలని తెలిపారు. ఈసీ మెంబర్లు వెయ్యి రూపాయలు నామినేషన్ తో పాటు డిపాజిట్ చేయాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో నిలబడే అభ్యర్థికి ఒకరు ప్రపోజల్ ఉండాలని తెలిపారు. అయితే ఒకే పోస్ట్ కు ఇద్దరిద్దరు అభ్యర్థులకు ఒకే ప్రపోజర్ ఉండరాదని తెలిపారు. అలా చేసినట్లయితే ఆయన నామినేషన్ తిరస్కరించబడుతుందని తెలిపారు. ఒకే ప్రపోజర్ వివిధ పోస్టుల వ్యక్తులకు చేయవచ్చు కానీ.. సేమ్ పోస్టుకు చేరాదని నిబంధనలు పెట్టారు. ఓటింగ్ బ్యాలెట్ పేపర్ ద్వారా జరుగుతుందని బ్యాలెట్లో అభ్యర్థుల పేర్లు ముదిరించబడతాయని వారి పేరుకి ఎదురుగా ఉండే కాలంలో టిక్ చేయడం ద్వారా ఓటు స్వీకరించబడుతుందన్నారు. ప్రతి ఒక్కరు 15 మందిని ఎన్నుకోవాల్సి ఉంటుందని.. ఆ మేరకే టిక్ లు చేయాలి అని సూచించారు. అంతకన్నా ఎక్కువ టిక్ మార్కులు చేస్తే ఆ ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన కార్యవర్గం రెండు సంవత్సరాలు మాత్రమే ఉంటుందని తదుపరి నూతన కమిటీ ఏర్పడుతుందని తెలిపారు.

## బిజెపి మత రాజకీయాలను అడ్డుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### రాజ్యాంగ పరిరక్షణ కోఆర్డినేటర్ ధనలక్ష్మి

నారాయణఖేడ్ ఏప్రిల్ 9( సాక్ష్యం న్యూస్)





కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మత రాజకీయాలు లో అడ్డుకోవడానికి మారుమూల గ్రామాల నుండి ప్రజలను చైతన్యవంతం చేయడానికి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను చేపడుతున్నట్లు నారాయణఖేడ్ జయరాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ జూలూరి ధనలక్ష్మి తెలిపారు బుధవారం నాడు నారాయణఖేడ్ నియోజకవర్గం కలహేరు మండలం బిబిపేట్ ఫతేపూర్ గ్రామాల్లో పాదయాత్రనుదేశించి ఆమె మాట్లాడారు. భారతదేశ భిన్నత్వంలో ఏకత్వంగా కాపాడడానికి రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపరంగా ఉంటూ అందరికీ సమాన హక్కులు కల్పించాలని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు బూరులో పోచయ్య మాజీ ఎంపీపీ మల్లేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండు విటల్ బందారి సాయిలు గుండు సురేష్ జి దేవదాస్ మల్డొడ్డి తుకారాం దేవ్ రెడ్డి సంతోష్ రెడ్డి, కృష్ణ గౌడ్ సాయి గుండా రమేష్ రాధాకృష్ణ రఘుపతి రెడ్డి లింగారెడ్డిలు శంకర్ అలిగే సాయిలు సత్య గౌడ్ పోచయ్య హుస్సేన్ నారాయణ, లతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు కార్యకర్తలు శ్రేలు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన రాష్ట్ర కోఆర్డినేటర్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర కోఆర్డినేటర్ జె. ధనలక్ష్మి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం బీబీపేట్ ఫతేపూర్ గ్రామ ప్రధాన కోడలు రాజ్యాంగ పీఠికలో గల ప్రతిజ్ఞ చేయించారు

## మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగుపై - అవగాహన కార్యక్రమం

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి ఏప్రిల్.09 సాక్ష్యం న్యూస్

మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు అవగాహనలో భాగంగా బుధవారం కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, తొర్రూరు, డోర్నకల్, తదితర మండలాల్లో మల్బరీ సాగు పై పట్టు పరిశ్రమ శాఖ ఉప సంచాలకులు ముత్యాల రావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన వన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటల కు ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న






మల్బరీ సాగు చేయాలని రైతులందరితో అన్నారు. మల్బరీ సాగు చేస్తూ రైతులకు 2 ఎకరాలకు 3 లక్షలు రూపాయల నికర ఆదాయం పొందుతున్నారన్నారు. మల్బరీ సాగు కు మొక్కల పై, పట్టు పురుగుల పెంపకం షెడ్ నిర్మాణం కు, స్టాండులు, మెటీరియల్ మొదలైన వాటికి 4 లక్షల వరకు రాయితీ ప్రభుత్వం కల్పిస్తుంది అని తెలిపినారు. మొక్క నాటిన నుండి పట్టు గూళ్ళు మార్కెటింగ్ వరకు రైతు లు పాటించవలసిన పలు మేలైన యాజమాన్య పద్ధతులు ను రైతులకు తెలిపినారు. రైతులు బోర్లు, బావులు క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, ఆకు కూరలు, పుదీనా,పూలు, సుగంధ ద్రవ్యాలు, మల్బరీ, మునగ, వెదురు, ఔషద పంటలు, తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయాన్ని పొందాలని తెలిపినారు. ఈ సందర్భంగా మల్బరీ విజయ గాథల కరపత్రాలను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న, ఖమ్మం , మహబూబాద్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారులు సురేష్, బి.వెంకన్న, రాజయ్య . పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ఆధ్వర్యం లో ఘనముగా రాజ్ గడ్ గోర్ ధాం లో భోగ్ బండార్ కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్0 9 సాక్ష్యం న్యూస్

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల, అనేపురం రెవెన్యూ గ్రామ పంచాయతీ వెంకట్ తండా పంచాయతీ లో భావ సంగ్ మహారాజ్ మాకుల క్షేత్ర నూతన ఆలయం లో మ్యారామ యాడీ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా భోగ్ భండార్ ధప్కార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భముగా జాతి పెద్దలు సప్త భవాని మాతలు అయిన జగజ్జనని మ్యారామ యాడీ, తొల్జా యాడీ, క్యాంకాళి యాడీ, సీతలా యాడీ, హింగ్లాజ్ యాడీ లకు అలాగే ఆరు గురు ప్రపంచ బంజారాల గురువు లు అయిన రాజా భోజ్, దేమా గురు, గయరియ బాపు, హాథీ రామ్ మహారాజ్, సేవలాల్ మహారాజ్, రామ రావు మహారాజ్ మరియు సద్గురువు భావ సంగ్ మహారాజ్ కి పూల దండలు వేసి పూజించడం జరిగింది.ధప్కార్ భావ సంగ్ మహారాజ్ మాకుల క్షేత్ర మ్యారామ యాడీ ఆలయ గోర్ పూజారి సీతారాం నాయక్ చేతుల మీదుగా చేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐ .ఆర్. టి. ఎస్.అధికారి భూక్యా కస్నా నాయక్ విశిష్ట అతిథి గా లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ రాజ్ కుమార్ ,గౌరవ అతిథిగా గోర్ సభ జాతీయ అధ్యక్షులు జై సింగ్ నాయక్ గారు, గౌరవ అతిథిగా పాలిటెక్నిక్ కాలేజ్ లెక్చరర్ భావసింగ్ నాయక్ , గోర్ సభ రాష్ట్ర అధ్యక్షులు మంగీలాల్ నాయక్,లంబాడీ జిల్లా నాయకులు సుధాకర్ నాయక్, డోర్నకల్ నియోజక వర్గ సేవాలాల్ సేన నియోజక వర్గ ఇన్చార్జి నరేష్ నాయక్,గోర్ మాటి మహబూబాబాద్ నియోజక వర్గ నాయకులు బిట్టు నాయక్ , ,నియోజక వర్గ విద్యార్థి విభాగా సమన్వయ కర్త నితిన్ నాయక్ తండా పెద్దలు మంగ్తా





లంబాడీల ఐక్య వేదిక మండల సమన్వయ కర్త గుగులోత్ దేవేంద్ర నాయక్, మండల ఇన్చార్జి దేవేంద్ర నాయక్, లంబాడీల ఐక్య వేదిక జిల్లా విద్యార్థి విభాగ సమన్వయ కర్త బాసు నాయక్ నాయక్ , లింగ నాయక్ , భగ్యా నాయక్ , అర్జున్ పూజారి , పాప పూజారి , నెహ్రూ నాయక్ బోడ్, అడ్వకేట్ భూక్యా హరి నాయక్ లు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాలతో ఆర్థిక ప్రగతిలో మహిళల ముందంజ

### ప్రభుత్వ విప్..డాక్టర్ రామచంద్రనాయక్

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 09 దంతాలపల్లి ప్రతినిధి

స్థానిక మండల కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్ లో ఏఎంసి వైస్ చైర్మన్ బట్టు నాయక్ అధ్యక్షతనలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ మరియు వడ్డీ లేని రుణాల చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ చేతులమీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేయడం జరిగింది. అనంతరం స్వయంకృషి మండల



సమైక్య దంతాలపల్లి వారికి వడ్డీ లేని రుణాల(విఎల్ఆర్) చెక్కును మండలంలోని డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో సుమారు 8 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని ఇందులో దంతాలపల్లి మండలం 1,54,78,444 ల రూపాయలతో రెండో స్థానంలో నిలిచిందని అన్నారు.అత్యధిక వడ్డీ లేని రుణాలు తీసుకున్నవారిలో రెండవస్థానంలో నిలవగా, బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకోవడంలో మహబూబాబాద్ జిల్లాలోనే దంతాలపల్లి మండలం మొదటి స్థానాన్ని చేజిక్కించుకోవడంతో పాటు రుణాల రికవరీ చేయడంలో కూడా మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఈ విధంగా మహిళలంతా చైతన్యవంతులై వారి ఆర్థిక పురోగతిని సాధించడంలో ముందజలో ఉన్నారని అన్నారు.అనంతరం స్వయంకృషి మండల సమైక్య దంతాలపల్లి వారు మండల సమైక్యకు సొంత భవనం కావాలని కోరడం జరిగింది దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినారు. ఈ కార్యక్రమములో స్థానిక మండల తాసిల్దార్ కె.చంద్ర రాజేశ్వరరావు, అప్సర్ పాషా స్వయంకృషి మండల సమైక్య అధ్యక్షురాలు అంకం లావణ్య సతీష్, వెలుగు ఐబి శ్రీనివాస్, మండల సీసీలు, మండల వివోఏ లు చైర్మన్ సంపెట రాము గౌడ్, జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి, లింగారెడ్డి, కొమ్మినేని సతీష్, సంపేట సురేష్ గౌడ్, పొన్నొటి బాలాజీ, హరికృష్ణ,మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న, నవీన్ రెడ్డి, దుండి వెంకటేశ్వర్లు, నవీన్ రెడ్డి, జానీ పాషా, వెంకటనారాయణ గౌడ్, మధుకర్ రెడ్డి, దుండి వెంకటేశ్వర్లు, వెలిశాల శంకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లు శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో జిల్లాను ముందంజలో ఉంచాలి


### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి


మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్.09 సాక్ష్యం న్యూస్

మహబూబాబాద్, జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ( ఎం ఎల్ హెచ్ పి ఎస్) తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్( ఏ ఏ ఎం) సెంటర్లో జరుగుతున్న ఆరోగ్య సేవలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీల నమోదు 12 వారంలో చేయాలని, గర్భిణీ స్త్రీలను మొదటి రెండు చెకప్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిచే, మూడు నాలుగు చెకప్ లు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పంపించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ అన్ని కూడా సర్వీస్



చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆయుష్మాన్ ఆరోగ్యం మంది సెంటర్ లో జరిగే సేవలు అన్ని ముందంజలో ఉంచాలని, పుట్టిన దగ్గరి నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ కూడా టీకాలు అందరికీ పడేలా చూడాలని, 30 సంవత్సరాల పైబడిన వారందరికీ బీపీ, షుగర్, క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు చేయించుకోనేలాగా ప్రజలలో అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరికి ఆ బా కార్డ్ అకౌంట్ క్రియేట్ చేయాలని, జిల్లాను ముందంజలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం, డిపిఎం నీలోహన, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె వి రాజు, గీత, డిడియం సౌమిత్,రాజ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.






# మేని మెరుపు కోసం...

చర్మం మృదువుగా మంచి ఛాయతో మెరవాలని రకరకాల క్రీమ్‌లు, లోషన్లు వాడుతూ ఉంటారు. వీటిలోని రసాయనాల వల్ల చర్మానికి హాని కలుగవచ్చు. అరోగ్యవంతమైన చర్మంతో ముఖం కళకళలాడాలంటే... నిపుణులు సూచిస్తున్న ఈ జాగ్రత్తలు పాటించవచ్చు. కొంతమంది ముఖానికి వేసుకున్న మేకప్‌ను తొలగించకుండా అలాగే నిద్రిస్తుంటారు. దీనివల్ల చర్మం పొడారిపోయి నిర్జీవంగా కనిపిస్తుంది. పడుకొనేముందు మేకప్ అంతటినీ టిష్యూ పేపర్ లేదా పలుచని గుడ్డతో మెల్లగా తుడిచేయాలి. చల్లని నీళ్లు చిలకరించుకుంటూ ముఖాన్ని కడుక్కోవాలి. అప్పుడే చర్మ రంధ్రాలు శుభ్రమై తేమతో నిండుతాయి. ముఖం సహజంగా కాంతులీనుతుంది.ముఖం జిడ్డుగా ఉందని వేడి నీళ్లతో కడగడంవల్ల చర్మంపై సహజ నూనె ఉత్పత్తి తగ్గిపోతుంది. తేమ నిలవక చర్మం ఎండినట్లయి కళావిహీనంగా మారుతుంది. ముఖాన్ని ఎప్పుడూ గోరువెచ్చని లేదా చల్లని నీళ్లతో మాత్రమే కడుక్కోవాలి.ముఖాన్ని గట్టిగా రుద్దుతూ కడగకూడదు. అలా చేస్తే చర్మం మీద ముడుతలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ముఖం మీద నీళ్లు చల్లుకుంటూ సున్నితంగా శుభ్రం చేసుకోవాలి. ముఖాన్ని మెత్తని తువాలుతో అద్దుతూ మెల్లగా తుడుచుకోవాలి.మొటిమలు వచ్చినప్పుడు వాటిని గిల్లడం, ఒత్తడం చేయకూడదు. ముఖాన్ని సున్నిపిండితో శుభ్రం చేసుకోవాలి. తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తినాలి. తరచూ మంచినీరు తాగాలి. అయినా మొటిమల తీవ్రత తగ్గకపోతే వైద్యుని సూచన ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలి.బయటికి వెళ్లే ముందు ముఖానికి సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. దీనివల్ల సూర్యుని నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మానికి రక్షణ లభిస్తుంది. చర్మం నల్లబడకుండా ఉంటుంది.నిత్యం వ్యాయామం చేస్తూ ఉంటే చర్మంలోని వ్యర్థ పదార్థాలన్నీ చెమట రూపంలో బయటికి వెళ్లిపోతాయి. ప్రతిరోజూ ఉదయం లేదా సాయంత్రం యోగా, ధ్యానం, నడక అలవాటు చేసుకుంటే మనసు ప్రశాంతంగా మారుతుంది. హార్మోన్ల పనితీరు సక్రమంగా ఉంటుంది. ముఖ వర్చస్సు పెరుగుతుంది.

# లైటు పురుగులతో ఇబ్బందా..!



**కిటికీలు, తలుపులు మూసినప్పటికీ ఏదోవిధంగా ఇంట్లోకి చొరబడుతూనే ఉంటాయి. వీటి వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. వీటిని నివారించడానికి రసాయనాలతో కూడిన స్ప్రేలు, కాయిల్స్ ఉపయోగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.**

సాయంత్రం పూట ఇంట్లో బల్బులు వెలగగానే వాటి చుట్టూ రకరకాల పురుగులు, కీటకాలు చేరుతుంటాయి. కిటికీలు, తలుపులు మూసినప్పటికీ ఏదోవిధంగా ఇంట్లోకి చొరబడుతూనే ఉంటాయి. వీటి వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. వీటిని నివారించడానికి రసాయనాలతో కూడిన స్ప్రేలు, కాయిల్స్ ఉపయోగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఇంట్లో ఉండే వాటితోనే కొన్ని చిట్కాలు పాటించి ఈ సమస్యను పరిష్క

**రించుకోవచ్చు.**

వేపనూనె వాసన ఘాటుగా ఉంటుంది. ఈ వాసన కీటకాలకు నచ్చదు. ఒక స్ప్రే బాటిల్ తీసుకుని అందులో నాలుగు చెంచాల వేపనూనె వేసి బాటిల్ నిండుగా నీరు పోసి బాగా కలపాలి. వెంటిలేటర్లు, కిటికీ ఊచలు, ఇంటి తలుపుల వద్ద ఈ నీటిని పిచికారీ చేస్తే పురుగులు లోపలికి రావు. వేపనూనెకు బదులు లావెండర్ నూనె లేదా పిప్పరమెంట్ నూనె ఉపయోగించుకోవచ్చు.స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో ఒక గ్లాసు నీళ్లు పోయాలి. అందులో పన్నెండు వెల్లుల్లి రెబ్బలను బాగా దంచి వేసి మరిగించాలి. ఈ నీళ్లు కొద్దిగా చల్లారాక స్ప్రే బాటిల్‌లో పోసి పురుగులు, దోమలు వచ్చే ప్రదేశాల్లో పిచికారీ చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.ఒక గ్లాసు నీళ్లలో పది హారతి కర్పూరం బిళ్లలు వేసి కరిగించాలి. ఈ నీళ్లను స్ప్రే బాటిల్‌లో పోసి ఇంట్లోని అన్ని మూలల్లో పిచికారీ చేయాలి. కర్పూరం వాసనకు దోమలు, ఈగలు, ఇతర లైటు పురుగులు ఇంట్లో నుంచి పారిపోతాయి. గది మూలల్లో మట్టి ప్రమిదలు ఉంచి వాటిలో ఒకటి లేదా రెండు హారతి కర్పూరం బిళ్లలు వేసి వెలిగించినా మంచి ప్రయోజనం ఉంటుంది.అయిదు లవంగాలను కొద్దిగా వేడిచేసి మెత్తగా నూరి ఒక గ్లాసు నీళ్లలో కలపాలి. ఈ నీటిని ఇంటి గడప ముందు, కిటికీ తలుపుల వద్ద చల్లితే లవంగాల ఘాటుకి పురుగులు లోపలికి రావు.ఒక స్ప్రే బాటిల్‌లో కొన్ని నీళ్లు, రెండు చెంచాల బేకింగ్ సోడా, నాలుగు చెంచాల నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ ద్రావణాన్ని ఇంట్లో ట్యూబ్‌లైట్లు, బల్బుల చుట్టూ పిచికారీ చేస్తే పురుగులు దూరంగా వెళ్లిపోతాయి.



# కాలీఫ్లవర్‌తో కొత్తగా...



ఆలూ గోబీ మసాలా కావాల్సిన పదార్థాలు ఫ ఉడికించిన ఆలుగడ్డ ముక్కలు- ఒక కప్పు, ఉడికించిన కాలీఫ్లవర్ ముక్కలు- ఒక కప్పు, ఉడికించిన పచ్చి బఠానీలు- అర కప్పు, నూనె- మూడు చెంచాలు, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు- ఒక కప్పు, టమాటా ముక్కలు- ఒక కప్పు, జీలకర్ర- ఒక చెంచా, అల్లం తరుగు- రెండు చెంచాలు, వెల్లుల్లి తరుగు- ఒక చెంచా, ధనియాల పొడి- ఒక చెంచా, కారం- ఒక చెంచా, పసుపు- పావు చెంచా, జీలకర్ర పొడి- అర చెంచా, ఆమ్‌చూర్- ఒక చెంచా, ఇంగువ- తగినంత, ఉప్పు- తగినంత, కొత్తిమీర తరుగు- రెండు చెంచాలు

**తయారీ విధానం**

ఫ స్టవ్ మీద గిన్నె పెట్టి నూనె వేసి వేడి చేయాలి. ఇంగువ, జీలకర్ర, ఉల్లిపాయ ముక్కలు, పసుపు, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు వేసి బాగా వేపాలి. తరవాత టమాటా ముక్కలు, ఉప్పు వేసి కలిపి మూతపెట్టి మగ్గనివ్వాలి. మిశ్రమం నుంచి నూనె పైకి తేలుతున్నప్పుడు ఆలుగడ్డ ముక్కలు, కాలీఫ్లవర్ ముక్కలు, బఠానీలు వేసి కలపాలి. ఒక నిమిషం తరవాత కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్ వేసి కలిపి మూతపెట్టి పది నిమిషాలు మగ్గించాలి. తరవాత కొత్తిమీర చల్లి స్టవ్ మీద నుంచి దించాలి. ఈ కూరని పిల్లలు ఇష్టంగా తింటారు. జాగ్రత్తలు ఆలుగడ్డ ముక్కలు, కాలీఫ్లవర్ ముక్కలు వేసిన తరవాత అవి చిదమకుండా జాగ్రత్తగా కలపాలి. కూర గ్రేవీలా రావాలనుకుంటే చివరలో కమ్మని పెరుగు కలుపుకోవచ్చు.

కాలీఫ్లవర్ చికెన్ కర్రీ కావాల్సిన పదార్థాలు

ఫ బోన్‌లెస్ చికెన్ ముక్కలు- అరకేజీ, కాలీఫ్లవర్- అరకేజీ, పెద్ద సైజు ఉల్లిపాయలు- రెండు, పచ్చిమిరపకాయలు- మూడు, టమాటాలు- రెండు, తరిగిన అల్లం- రెండు చెంచాలు, వెల్లుల్లి రెబ్బలు- నాలుగు, గరం మసాలా పొడి- రెండు చెంచాలు, పసుపు- పావు చెంచా, కారం- అర చెంచా, ధనియాల పొడి- ఒక చెంచా, నూనె- మూడు చెంచాలు, ఉప్పు- తగినంత, నీళ్లు- తగినన్ని, తరిగిన కొత్తిమీర- రెండు చెంచాలు

**తయారీ విధానం**

ముందుగా చికెన్ ముక్కలు, కాలీఫ్లవర్‌లను మంచినీళ్లతో శుభ్రంగా కడగాలి. కాలీఫ్లవర్‌ను పువ్వుల మాదిరి కోయాలి. పచ్చిమిరపకాయలు, టమాటాలు, ఉల్లిగడ్డలను కూడా చిన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. వెల్లుల్లి రెబ్బలను పొట్టు తీసి కచ్చాపచ్చాగా దంచి ఉంచుకోవాలి.స్టవ్ మీద గిన్నె పెట్టి నూనె వేసి వేడి చేయాలి. ముందుగా ఉల్లిపాయ ముక్కలు వేసి అయిదు నిమిషాలు వేగనివ్వాలి. తరవాత పచ్చిమిరపకాయ ముక్కలు, పసుపు, అల్లం తరుగు, వెల్లుల్లి మిశ్రమం వేసి కలపాలి. అవి రెండు నిమిషాలు వేగాక టమాటా ముక్కలు, ఉప్పు, కారం, గరం మసాలా, చికెన్ ముక్కలు వేసి కలిపి గిన్నెమీద మూత పెట్టి మగ్గనివ్వాలి. చికెన్ ముక్కలు కొద్దిగా మెత్తబడిన తరవాత కాలీఫ్లవర్ ముక్కలు వేసి కలిపి కొన్ని నీళ్లు చల్లి మూతపెట్టాలి. పది నిమిషాల తరవాత ధనియాల పొడి కలపాలి. చివరలో కొత్తిమీర చల్లి స్టవ్ మీద నుంచి దించాలి. ఈ కూర వేడి అన్నం, చపాతీల్లోకి బాగుంటుంది.జాగ్రత్తలు కాలీఫ్లవర్ కొనేముందు బాగా తెల్లగా గట్టిగా ఉన్నదాన్ని ఎంచుకోవాలి. ఈ వంటకం రుచిని పెంచడానికి చికెన్ ముక్కలు ఉడికేటప్పుడు పావు కప్పు కొబ్బరిపాలు చేర్చుకోవచ్చు. చికెన్ ముక్కలు తొందరగా మెత్తబడతాయి. అవి ఉడుకుతున్నప్పుడు మధ్యమధ్యలో మూత తీసి చూసుకుంటూ ఉండాలి. మరీ ఎక్కువగా ఉడికితే కూర అంత రుచిగా ఉండదు.

కాలీఫ్లవర్ మసాలా బుర్జీ


కావాల్సిన పదార్థాలు:కాలీఫ్లవర్- పావు కేజీ, పచ్చి బఠానీలు- ఒక కప్పు, నూనె- మూడు చెంచాలు, లవంగాలు- అయిదు, యాలకులు- మూడు, దాల్చిన చెక్క- చిన్న ముక్క, జీలకర్ర- అర చెంచా, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు- ఒక కప్పు, టమాటాలు- మూడు, పచ్చిమిరపకాయలు- రెండు, అల్లం వెల్లుల్లి పేస్టు- ఒక చెంచా, పసుపు- పావు చెంచా, కారం- రెండు చెంచాలు, ధనియాల పొడి- ఒక చెంచా, కసూరీ మేతీ- ఒక చెంచా, గరం మసాలా పొడి- అర చెంచా, కొత్తిమీర తరుగు- రెండు చెంచాలు, ఉప్పు- తగినంత, నీళ్లు- ఒక కప్పు

**తయారీ విధానం:**

ముందుగా కాలీఫ్లవర్‌ను పెద్ద ముక్కలుగా విడదీయాలి. వీటికి కాడ ఉండేలా చూసుకోవాలి. స్టవ్ మీద గిన్నె పెట్టి రెండు గ్లాసుల నీళ్లు పోసి అర చెంచా ఉప్పు, చిటికెడు పసుపు వేసి బాగా మరిగించి దించాలి. ఇందులో కాలీఫ్లవర్ ముక్కలు వేసి అయిదు నిమిషాలు ఉంచాలి. తరవాత ముక్కలను పళ్లెంలోకి తీసి చల్లారనివ్వాలి. పచ్చి బఠానీలను కూడా నీళ్లు పోసి సగం వరకు ఉడకనివ్వాలి. లావుపాటి పెద్ద రంధ్రాలు ఉన్న గ్రేటర్ సహాయంతో కాలీఫ్లవర్ ముక్కలను తురిమి బుర్జీని సిద్ధం చేసుకోవాలి. టమాటాలను ముక్కలుగా కోసి మెత్తగా గ్రైండ్ చేసి పెట్టుకోవాలి.స్టవ్ మీద మూకుడు పెట్టి నూనె వేసి వేడి చేయాలి. ఇందులో లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, జీలకర్ర వేసి దోరగా వేపాలి. తరవాత ఉల్లిపాయ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు వేసి అయిదు నిమిషాలు వేగనివ్వాలి. తరవాత టమాటా పేస్టు, ఉప్పు, పచ్చి బఠానీలు, పచ్చిమిరపకాయ ముక్కలు వేసి బాగా కలపాలి.

మిశ్రమం నుంచి నూనె తేలే వరకు వేగనివ్వాలి. తరవాత ఇందులో పసుపు, కారం, ధనియాల పొడి వేసి కలిపి రెండు నిమిషాలు సన్నని మంట మీద ఉంచాలి. తరవాత కాలీఫ్లవర్ బుర్జీని కూడా వేసి బాగా కలిపి ఒక కప్పు నీళ్లు పోసి మూత పెట్టి ఆరు నిమిషాలు ఉడికించాలి. గిన్నెలో మిశ్రమం దగ్గరకు వచ్చాక కసూరి మేతీ, గరం మసాలా పొడి, కొత్తిమీర తరగు వేసి కలిపి రెండు నిమిషాలు ఉంచి స్టవ్ మీద నుంచి దించాలి. ఈ మసాల బుర్జీని వేడి అన్నంలో కలుపుకుని తింటే చాలా రుచిగా ఉంటుంది. జాగ్రత్తలు: కూరలో బఠానీలు మెత్తగా ఉండాలన ుకుంటే ముందుగానే ఎక్కువసేపు ఉడికించుకోవాలి. ఫ్రోజెన్ బఠానీలు తెచ్చుకుంటే వాటిని నేరుగా వాడుకోవచ్చు. కూరలో ఒక చెంచా పెరుగు కలిపితే దాని రుచి పెరుగుతుంది.

# పర్యావరణహితంగా ఉపాధి మార్గంగా





స్వశక్తితో ఎదగాలన్న తపన ఆమెను కుదురుగా కూర్చోనివ్వలేదు. ఆ తపనతోనే లక్షల రూపాయలు తెచ్చిపెట్టే కొలువు వదిలేసి... భర్త, సోదరుడితో కలిసి అంకుర సంస్థను నెలకొల్పారు.ఆహార పదార్థాల కోసం ప్లాస్టిక్ రహిత కంటైనర్ల తయారీతో... పర్యావరణహిత ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. ఐదున్నరేళ్లలో కంపెనీని ఐదు కోట్లకు పైబడిన టర్నోవర్‌కు తీసుకువెళ్లి... తనలాంటి ఎంతోమంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ధన్విత సత్యానంద్ కథ ఇది.''చదువుకొనే రోజుల్లో నాకంటూ ప్రత్యేకమైన లక్ష్యాలేవీ లేవు. మంచి మార్కులు తెచ్చుకోవాలి. అందరు అమ్మాయిల్లా మంచి ఉద్యోగంలో స్థిరపడాలి. ఇవే నా కోరికలు. కానీ ఒక్కసారి కొలువులో కుదురుకున్నాక... నా గురించి నేను ఆలోచించడం మొదలుపెట్టాను. అప్పుడే అర్థమైంది... ఇది కాదు నేను కోరుకున్న జీవితం అని. నాకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండాలి. కష్టపడి పని చేసి మరికొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కోరుకున్నా. ఇదే విషయం మావారు శ్రీనిధి రాఘవన్, నా సోదరుడు భరత్ సత్యానంద్‌లకు చెప్పాను. వారూ అందుకు మద్దతునిచ్చారు. అలా ముగ్గురం కలిసి పలు బిజినెస్‌లు చేసి, చివరకు 'ఏకాజ్' స్టార్టప్‌ను నెలకొల్పాం. ఈ కంపెనీ ద్వారా మేం కోరుకున్నట్టే మరికొందరికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వగలుగుతున్నాం. దీని వెనుక ఎన్నో ఏళ్ల శ్రమ, త్యాగాలు ఉన్నాయి. కర్ణాటక టుమ్కూరు జిల్లా మధుగిరి మాది. పాఠశాల విద్యాభ్యాసం తరువాత డిగ్రీ కోసం బెంగళూరుకు వచ్చాను. 2007లో 'మహావీర్ జైన్ కాలేజీ' నుంచి బీఎస్సీ డిగ్రీ, 2010లో పూణె 'సింబియోసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ' నుంచి 'ఎడ్యుకేషన్ అడ్మినిస్ట్రేషన్'లో పీజీ పట్టాలు అందుకున్నాను. పీజీ అవ్వగానే బెంగళూరు 'ఆడెన్ పబ్లిక్ స్కూల్'లో అడ్మినిస్ట్రేటివ్ కోఆర్డినేటర్‌గా చేరడంతో నా ఉద్యోగ జీవితం ప్రారంభమైంది.

## ఉద్యోగాలు మారినా...

స్కూల్లో ఎక్కువ కాలం పని చేయలేకపోయాను. ఏడాది తిరక్కుండానే ఓ ఫైనాన్సియల్ కంపెనీలో రెండేళ్లకు పైగా సేవలు అందించాను. కార్పొరేట్ కొలువు, దానికి తగిన జీతం... అన్నీ బానే ఉన్నాయి. జీవితం సంతోషంగానే సాగిపోతోంది. కానీ ఏదో వెలితి. రాఘవన్, భరత్‌లదీ అదే పరిస్థితి. ఐటీ కంపెనీల్లో మంచి హోదాల్లో ఉన్నారు. కానీ రొటీన్ పని... ఒక మూస పద్ధతికి అలవాటు పడిపోయాం. మాకు అలా ఉండడం నచ్చలేదు. ఉద్యోగాలు మారినా సంతృప్తి లేకపోవడంతో ముగ్గురం రాజీనామా చేసేశాం. సొంతంగా ఏదైనా వ్యాపారం మొదలుపెట్టాలని నిర్ణయించుకున్నాం. అలా 2015లో బెంగళూరులోనే 'కార్టియర్ హోటల్స్' పేరుతో ఫోర్ స్టార్ హోటల్ ఒకటి ప్రారంభించాం. అయితే అందులో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి.

## అప్పుడే తెలిసింది...

ఆతిథ్య, ఆహార రంగాల్లో ముడిసరుకు సేకరించడం, వినియోగించడం మధ్యన అంతరంవల్ల ఎంతో సమయం, వనరులు వృథా అవడాన్ని గమనించాం. సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సమస్యకు పరిష్కారం చూపాల నుకున్నాం. ఈ ఆలోచనతోనే మా రెండో వెంచర్... 'అగ్రైజ్ సొల్యూషన్స్' సంస్థను నెలకొల్పాం. ముడిసరుకు కొనుగోలులో వృథాను సాధ్యమైనంత తగ్గించడంపై దృష్టి పెట్టాం. చీజ్, బటర్ తదితర 450 రకాల ఉత్పత్తులను సరఫరా చేసేవాళ్లం. అదే సమయంలో కొవిడ్ విజృంభించడంవల్ల డిమాండ్ తగ్గి, నష్టాలు పెరిగాయి. అవి భరించలేక, సంస్థను పక్కన పెట్టేశాం. అరుతే దిగులు పడలేదు. మరో వినూత్న ఆలోచనతో 2020 చివర్లో 'ఏకాజ్ బయోవేర్'ను ప్రారంభించాం. ఆహార పరిశ్రమకు ప్యాకింగ్ కంటైనర్లను సరఫరా చేసే సంస్థ ఇది.

## పర్యావరణ హితం...

మన దగ్గర ప్లాస్టిక్ నిషేధం అంటున్నారు కానీ... అది పూర్తి స్థాయిలో అమలు కావడంలేదు. దానివల్ల భూమికి భారం పెరిగిపోతోంది. పర్యావరణానికి ఎనలేని నష్టం వాటిల్లుతోంది. వీటిని దృష్టిలో పెట్టుకొని బయోడీగ్రేడబుల్ ప్యాకింగ్ మెటీరియల్స్ తీసుకువస్తున్నాం. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పేపర్‌తో కప్స్, బౌల్స్, డబ్బాలు తయారు చేస్తున్నాం. ఫుడ్ డెలివరీ సమయంలో ఇవి లీకవుతాయనే సందేహాలు మా కస్టమర్ల నుంచి ఉత్పన్నమయ్యాయి. అయితే మేం రూపొందించేవాటికి ఆ సమస్య లేదు. దీని కోసం కంటైనర్లకు ప్రత్యేక కోటింగ్ వేస్తాం. వాడి పడేసిన ఆరు నెలల్లో ఇవి మట్టిలో కలిసిపోతాయి. మా ఉత్పత్తులు 'సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ' (సిపెట్) ధృవీకరించినవి.''

## ఐదు కోట్లు దాటిన ఆదాయం...

మా సంస్థ నెలకొల్పి ఐదేళ్లు పూర్తయింది. ఆరంభంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నా, క్రమంగా అనుభవం గడించి, సమష్టి కృషితో నిలదొక్కుకున్నాం. ప్యాకింగ్ కంటైనర్ల తయారీకి ప్రత్యేక మిషన్లు ఏర్పాటు చేశాం. ఒక్కో మిషన్ నిమిషానికి నలభై నుంచి నలభై ఐదు డబ్బాలు ఉత్పత్తి చేస్తుంది. 50 ఎంఎల్ నుంచి 1000 ఎంఎల్ వరకు కాగితం డబ్బాలు సరఫరా చేస్తున్నాం. ఇప్పటివరకు కప్స్, బౌల్స్, కంటైనర్లు, మూతలు, బాక్స్ తదితర అన్నీ కలిపి నాలుగు కోట్ల యూనిట్స్ విక్రయించాం. 5.2 కోట్ల రూపాయల వార్షిక ఆదాయాన్ని రాబట్టిగలిగాం. అన్నిటికంటే ముఖ్యంగా నాలుగు లక్షల కిలోల ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించగలిగాం. తద్వారా ఆహార పరిశ్రమ ద్వారా వెలువడుతున్న కాలుష్యాన్ని కొంతవరకు అరికట్టగలిగాం. అందుకే ఈ ప్రయాణం మాకు లాభాలనే కాదు, ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇస్తోంది.

# 2010 నుంచి మరింత స్థిరంగా ప్రదర్శన కనబరిచాను

## నెం.3లో బ్యాటింగ్ తో నా కెరీర్ మలుపు తిరిగింది

## ఎవరూ ఫ్లోలో ఉంటే వారు ముందుంటారు

## విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు

ఐపీఎల్‌లో ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మంచి ప్రదర్శన చేస్తోంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో మూడింటిలో గెలిచి పాయింట్ల పట్టికలో 6 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ కోహ్లీ కూడా మంచి ఫామ్ లోనే ఉన్నాడు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విరాట్.. తన ఐపీఎల్ కెరీర్ ప్రారంభం రోజులను గుర్తుచేసుకున్నాడు. అప్పుడు తాను ఎలాంటి ఒడుదొడుకులను ఎదుర్కొన్నాడు, గేమ్ ఛేంజిగ్ మూమెంట్స్ ఏంటి, ఇన్నేళ్లలో ఐపీఎల్ తనను ఓ మంచి ప్లేయర్ గా ఎలా తీర్చిదిద్దింది వంటి సంగతులను గుర్తుచేసుకున్నాడు. ఇంకా శ్రేయస్ అయ్యర్ గురించి కూడా మాట్లాడాడు."ఐపీఎల్‌లో తొలిసారి ఆడినప్పుడు, పూర్తి ఆశ్చర్యానికి గురయ్యాను. అప్పటివరకు జహీర్ ఖాన్, యువరాజ్ సింగ్ తప్ప.. అనిల్ కుంబ్లే, రాహుల్ ద్రావిడ్ లాంటి జాతీయ స్థాయి దిగ్గజ క్రికెటర్స్ ను ఎప్పుడూ కలవలేదు. దీంతో వారున్న డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లడం నాకు ఓ కలల ప్రపంచంలా అనిపించింది. అయితే ఆ ఉత్సాహంతో పాటు ఒత్తిడి కూడా వచ్చింది. అప్పుడు నా ఆట స్థాయి, వాళ్ల రేంజ్ లో లేదని నాకు తెలుసు. కాబట్టి నేనేంటో నిరూపించుకోవాలి. ఆ ఒత్తిడే తొలి సీజన్‌లో నాకు కాస్త ఇబ్బందిగా మారింది. ఇప్పటికీ ఆ అనుభవం మర్చిపోలేనిది" అని విరాట్ కోహ్లీ అన్నాడు.రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో తన ప్రారంభ రోజులకు గుర్తుచేసుకున్నాడు విరాట్ కోహ్లీ. బ్యాటింగ్ ఆర్డర్‌లో నిలకడ స్థానం దొరికాకే, తన కెరీర్ మలుపు తిరిగిందని వివరించాడు. "ఆర్సీబీ తరఫున మొదటి మూడేళ్లలో నాకు టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే అవకాశాలు తక్కువగా వచ్చాయి. నన్ను లోయర్ ఆర్డర్ లో పంపేవారు. అందుకే,అప్పుడప్పుడు మంచి ఇన్నింగ్స్ ఆడినప్పటికీ.. ఆ సమయంలో ఐపీఎల్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాను. కానీ 2009 సీజన్ నాకు కాస్త మంచిగా అనిపించింది. ఆ సీజన్ లో పిచ్‌లు నా ఆటకు అనుకూలంగా ఉండేది. బంతి బ్యాట్‌పైకి బాగా వచ్చేది. అందుకే నేను మరింత స్వేచ్ఛగా షాట్లు ఆడాను. నా కెరీర్‌లో అది కచ్చితంగా ఓ ఆసక్తికరమైన దశ. 2010 నుంచి నేను మరింత స్థిరంగా ప్రదర్శన చేయడం ప్రారంభించాను. 2011 సీజన్ నాటికి నేను రెగ్యులర్‌గా నెం.3లో బ్యాటింగ్ చేయడం ప్రారంభించాను. అప్పుడే నా ఐపీఎల్ కెరీర్ మలుపు తిరిగింది. " అని కోహ్లీ వివరించాడు.రీసెంట్ గా ఓ మ్యాచులో తనకు సెంచరీ చేసే అవకాశం ఉన్న.. జట్టు కోసం 97 నాటౌట్ ప్రదర్శన చేశాడు శ్రేయస్ అయ్యర్. దీంతో అతడిపై ప్రశంసలు కురిశాయి. వ్యక్తిగత ప్రదర్శన కన్నా, జట్టు కోసం ఆడటమే అసలైన నాయకుడి లక్ష్యమని అయ్యర్ ను ప్రశంసించారు. అదే సమయంలో.. కోహ్లీ మాత్రం అలా కాదని, వ్యక్తిగత ప్రదర్శన కోసం ఆడుతాడని విమర్శలొచ్చాయి. ఇప్పుడు దాని గురించే విరాట్ పరోక్షంగా మాట్లాడాడు. క్రికెట్ లో ఇగో పనికిరాదని అన్నాడు. వ్యక్తిగత ప్రదర్శన కన్నా, మ్యాచ్ పరిస్థితుల ఆధారంగానే నిర్ణయాలు తీసుకోవడం తనకు ముఖ్యమని చెప్పాడు కోహ్లీ. ఎప్పుడు కూడా జట్టు కోసమే తాను ఆడినట్లు అన్నాడు. "ఇటీవల జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లలో చూస్తే ఇది అర్థమవుతుంది. ఓ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ బాధ్యత తీసుకుని, ముందుండి ఆడాడు. ఇక్కడ ఈగో(అహం) గురించి మ్యాటర్ కాదు. ఆ సమయంలో నేను గేమ్‌లో రిథమ్‌లో ఉండి ఉంటే, నేను ముందడుగు వేసి బాధ్యత తీసుకుని మరింత ఆడేవాడిని. నిర్ణయాలు తీసుకునే వాడిని. ఎవరూ ఫ్లోలో ఉంటే వారు ముందుంటారు అంతే. అయితే ఇది మరో ఆటగాడిని అధిగమించాలని కాదు. అలా అని నా దగ్గర ప్రతిభ లేదని కూడా కాదు. మ్యాచ్ పరిస్థితిని అర్థం చేసుకుని ముందుకు వెళ్లడమే నాకు ముఖ్యం. అదే నేను ఎప్పుడూ గర్వంగా భావిస్తాను." అని విరాట్ చెప్పుకొచ్చాడు.




# ప్రియాంశ్ ఆర్య విధ్వంసం

ఐపీఎల్ 2025లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసిన పంజాబ్ కింగ్స్ ప్లేయర్ ప్రియాంశ్ ఆర్య ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించాడు. నాలుగో మ్యాచ్‌లోనూ సెంచరీ బాదేసి అందరినీ ఆకట్టుకున్నాడు. మతీశా పథిరాన, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా వంటి బౌలింగ్‌లో సిక్స్‌ల వర్షం కురిపించాడు.కేవలం 39 బంతుల్లోనే తన తొలి ఐపీఎల్ సెంచరీని ప్రియాంశ్ అందుకున్నాడు. ఓవరాల్‌గా 42 బంతులు ఎదుర్కొన్న ఢిల్లీ క్రికెటర్, 7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 103 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అద్భుతమైన సెంచరీతో చెలరేగిన ఆర్య పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన నాలుగో ఆటగాడిగా ఎస్ఆర్‌హెచ్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ రికార్డును ఆర్య సమం చేశాడు. హెడ్ కూడా ఐపీఎల్ 2024లో ఆర్సీబీపై కేవలం 39 బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో క్రిస్ గేల్(30 బంతులు) అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో యూసఫ్ పఠాన్(37), మిల్లర్(38) ఉన్నారు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా రికార్డులకెక్కాడు. ఇప్పటివరకు ఈ రికార్డు షాన్ మార్ష్(58) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో మార్ష్ రికార్డును ఆర్య బ్రేక్ చేశాడు. మరోవైపు, ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరఫున ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా ఆర్య రికార్డులకెక్కాడు. ఇప్పటివరకు ఈ రికార్డు శ్రీలంక క్రికెట్ దిగ్గజం సనత్ జై సూర్య పేరిట ఉండేది. జై సూర్య ముంబయి ఇండియన్స్ తరఫున సీఎస్‌కేపై 40 బంతుల్లో సెంచరీ చేశాడు. తాజా మ్యాచ్‌తో జైసూర్యను ఆర్య అధిగమించాడు 2001 జనవరిలో ఢిల్లీలో జన్మించాడు ప్రియాన్ష్ ఆర్య. అతడి తల్లిదండ్రులు పవన్ ఆర్య, రాధా బాల ఇద్దరూ ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. నగరంలోని అశోక్ విహార్‌లో పెరిగిన ప్రియాన్ష్‌కు చిన్నతనం నుంచే క్రికెట్‌పై ఆసక్తి ఉంది. ప్రియాన్ష్‌కు అతడి తల్లిదండ్రులు సైతం మద్దతు ఇచ్చారు. దీంతో క్రికెట్‌తో పాటు అతడు చదువులోనూ రాణించాడు.




# మ్యాక్స్ వెల్ కు జరిమానా..

పంజాబ్ కింగ్స్ స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ పై బీసీసీఐ కొరడా ఝుళిపించింది. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ సందర్భంగా క్రీడా పరికరాలను అవమానించి నందుకు గాను అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది. ఐపీఎల్ ఆటగాళ్ల ప్రవర్తన నియామావళిలోని ఆర్టికల్ 2.2ను ఉల్లంఘించడం ద్వారా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లుగా బీసీసీఐ తేల్చింది. దీంతో అతనికి శిక్ష విధించినట్లుగా తెలుస్తోంది. . ఇక మ్యాచ్ రిఫరీ విధించిన శిక్షను మ్యాక్స్ వెల్ ఒప్పుకోవడంతో దీనిప ఫర్దర్ గా ఎలాంటి హియరింగ్ ఉండబోదని తేల్చింది. ఇక ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య ఐపీఎల్ సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీ (42 బంతుల్లో 103, 7 ఫోర్లు, 9 సిక్సర్లు) చేసిన ఇండియన్ గా నిలిచాడు. బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/45) ఉన్నంతలో కాస్త ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనలో మొత్తం ఓవర్లన్నీ ఆడిన సీఎస్కే 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. ఓపెనర్ డేవన్ కాన్వే స్లో ఫిఫ్టీ (49 బంతుల్లో 69 రిటైర్డ్ ఔట్, 6 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కాస్త విసుగెత్తించాడు. లోకీ ఫెర్గూసన్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. ఈ విజయంతో పంజాబ్ నాలుగో ప్లేస్ కు ఎగబాకింది. ఐపీఎల్ ప్రవర్తన నియమావళి ప్రకారం ఆర్టికల్ 2.2లో క్రికెటర్ పరికరాలు, బట్టలు, గ్రౌండ్ ఎక్విప్మెంట్ ఇతర వస్తువులను అగౌరవ పరచడం నేరం. అందుకు తగినశిక్ష ఉంటుంది.

అలాగే ఇదే అర్టికల్ కింద వికెట్లను తన్నడం, లేదా నిర్లక్ష్య పూరితంగా ప్రవర్తించడం, అలాగే అడ్వర్టైజింగ్ బోర్డులు, బౌండరీ ఫెన్సులు, డ్రెస్సింగ్ రూం డోర్లు, అద్దాలు, కిటికీలు, ఇతర వస్తువులపై ప్రతాపం చూపించడం నిషిద్ధం. మ్యాక్స్ వెల్ తాజాగా ఇలాంటి పనికి పాల్పడినందుకుగాను ఐపీఎల్ యాజమాన్యం శిక్ష విధించినట్లు తెలుస్తోంది. ఇక ఈ సీజన్ లో పంజాబ్ తరఫున ఆడతున్న మ్యాక్స్ వెల్ అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్ లు ఆడిన మ్యాక్సీ.. కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. ఫస్ట్ గుజరాత్ టైటాన్స్ పై డకౌట్ అయిన మ్యాక్సీ.. లక్నో సూపర్ జెయింట్స్ పై బ్యాటింగ్ చేయలేదు. ఆ తర్వాత రాజస్థాన్ రాయల్స్ పై 30 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. ఇక తాజాగా చెన్నైతో జరిగిన మ్యాచ్ లో కేవలం ఒక్క పరుగుకే ఆలౌటై, నిరాశపర్చాడు. అయితే స్పిన్నర్ గా మాత్రం ఫర్వలేదనిపిస్తున్నాడు. గుజరాత్ , లక్నో, చెన్నై ఒక్కో వికెట్ చొప్పున మూడు వికెట్లు తీశాడు. రాజస్థాన్ పై మాత్రం వికెట్లేమీ రాలేదు. ఓవరాల్ విధ్వంసక ప్లేయర్ గా పేరున్న తన నుంచి భారీ ఇన్నింగ్స్ ను పంజాబ్ యాజమాన్యం ఆశిస్తోంది.



# రిటైర్మెంట్ పై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలి


## ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ


ఆటగాళ్ల వయసు, రిటైర్మెంట్ పై ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ కీలక వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఒక మీడియాతో మాట్లాడుతూ.. పెద్ద ఫాలోయింగ్, ఫ్యాన్ బేస్ ఉందని, పరుగులు చేయకున్నా జట్టులో కొనసాగడం కరెక్టు కాదని వ్యాఖ్యానించాడు. ఇటీవల కొంతమంది ప్లేయర్లు వయసు మీరినా రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇష్టపడటం లేదు. ముఖ్యంగా టెస్టుల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వరుసగా విఫలం అవుతున్నప్పటికీ, రిటైర్మెంట్ ప్రకటించడం లేదు. జట్టుకు భారంగా మారుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఐపీఎల్లో 43 ఏళ్ల వయసులో కూడా రిటైర్మెంట్ ప్రకటించకుండా ఆడుతున్న మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తొమ్మిదో నెంబర్లో బ్యాటింగ్ కు దిగి ఇటీవల తీవ్రంగా విమర్శల పాలయ్యాడు. అలాగే గెలవడం కోసం కాకుండా, చివర్లో కొన్ని బౌండరీలు బాదీ, జట్టులో చోటు కోసం ప్రయత్నిస్తున్నాడనే చర్చ జరుగుతోంది. అలాగే రోహిత్ శర్మ వరుసగా విఫలం అవుతుండటపై కూడా విమర్శలు వస్తున్నాయి. ముంబై ఇండియన్స్ కు సరైన ఆరంభాలు రాకపోవడానికి కారణం రోహితేనని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఐపీఎల్ లాంటి టోర్నీల్లో రిటైర్మెంట్ ప్రకటన ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టమని, ఫ్రాంచైజీకి ఇబ్బంది లేనంతకాలం వాళ్లు కొనసాగవచ్చునని పేర్కొన్నాడు. ఫ్రాంచైజీ క్రికెట్ అనేది ప్రైవేట్ ఆటని, అందులో ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టయిష్టాలే కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్ విషయానికి వస్తే మాత్రం ఈ తేడా వేరుగా ఉంటుందని తెలిపాడు. దేశం ముఖ్యమని, తాను అందుకే జాతీయ జట్టుకు రిటైర్మెంట్ ప్రకటించి, ఐపీఎల్ లాంటి లీగ్ ల్లో ఆడుతున్నాని పేర్కొన్నాడు. జాతీయ జట్టులో కొనసాగడంపై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలని మొయిన్ అలీ సూచించాడు. ఆటకు తగినట్లుగా తమ శరీరం సహకరించనప్పుడు వైదొలగడం మేలని వ్యాఖ్యానించాడు. ఎందుకంటే వ్యక్తిగత విషయాల కంటే దేశమే ప్రధానమని, తమ కంటె మెరుగ్గా ఆడుతున్న ఆటగాళ్ల కోసం వైదొలగాలని సూచించాడు. ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నప్పుడు, ఫ్యాన్ బేస్ లాంటి విషయాల కంటే ఆటతీరునే ప్రమాణికంగా తీసుకోవాలని పేర్కొన్నాడు. దేశం కోసం ఆలోచించేటప్పుడు స్వార్థ పూరితంగా కాకుండా వాస్తవిక ధోరణితో, సానుకూల దృక్పథంతో ఆలోచించాలని పేర్కొన్నాడు. ప్రస్తుతం మొయిన్ అలీ కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. అటు స్పిన్నర్ గాను, ఇటు లెఫ్టాండర్ బ్యాటర్ గాను తను బరిలోకి దిగగలడు. ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్ తదితర జట్లకు తన ప్రాతినిథ్యం వహించాడు.




# వైరల్ అవుతున్న సీఎస్కే ఫ్యాన్ గర్ల్ క్యాప్చర్

ఐపీఎల్ మ్యాచ్‌లు సీరియస్‌గా జరుగుతుండగా.. కెమెరామెన్ అక్కడి ఆడియన్స్ భావోద్వేగాలు క్యాచ్ చేస్తూ ఉంటారు. అలా రీసెంట్‌గా ఓ సీఎస్కే ఫ్యాన్ గర్ల్‌ని క్యాప్చర్ చేశాడు. ఆ వీడియోలో ఆమె ఎక్స్‌ప్రెషన్‌ని చూసిన నెటిజన్లు వీడియోని తెగ వైరల్ చేసేశారు. అది ఆమెకు ఎంత రీచ్‌ని





తెచ్చిందంటే.. 500 మంది ఫాలోవర్లు కూడా ఉండని ఆమె ఇన్‌స్టాగ్రామ్ లక్షల ఫాలోవర్స్‌తో నిండిపోయింది. రోజురోజుకు ఆమెకు ఫాలోవర్లు పెరుగుతూనే ఉన్నారు. రీసెంట్‌గా సీఎస్కే, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌లో మహేంద్ర సింగ్ ధోని అవుట్ అయినప్పుడు ఓ అమ్మాయి సీఎస్కే జర్సీలో స్పందించిన తీరు కెమెరామెన్ కంటికి చిక్కింది. అది అలా టెలీకాస్ట్ అయ్యిందో లేదో.. వెంటనే ఆమె వీడియోను క్రికెట్ అభిమానులు నెటిజన్లు తెగ షేర్ చేసేశారు. ఈ వైరల్ అమ్మాయి పేరు ఆర్యప్రియ భూయాన్. గౌహతికి చెందిన ఈ 19 ఏళ్ల అమ్మాయి.. ఒక్క వీడియోతో సెలబ్రిటీ స్టైల్‌లో ఫాలోవర్లను సొంతం చేసుకుంది. మ్యాచ్ జరిగి రోజులు గడుస్తున్నా.. ఆమెకు ఫాలోవర్ల సంఖ్య ఎక్కడా ఆగట్లేదు. సీఎస్కే ఫ్యాన్ గర్ల్ ఆర్యప్రియ భూయాన్‌కి ధోని అంటే చాలా ఇష్టమని ఆమె ఇన్‌స్టా చూస్తే తెలుస్తుంది. తాజాగా సీఎస్కే అభిమానులపై, ధోనిని ట్రోల్ చేయడంపై ఓ స్టోరి కూడా పెట్టింది. ఆర్యప్రియ సోషల్ మీడియాలో పెద్ద యాక్టివ్ గా ఉండదని ఆమె ఇన్‌స్టా చూస్తే అర్థమవుతుంది. ఎందుకంటే ఆమె %జీబశ్రీఎ% 8, 2023 నుంచి ఇప్పటివరకు కేవలం 12 పోస్టులే చేసింది. ట్రావెలింగ్‌కి సంబంధించిన ఫోటోలు మాత్రమే దానిలో ఉన్నాయి. అయినా సరే ఆమెకు ఫాలోవర్లలో క్రేజ్ మాత్రం తగ్గడం లేదు. ఆమె గురించి పాజిటివ్‌గా కొందరు మీమ్స్ వేస్తుంటే మరికొందరు దానిని కాస్త నెగిటివ్‌గా ట్రోల్ చేస్తున్నారు. సీఎస్కే ఫ్యాన్ గర్ల్.. మ్యారేజ్ మెటీరియల్ మావా అంటూ కొందరు మీమ్స్ వేస్తున్నారు. క్రష్ లిస్ట్‌లో పెట్టేద్దామంటూ మరికొందరు పోస్ట్‌లు, వీడియోలు పెడుతున్నారు. మరికొందరేమో.. ఒక్క వీడియోతో లక్షల ఫాలోవర్లు ఏంట్రా బాబు అంటూ వీడియోలు చేస్తున్నారు. ఆమెను ఇమిటేట్ చేస్తూ.. నాకు కూడా ఫాలోవర్లు వస్తారా అని పోస్టులు పెడుతున్నారు. ఆ మధ్య కుంభమేళాకు వెళ్లి పుణ్యం తెచ్చుకోండిరా అంటే.. సోషల్ మీడియాలో పూసలు అమ్ముకునే మోనాలిసాను ఫేమస్ చేశారు. ఇప్పుడేమో ఈమెను ఫేమస్ చేశారంటూ.. ఇంత కక్కుర్తితో ఉన్నారేంట్రా అంటూ ట్రోల్స్ చేస్తున్నారు. ఎంతో కష్టపడి మేము కంటెంట్‌లు చేస్తున్నా ఫాలోవర్లు రావట్లేదు.. ఒక్క వైరల్ వీడియోతో లక్షల్లో ఫాలోవర్స్ ఎలా వస్తున్నారంటూ షాక్ అవుతూ వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరూ ఎప్పుడు స్టార్ అవుతారో చెప్పలేము. ఒక్క వీడియో లేదా ఆడియో చాలు వారికి ఫాలోవర్లను పెంచడానికి.. ట్రోల్స్ చేయడానికి. సీఎస్కే మ్యాచ్‌లో ఆర్యప్రియకు స్టార్‌డమ్ వచ్చింది. అలాగే ఒక్క ఆడియోతో అలేఖ్య చిట్టి పికిల్స్‌పై ట్రోలింగ్స్ వచ్చాయి. సోషల్ మీడియాతో లాభాలు చూడొచ్చు.. నష్టాలు చూడొచ్చు అనేవాటికి ఇవే నిదర్శనం.



## 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' సమ్మర్ కి ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా నవ్వుకునే క్లీన్ ఎంటర్‌టైనర్: హీరో ప్రదీప్ మాచిరాజు

టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెడ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో ప్రదీప్ మాచిరాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ప్రదీప్ గారు యాంకర్ గా యాక్టర్ గా ఈ జర్నీ ఎలా అనిపిస్తుంది ?**

-చాలా లక్కీగా ఫీల్ అవుతున్నాను. సరైన సమయంలో మంచి అవకాశాలు వచ్చాయి. ప్రేక్షకుల నుంచి మంచి సపోర్టు లభించింది. ఆర్గేగా, టెలివిజన్ యాంకర్ గా యాక్టర్ గా ఇన్నోవేటివ్ గా వర్క్ చేసే అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు మంచి కథ చెప్పే ఛాన్స్ కుదిరింది. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఇప్పుడు నాపై మరింత బాధ్యత పెరిగిందని భావిస్తున్నాను. లక్షల్లో ఒక్కరికి మాత్రమే లభించే అవకాశంగా భావిస్తున్నాను.

**ఈ సినిమాని మీ ఫ్రెండ్స్ అంతా కలిసి నిర్మించడానికి కారణం ఏమిటి?**

-ఫస్ట్ సినిమా తర్వాత మరో మంచి కంటెంట్ ఉన్న సినిమాని చేయాలని ప్లాన్ చేశాం. చాలా కథలు విన్నాం. లక్కీగా ఈ కథ దగ్గర ఆగాం. ఈ కథకి ఫౌండేషన్ నుంచి వర్క్ చేసాం. అందుకే కొంచెం టైం పట్టింది. మా ఫ్రెండ్స్ సినిమా అంటే ఇంట్రెస్ట్. సినిమా అంటే పాషన్ ఉన్న వాళ్ళందరూ కలిసి ఈ సినిమాని చేసాం. అందరం కలిసి ఒక ఆపర్చునిటీని క్రియేట్ చేసుకున్నాం.

-ఫస్ట్ నుంచి లాస్ట్ చార్ట్ వరకు ప్రాపర్ ఎంటర్టైనర్ ఇది. ఫ్యామిలీ అంతా కూర్చుని సమ్మర్లో హ్యాపీగా చూసే సినిమా. ఫ్యామిలీ ఆడియన్స్ మా నుంచి ఎలాంటి కంటెంట్ ని ఆశిస్తారో అలాంటి కంటెంట్ ఇందులో వుంది. ఆడియన్స్ థియేటర్స్ కి వచ్చి హాయిగా ఎంజాయ్ చేయొచ్చు.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ఎలాంటి కథ?**

మా సినిమాలో కథే మంచి ఎంటర్టైన్మెంట్. దీన్ని ఒక చందమామ కథల చూడొచ్చు. అనగనగా ఒక ఊరు. అక్కడ ఓ అమ్మాయి. ఆ ఊరికి వెళ్ళిన ఒక సివిల్ ఇంజనీర్. ఆ ఊర్లో కొన్ని కట్టుబాట్లు ఉంటాయి. ఆ రూల్స్ మధ్య హీరో ఎలా ఇరుక్కున్నాడు? అనేది చాలా ఇంట్రెస్టింగ్ గా ప్రజెంట్ చేయడం జరిగింది.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి టైటిల్ గురించి?**

-ఇది పవన్ కళ్యాణ్ గారి టైటిల్. మా కథ అనుకున్నప్పుడే లక్కీగా ఈ టైటిల్ ని అనుకున్నాం . పవన్ కళ్యాణ్ గారి డెబ్యు సినిమా టైటిల్ తో ఒక సినిమా చేస్తున్నామంటే మాపై బాధ్యత పెరిగింది. అన్ని జాగ్రత్తలు తీసుకుని ఈ సినిమా చేయడం జరిగింది. టైటిల్ కు తగ్గట్టు చాలా చక్కని అచ్చ తెలుగు సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత ఈ టైటిల్ పర్ఫెక్ట్ అని ఆడియన్స్ ఫీల్ అవుతారు. పవన్ కళ్యాణ్ గారి టైటిల్ తో ఒక సినిమా చేయడం మా అదృష్టం.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?**

-ఇందులో కృష్ణ అనే పాత్రలో కనిపిస్తాను. చాలా స్మార్ట్ క్యారెక్టర్. ఈ సినిమాలో నేను ఎంత చిరాకు పడతానో ఆడియన్స్ అంత ఎంటర్టైన్ అవుతారు. ఆ క్యారెక్టర్ పడే కష్టాలు చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటాయి.ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. స్క్రిప్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. డైరెక్టర్స్ నితిన్ భరత్ భరత్ కు నాతో ఎప్పటినుంచో జర్నీ చేస్తున్నారు. నా టైమింగ్ వాళ్ళకి తెలుసు. దానికి తగ్గట్టుగా ఈ కథని చాలా బ్యూటిఫుల్ గా డిజైన్ చేశారు.

**హీరోయిన్ దీపికా పిల్లి గురించి?**

ఈ సినిమా హీరోయిన్ పాత్రకు ఒక తెలుగు అమ్మాయి కావాలి. ఆడిషన్స్, లుక్ టెస్ట్, వర్క్ షాప్ అన్నీ చేసిన తర్వాతే దీపికని హీరోయిన్ గా తీసుకోవడం జరిగింది. తను చాలా అద్భుతంగా పెర్ఫర్మ్ చేసింది. ఆడియన్స్ డెఫినెట్ గా సర్ప్రైజ్ అవుతారు.

**రధన్ మ్యూజిక్ గురించి ?**

ఈ సినిమాలో మ్యూజిక్ కి చాలా మంచి స్కోప్ ఉంది. ప్రతి సాంగ్ ఒక డిఫరెంట్ జోనర్ లో చేయడం జరిగింది. రధన్ బ్యూటీఫుల్ ఆల్బమ్ ఇచ్చారు. ఈ సినిమా మ్యూజిక్ ఆడియన్స్ కి చాలా అలరిస్తుంది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా చాలా అద్భుతంగా వుంటుంది. సినిమాని చాలా క్వాలిటీ గా తీసాం. బాల్ రెడ్డి గారు బ్యూటిఫుల్ విజువల్స్ ఇచ్చారు. క్వాలిటీ పరంగా సినిమా చాలా అద్భుతంగా ఉంటుంది.

**డైరెక్టర్స్ నితిన్ భరత్ గురించి ?**

నితిన్ భరత్ నన్ను సర్ప్రైజ్ చేశారు.డెబ్యూ డైరెక్టర్స్ లాగా అనిపించలేదు. డెఫినెట్ గా చాలామంది యంగ్ డైరెక్టర్స్ కి నితిన్ భరత్ ఇన్స్పిరేషన్ అవుతారు. ఫస్ట్ కాపీ చూసిన తర్వాత ఎక్కడ కూడా కొత్తవారితో పని చేసిన ఫీలింగ్ రాలేదు. సినిమాని చాలా అద్భుతంగా తీశారు.

-ఇందులో కామెడీ చాలా నేచురల్ గా కుదిరింది. కథ మొత్తం చాలా ఎంటర్టైనింగ్ గా ఉంటుంది. కథలో కామెడీ ఉన్న సినిమా చేసి చాలా కాలమైందని బ్రహ్మానందం గారు మాకు కాంప్లిమెంట్ ఇచ్చారు.

-చాలా కాలం తర్వాత హాయిగా నవ్వుకునే సినిమా తీశారని సెన్సార్ సభ్యులు చెప్పారు. అది మాకు బిగ్గెస్ట్ కాంప్లిమెంట్. సినిమాకి ఎలాంటి కట్స్ లేకుండా యూ/ఏ ఇచ్చారు. రెండున్నర గంటల పాటు ఆడియన్స్ హాయిగా నవ్వుకునే సినిమా ఇది.

**మైత్రి మూవీ మేకర్స్ రిలీజ్ గురించి?**

-మైత్రి మూవీ మేకర్స్ సినిమా చూశారు. సినిమా పూర్తవ్వగానే డీల్ క్లోజ్ చేశారు. ఇది సమ్మర్ కి ఫ్యామిలీ అంతా కలసి చూడాల్సిన సినిమా అని రిలీజ్ డేట్ ని వారే లాక్ చేశారు. ఇది మాకు మరింత కాన్ఫిడెన్స్ ని ఇచ్చింది.

## 'కన్నప్ప' రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేసిన యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీం ప్రాజెక్టుగా కన్నప్ప సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కన్నప్పపై అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. కన్నప్ప నుంచి వచ్చిన పోస్టర్లు టీజర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. మరీ ముఖ్యంగా పాటలు అయితే కన్నప్పపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాయి.



ప్రస్తుతం కన్నప్ప టీం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. మోహన్ బాబు, విష్ణు, ప్రభుదేవా వంటి వారు యూపీ సీఎంను కలిశారు. కన్నప్ప టీంను యూపీ సీఎం సాదర స్వాగతాలతో ఆహ్వానించారు. యూపీ సీఎం ఆతిథ్యానికి కన్నప్ప టీం ఫిదా అయింది. ప్రముఖ చిత్రకారుడు రమేష్ గొరిజాల గీసిన చిత్రపటాన్ని యూపీ సీఎంకు మోహన్ బాబు బహూకరించారు. అనంతరం కన్నప్ప రిలీజ్ డేట్ పోస్టర్‌ను యూపీ సీఎం ఆదిత్య నాథ్ రిలీజ్ చేసి అభినందించారు.

జూన్ 27న కన్నప్ప చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్ వంటి భారీ తారాగణం నటించిన సంగతి తెలిసిందే.

## ఓదెల 2'లో శివశక్తి క్యారెక్టర్ చేయడం నా అదృష్టం

### గ్రాండ్ స్కేల్ కమర్షియల్ సినిమా ఇది. ఖచ్చితంగా ఆడియన్స్ అందరికీ నచ్చుతుంది

### ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరోయిన్ తమన్నా భాటియా

-తమన్నా భాటియా, అశోక్ తేజ, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బిగ్ బడ్జెట్ మల్టీ లింగ్వల్ ఫిల్మ్ 'ఓదెల 2' మైండ్ బ్లోయింగ్ ట్రైలర్ లాంచ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. ఈ చిత్రాన్ని గ్రాండ్ పాన్-ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు, సంపత్ నంది కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్ రైటర్ గా మల్టిపుల్ రోల్స్ లో వర్క్ చేశారు.అలాగే డైరెక్షన్ సూపర్ విజన్ ని అందిస్తున్నారు. అశోక్ తేజ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్స్ పై డి. మధు నిర్మిస్తున్నారు. టీజర్, మిగతా ప్రమోషనల్ కంటెంట్ కి ఇప్పటికే అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు, ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

ఈ ట్రైలర్ పవర్ ఫుల్ వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమవుతుంది, ఇది ఓదెల గ్రామంపై పొంచి ఉన్న ముప్పుకు సూచిస్తోంది. ఇది ఒక దుష్ట శక్తి గురించి చెబుతుంది. విధ్వంసక శక్తిని విడుదల చేయడానికి సరైన క్షణం కోసం వేచి ఉంది. చెడు శకునాలు కనిపించడం ప్రారంభించగానే, గ్రామస్తులు భయంతో మునిగిపోతారు, చీకటి నెమ్మదిగా తమ జీవితాలను ఆవరిస్తోందని గ్రహిస్తారు. పెరుగుతున్న ఈ భయం మధ్యలో ఒక నాగ సాధువు వస్తోంది. అచంచలమైన దృఢ సంకల్పంతో ఆమె చెడును ఎదుర్కోవాలని ప్రతిజ్ఞ చేస్తుంది, మంచి, చెడు శక్తుల మధ్య ఒక ఎపిక్ వార్ ని ప్రామిస్ చేస్తోంది.

మేకర్స్ బిగ్ స్టొరీ ని బిగ్ స్కేల్ లో ప్రజెంట్ చేశారు. సంపత్ నంది రైటింగ్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంది, అశోక్ తేజ బిగ్ కాన్వాస్




పై అద్భుతంగా ప్రజెంట్ చేశారు. కథాంశాన్ని రివిల్ చేయడంతో పాటు, ట్రైలర్ ప్రధాన పాత్రలను కూడా పరిచయం చేస్తుంది. ప్రతి పాత్రకు ప్రాముఖ్యత వుంది.

నాగ సాధువుగా తమన్నా భాటియా అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. క్యారెక్టర్ కు సహజత్వం, ఇంటన్సిటీని తీసుకొచ్చింది. మరోవైపు, వశిష్ట ఎన్ సింహ పాత్ర దుష్ట శక్తిగా భయాన్ని కలిగిస్తుంది, ప్రతి సన్నివేశంలో తన ప్రజెన్స్ టెర్రిఫిక్ గా వుంది. ఈ చిత్రంలో హెబ్బా పటేల్, యువ, నాగ మహేష్, వంశీ, గగన్ విహారి, సురేందర్ రెడ్డి, భూపాల్, పూజా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఆర్ట్ డైరెక్టర్ రాజీవ్ నాయర్ ప్రతి సెట్ ని అద్భుతంగా మలచి విజువల్ ఎక్స్ పీరియన్స్ ఎలివేట్ చేశారు. సినిమాటోగ్రాఫర్ సౌందర్ రాజన్ ఎస్ అద్భుతమైన విజువల్స్‌తో సినిమా కోసం నిర్మించిన ప్రపంచాన్ని అద్భుతంగా చూపించారు. బి అజనీష్ లోక్‌నాథ్ ఎక్సయిటింగ్ స్కోర్ ప్రతి సన్నివేశంకు ప్రాణం పోసింది. VFX వర్క్ అత్యున్నతంగా వుంది. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ సినిమా మొత్తం ఇంపాక్ట్ ని పెంచు వరల్డ్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్ తో సినిమాని నిర్మించారు. ఈ అద్భుతమైన ట్రైలర్‌తో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఏప్రిల్ 17న థియేటర్లలోకి వచ్చే ఈ విజువల్ వండర్ ని ఎక్స్ పీరియన్స్ చేయడానికి ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరోయిన్ తమన్నా మాట్లాడుతూ.. ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకం. ఇలాంటి సినిమాలు ఒక యాక్టర్ కి చాలా అరుదుగా వస్తుంటాయి. ఈ సినిమాలో పార్ట్ కావడం ప్రౌడ్ గా ఫీల్ అవుతున్నాను. సంపత్ నంది గారు ఈ సినిమాలో నా పాత్రని రాసిన విధానం చాలా అద్భుతంగా ఉంటుంది. ఇలాంటి అద్భుతమైనటువంటి కథలో నన్ను పార్ట్ చేసిన సంపత్ నంది గారికి కృతజ్ఞతలు తెలుపుతు న్నాను. వశిష్ట సింహ చాలా అద్భుతమైన నటుడు. ఈ సినిమాల్లో తన పాత్ర టెర్రిఫిక్ గా ఉంటుంది. గాడ్ వర్సెస్ ఈవిల్ ఫైట్ ని తన పెర్ఫార్మన్స్ తో మరో స్థాయికి తీసుకువెళ్లాడు. ఈ సినిమాలో నేను చేసిన శివశక్తి పాత్రకు ఎలాంటి రిఫరెన్స్ లేదు. ఈ సినిమా కోసం నేచర్ కూడా మాకు సపోర్ట్ చేసిందని నమ్ముతున్నాం. ఈ సినిమా నాకు చాలా డిఫరెంట్ జర్నీ. ఇది గ్రాండ్ స్కేల్ కమర్షియల్ ఫిల్మ్. ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది.

మూవీ క్రియేటర్ సంపత్ నంది మాట్లాడుతూ.. ఇలాంటి కథ రాయడానికి ట్రూ ఇన్స్పిరేషన్ మై గ్రాండ్ మదర్ అండ్ మై వైఫ్. వాళ్లే నాకు ఇన్స్పిరేషన్. రచ్చ సినిమా నుంచి తమన్నా గారితో జర్నీ ఉంది. తను అద్భుతమైనటువంటి పెర్ఫార్మర్. ఈ సినిమాలో శివశక్తి పాత్రని మరో స్థాయిలో చేశారు. సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. మండుటెండలో చెప్పులు లేకుండా నడిచారు. ఈ సినిమా తర్వాత తమన్నా గారి డిఫరెంట్ రోల్స్ వస్తాయి. ఆమె కోసం పాత్రలు క్రియేట్ అవుతాయి. ప్రేక్షకులకి ఈ సినిమా గ్రేట్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతుంది. ఏప్రిల్ 17న థియేటర్స్ లో సినిమా చూడండి. ఖచ్చితంగా బ్లాస్టింగ్ ఎక్స్ పీరియన్స్ ఉంటుంది'అన్నారు.

యాక్టర్ వశిష్ట సింహ మాట్లాడుతూ.. తమన్నా గారికి నేను అభిమానిని. తమన్నా గారితో కలిసి నటిస్తానని ఎప్పుడూ అనుకోలేదు. ఈ సినిమాలో ఆ అవకాశం వచ్చింది. ఇది ఈ సినిమా క్రెడిట్ అంతా సంపత్ నందిగారికి దక్కుతుంది. చాలా పవర్ ఫుల్ మూవీ ఇది. మధుగారు ఈ సినిమాని చాలా బిగ్ స్కేల్లో తీశారు. తమన్నా గారు 20 ఏళ్లుగా అద్భుతం అద్భుతమైన జర్నీ చేస్తున్నారు. ఆమె చాలామందికి ఇన్స్పిరేషన్. ఈ సినిమాలో మరోసారి తమన్నా గారి మ్యాజిక్ చూడబోతున్నారు. కేజీఎఫ్ తో నేను మీకు పరిచయం. అది మాస్ ఎక్స్ పీరియన్స్. ఈ సినిమా ఒక డివైన్ ఎక్స్పీరియన్స్ లా ఉండబోతుంది. మీ అందరి సపోర్టు కావాలి'అన్నారు.

నిర్మాత డి మధు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఏప్రిల్ 17న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది. తమన్నా గారు ఈ సినిమాలో చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేశారు. ఈ సినిమా ప్రేక్షకులకి వండర్ఫుల్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతోంది' అన్నారు

ఆదిత్య భాటియా మాట్లాడుతూ.. నాకు కమర్షియల్ సినిమాల మీద చాలా నమ్మకం. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ చూడగానే చాలా నచ్చింది. చాలా పెద్ద కమర్షియల్ సినిమా అవుతుందనే కాన్ఫిడెన్స్ వచ్చింది. ఈ సినిమా కంప్లీట్ ప్యాకేజ్ లా ఉంటుంది. తమన్నా గారు ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. థియేటర్స్ లో ఈ సినిమా అదరగొట్టబోతుంది. 'అన్నారు.



## లెనిన్‌గా వస్తోన్న అక్కినేని అఖిల్

అఖిల్ అక్కినేని హీరోగా, మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లెనిన్'. అక్కినేని నాగార్జున, సితార ఎంట్లంల్ల÷న్మెంట్స్ నాగవంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు తాజాగా 'లెనిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని లెనిన్ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు.. అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ సినిమా గ్లింప్స్ చూస్తుంటే లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో తెరకెక్కించినట్టు- క్లియర్‌గా అర్ధమవుతుది. ముఖ్యంగా తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా లెనిన్ టైటిల్ గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్ లో టాప్ లో ట్రెండింగ్ అవుతోంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. అఖిల్ ను మునుపెన్నడు చూడని లుక్ లో కనిపించడం అటు ఫ్యాన్స్ తో పాటు- సినీ ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇక శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీ లీల ఈ సినిమాలో డిఫరెంట్‌గా రెండు జడలలో కనిపించింది. వరుస డిజాస్టర్స్ తర్వాత అటు అఖిల్ ఇటు శ్రీ లీల చేస్తున్న ఈ సినిమాతో సాలిడ్ హిట్ ఇస్తారని ఇరువురి ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.,

## 'పోలీస్ వారి హెచ్చరిక' చిత్రంలో విలన్ల ప్రేమగీతం ఆవిష్కరణ.. నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా లాంచ్!

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ రూపొందించిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ 'పోలీస్ వారి హెచ్చరిక' చిత్రం నుంచి ఒక



వినూత్నమైన ప్రేమగీతం ఆవిష్కరణ జరిగింది. ఈ సినిమాలో విలన్లు ప్రేమగీతాలు పాడుకునే విభిన్నమైన కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ పాటను నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ గ్రాండ్‌గా లాంచ్ చేశారు. తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత బెల్లి జనార్ధన్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, "సాధారణంగా సినిమాల్లో హీరో-హీరోయిన్లు ప్రేమగీతాలు పాడుకుంటారు. కానీ, ఈ సినిమాలో విలన్లు డ్యూయెట్‌లు పాడుకోవడం ఒక వెరైటీ కాన్సెప్ట్. ఈ సినిమా విడుదలైన తర్వాత విలన్లకు కూడా డ్యూయెట్‌లు పెట్టే ట్రెండ్ మొదలవుతుందని నా నమ్మకం. ఇలాంటి సరికొత్త పాటను ఆవిష్కరించే అవకాశం రావడం నాకు సంతోషంగా ఉంది," అని అన్నారు.

దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ, "'పోలీస్ వారి హెచ్చరిక' సినిమా పాటలను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించాం. త్వరలో సెన్సార్ పనులు పూర్తి చేసి, ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధం చేస్తున్నాం," అని తెలిపారు. నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ, "ఈ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో వీలైనన్ని ఎక్కువ థియేటర్లలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక కొత్త అనుభవాన్ని అందిస్తుందని ఆశిస్తున్నాం." అని పేర్కొన్నారు.


## వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్

గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ఫ్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు భైరవ కోన మినహా మిగిలివన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి-టైనట్లు- టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు- టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది. హావీష్ హీరోగా తెరకెక్కుతోన్న ఈసినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లినట్లు- సమాచారం.



## అజిత్ ఇచ్చిన ధైర్యమే ముందుకు నడిపించింది

సీనియర్ నటుడు అజిత్‌ను కలిసిన తర్వాత తన జీవితమే మారిపోయిందన్నారు దర్శకుడు అధిక్ రవిచంద్రన్. ఆయన తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అజిత్‌పై ప్రశంసలు కురిపించారు. 22 ఏళ్ల దర్శకుడిగా తొలి సినిమాను తెరకెక్కించాను. ఆ తర్వాత ఓ సినిమా (అన్బానవన్ అసరాధవన్) ఫ్లాప్ అయింది. ఆ సమయంలో అజిత్ తప్ప నాకెవ్వరూ ధైర్యం చెప్పలేదు. ఆయన ఇచ్చిన మద్దతు ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటినుంచి నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. ప్రేక్షకులు ఎలాంటి సినిమాలను ఆదరిస్తారో అర్థమైంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెరకెక్కించే సమయంలో ఆయన గురించి మరింత తెలుసుకునే అవకాశం వచ్చింది. ఆయన చుట్టూ ఉండే వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తారో తెలుసుకున్నాను. ఆయన ఒక లెజెండ్. ఎవరినీ బాధపెట్టరు. ఎవరి గురించి చెడుగా మాట్లడరు. ఆయన కోసం ఎన్నో కాస్ట్యూమ్స్ తయారుచేశాం. వాటిని ఎంతో ఓపికగా ధరించారు' అని చెప్పారు. అజిత్‌కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కోసం సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన -ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. అజిత్, త్రిషల మధ్య సంభాషణలు ఆకట్టు-కునేలా ఉన్నాయి. తాజాగా ఈ సినిమాలోని 'గాడ్ బ్లస్ యూ' అంటూ సాగే రెండో పాటను చిత్రబృందం విడుదల చేసింది.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756